14 లో


భరతజాతి కోరి నిర్మించుకున్న ఆలయంలో

తాంత్రిక పూజలా..?

- సమగ్ర విచారణ జరిపించాలి
- అర్చకులు, పురోహితులపై దేవాదాయశాఖ చిన్నచూపు తగదు
- విశాఖపట్నం శారదా మఠం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్వరూపానందేంద్ర సరస్వతి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



అనంతపురం

ఆదివారం 7 జనవరి 2018



మురిపించిన ముత్యాల ముగ్గులు

- గుత్తి, గుంతకల్లులో పోటీలకు విశేష స్పందన
- తరలివచ్చిన నారీమణులు
- సంతరించుకున్న సంక్రాంతి శోభ





6

నేడు అనంత, ధర్మవరం, హిందూపురంలో ముత్యాల ముగ్గుల **పోటీలు**

నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

సెంటర్ స్ప్రెడ్ లో

నేటి ఆధునిక యాంత్రిక సమాజంలో పల్లెతనం కనిపించకుండాపోయింది. మానవ సంబంధాలు అంతరించి మనిషి మాయమైపోతున్నాడు. సంస్కృతి, సంప్రదాయాలను వెతుక్కోవాల్సి వస్తోంది.. పల్లె వాసనలు మరిచిపోతున్న వేళ... ఆంధ్రజ్యోతి ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలను గుర్తు చేస్తోంది.. ముగ్గుల పోటీలతో మహిళల్లో దాగి ఉన్న కళానైపుణ్యాలను వెలికి తీసి ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగా శనివారం గుత్తి, గుంతకల్లులో "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు'కు విశేష స్పందన లభించింది. ఈ రెండు కేంద్రాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులతో సంక్రాంతికి స్వాగతం పలికారు.


గుత్తి ముగ్గుల పోటీ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వెంకటశివుడు యాదవ్


గుంతకల్లులో మాట్లాడుతున్న మునిసిపల్ ఛైర్‌పర్సన్

జన్మభూమిలో

నిరసనల పర్వం..

2

ఆన్‌లైన్‌లో వివరాలా అప్‌లోడ్‌లో అదే నిర్లక్ష్యం

- మూడేళ్లలో రూ.15 కోట్లు వృథా
- మొక్కే కదా అని తేలిగ్గా వదిలేస్తున్న వైనం
- ఇలాగైతే భవిష్యత్తు అంధకారం..
- జిల్లాలో కేవలం 10.39 శాతం అడవుల విస్తీర్ణం





కోట్ల మొక్కలు.. కనిపించని లెక్కలు!

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 6 : లక్ష్యం జాస్తి..అమలు నాస్తి అన్నట్లు మారింది జిల్లాలో మొక్కల పెంపకం పరిస్థితి. మొక్కే కదా అని తేలిగ్గా వదిలేస్తున్నారు. మూడేళ్లలో జిల్లాలో మూడు కోట్ల మొక్కలు పెంచినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఒక్కో మొక్కపై నర్సరీల్లో పెంచి నాటేవరకు కనీసం రూ.5ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన మూడేళ్లలో మూడు కోట్ల మొక్కలు.. అంటే

.....మిగతా 12లో

జిల్లాలో 15మంది ఎస్‌ఐల

బదిలీ

- ఉత్తర్వుల జారీ చేసిన ఎస్పీ అశోక్‌కుమార్


12

సర్వే స్కెచ్ రానందునే జాప్యం

» రెవెన్యూశాఖ నుంచి ఆలస్యంగా స్కెచ్
» త్వరలోనే బాధితులకు పరిహారం
» మాస్టర్ ప్లాన్ ప్రకారమే మార్కింగ్
» నగరపాలక సంస్థ ఏసీపీ ఇషాక్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం కార్పొరేషన్, జనవరి 6 : రెవెన్యూ శాఖ నుంచి సర్వే స్కెచ్ రావడంలో జాప్యం కారణంగానే ఎన్టీఆర్ మార్గ్ బాధితులకు నష్టపరిహారం చెల్లింపులో జాప్యం జరుగుతోందని నగరపాలకసంస్థ ఏసీపీ ఇషాక్ స్పష్టం చేశారు. సర్వేయర్ నుంచి శనివారం స్కెచ్ అందిందన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారమే ఆ రహదారిలో మార్కింగ్ చేస్తున్నామని, అవినీతికి తావులేకుండా నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 'తెగని పేచీ' శీర్షికన శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. గత ఏడాది సెప్టెంబరులో ఆర్డీఓ మలోల, కమిషనర్ మూర్తి, తహసీల్దార్, టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్గ్ నష్టపరిహార బాధితులతో 1955 హెచ్‌ఎంపి చట్టం ప్రకారం సంప్రదింపులు జరిపామన్నారు. ఈ రహదారికి సంబంధించి 14 కేసులుండగా 9 మందిని ఒప్పించి, వారికి అంగీకారపత్రాలు అందజేశామన్నారు. వారి నుంచి కూడా వాటిని తీసుకున్నామన్నారు. అయితే ఆ వ్యక్తుల నుంచి డాక్యుమెంట్లు, లింక్ డాక్యుమెంట్లు, లీగల్‌హెయిర్, సర్వే స్కెచ్ తదితర ధ్రువపత్రాలు రావడంలో జాప్యంతోపాటు, రెవెన్యూశాఖ నుంచి సర్వే స్కెచ్ అందడంలో జాప్యం కారణంగా బాధితులకు నష్టపరిహారం అందించలేకపోయామన్నారు.సర్వేయర్, ప్రత్యేక సర్వే టీంతో గత ఏడాది డిసెంబర్ 6 నుంచి మూడు రోజులు సర్వే చేశామన్నారు. అయితే మాస్టర్ ప్లాన్ రోడ్డు ప్రకారమే మార్కింగ్ ఇచ్చామన్నారు. కొందరు ప్రైవేట్ స్థల యజమానులు అభ్యంతరం చెబుతున్న మాట వాస్తవమే అయినా.. ప్లాన్ ప్రకారమే మార్కింగ్ వేశామన్నారు. సర్వేయర్ నుంచి శనివారం సర్వే స్కెచ్ వచ్చిందని, త్వరలో 9 మంది బాధితులకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నష్టపరిహారం అందిస్తామన్నారు. పారదర్శకంగా పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని ఏసీపీపేర్కొన్నారు.





అగ్గిపెట్టెలా ఉన్న కొరియన్ నివాసాలివే..

ఇది.. కొరియా ఇల్లు..

పెనుకొండ రూరల్, జనవరి 6: మనం ఇల్లు కట్టాలంటే తలుపులు, కిటికీలు, ఆ పక్కన అదుండాలి.. ఈ పక్కన ఇదుండాలని ఎన్నో సరిచూసుకుంటుంటాం. ఏవేవో ఏర్పాట్లు, సొబగులు అద్దుతుంటాం. కియా పరిశ్రమ పనుల పర్యవేక్షణకు వచ్చిన కొరియన్లు కడుతున్న ఇళ్లు మాత్రం ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఒక అగ్గిపెట్టెలాగా, సింపుల్‌గా వారు ఇల్లు కట్టుకుంటున్నారు. సిమెంటు, కాంక్రీటు, కడ్డీలు ఏవీ ఉండవు. దుద్దేబండ సమీపంలోని టౌన్‌షిప్ ప్రాంతంలో నూతన టెక్నాలజీతో నివాసాలు ఏర్పాటు చేస్తున్నారు. బర్మాషీట్లను సుందరంగా తీర్చిదిద్ది, కొరియన్లు అందులోనే నివాసం ఉంటున్నారు. ఆ ఇంటి నిర్మాణానికి రూ.4లక్షల నుంచి రూ.5లక్షల దాకా ఖర్చవుతుందటున్నారు. కొరియన్ నివాసాలను చూసి, అటుగా వెళ్లేవారు అగ్గి పెట్టెలా ఉన్నాయని చర్చించుకుంటున్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : డీఆర్‌ఎం

అనంతపురం సెంట్రల్, జనవరి 6 : స్థానిక రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని డీఆర్‌ఎం విజయ్‌ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ అధికారులతో కలిసి శనివారం ఆయన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ నెలలో జీఆర్‌ఎం పర్యటన ఉన్న నేపథ్యంలో పనులు మరింత వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

కాగా అభివృద్ధి పనుల పరిశీలనకు వచ్చిన డీఆర్‌ఎంను దళిత హక్కుల సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ప్యాస్ట్ ప్యాసింజర్‌లో రైలు నడపాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం నుంచి కదిరి, హిందూపురం, పక్కజిల్లా కర్నూలుకు పగటి వేళల్లో ప్రయాణించేందుకు రైలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సాకే హరి, నాయకులు ముత్యాలు, మారుతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల జూడో పురుషుల జట్టు ఎంపిక

ఎస్కేయూ, జనవరి 6 : వర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల జూడో జట్టును శనివారం ప్రకటించారు. ఈ జట్టు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంటులో పాల్గొననుంది. పూణేలోని తిలక్ మహారాష్ట్ర విద్యాపీఠ్‌లో ఈనెల 9నుంచి 11 వరకూ జరిగే పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుంది. ఈ సందర్భంగా ఎంపికైన జట్టును వర్సిటీ క్రీడాకార్యదర్శి జెస్సీ, మేనేజర్ ఎం. జబీవుల్లా అభినందించారు.

ఎంపికైన పురుషుల జట్టు ఇదే..

గోవర్దన్, వన్నూరుస్వామి, మహమ్మద్ అలీ, చందునాయుడు.

ఐదో రోజూ జన్మభూమిలో

నిరసనల పర్వం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 6 : జిల్లాలోని పలుప్రాంతాల్లో శనివారం నిర్వహించిన ఐదో రోజు జన్మభూమిలో నిరసనల పర్వం కొనసాగింది. కదిరి నియోజకవర్గంలోని ఎన్‌పీ కుంట మండలం మేకలచెరువులో నిర్వహించిన జన్మభూమికి ఎమ్మెల్యే చాంద్‌బాషా హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతల గ్రూపు రాజకీయాల మూలంగా తమకు సబ్సిడీ రుణాలు అందడం లేదంటూ పలువురు కాపులు ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రోడ్డు విస్తరణ పరిహారం ఇవ్వలేదని అధికారులను తనకల్లు మండలం దిగువతోటపల్లి పంచాయతీ నల్లగుట్లపల్లి గ్రామస్థులు నిలదీశారు. తాగునీరు, భూ సమస్యలపై అధికారులను కూడేరు మండలం ఉదిరిపికొండవాసులు నిలదీశారు. తమకు ఇళ్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ గుడిబండ మండలం కరికెరలో అధికారులను గ్రామస్థులు నిలదీశారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు వర్తింజేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో అర్హులకు న్యాయం జరగడం లేదంటూ అనంతపురం రూరల్ మండలం కురుకుంటలో వైసీపీ నాయకులు నిరసన తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారంటూ శెట్టూరు మండలం చింతర్లపల్లిలో నల్లబ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు.

మంత్రులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యమిలా...

స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత కనగానపల్లి మండలం తగరకుంట, రాప్తాడు మండలం హంపాపురంలో, సమాచార, గ్రామీణగృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు రాయదుర్గం పట్టణం 15,18వ వార్డులు, డీ హీరేహాళ్ మండలం మలపనగుడిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శాసనసభ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి కొత్తచెరువు మండలం తలమర్ల, మీర్జాపురం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, మేయర్ స్వరూప అనంతపురం నగరంలో, పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథి సోమందేపల్లి మండలం ఈదులబలాపురం, ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం టౌన్‌లోని 22,23వార్డులు, తాడిమర్రి మండలం చిల్లాయకుంటపల్లి, కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా కదిరి పట్టణంలోని 11వ వార్డు, గాండ్లపెంట మండలం మల్లమీదపల్లి, ఎన్‌పీ కుంట మండలం మేకలచెరువు, కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి, గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పామిడి, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి పట్టణం టైలర్స్ కాలనీ, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర పట్టణం 10,11వ వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించారు. కాగా ఐదో రోజు జన్మభూమిలోనూ సకాలంలో వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారు. జిల్లా యంత్రాంగం పలుమార్లు ఆదేశించినా క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరులో మార్పు కనిపించకపోవడం గమనార్హం. జిల్లా యంత్రాంగం ఉదాసీన వైఖరే ఇందుకు ప్రధాన కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

జన్మభూమిపై విద్యార్థులకు పోటీలు

అనంతపురం అర్బన్, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన పెంచడం కోసం సర్వశిక్ష అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ) శాఖ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించింది. స్థానిక జిల్లా సైన్స్‌సెంటర్‌లో శనివారం ఈ పోటీలు కొనసాగాయి. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఎస్‌ఎస్‌ఏ పీఓ సుబ్రహ్మణ్యం, సీఎంఓ ఆనందబాబు, అసిస్టెంట్ సీఎంఓ కిష్టప్ప, సైన్స్‌సెంటర్ క్యూరేటర్ వెంకటరంగయ్య పర్యవేక్షణలో ఈ పోటీలు కొనసాగాయి.

ఇందులో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈనెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందించనున్నట్లు పీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు.

9 నుంచి ఆర్టీసీ ఈయూ ముఖ్య కార్యకర్తల సమావేశం

అనంతపురం రూరల్, జనవరి 6 : ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) రీజియన్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఈనెల 9 నుంచి నిర్వహించనున్నట్లు యూనియన్ ప్రాంతీయకార్యదర్శి పీఎస్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రకమిటీ పిలుపు మేరకు అనంతపురం డివిజన్ పరిధిలోని డిపోల్లో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 9న కళ్యాణదుర్గం, రాయదుర్గం, 10న ఉరవకొండ, గుంతకల్లు, గుత్తి, 11న అనంతపురం, తాడిపత్రి డిపోల్లో సమావేశాలు జరుగుతాయన్నారు. వీటికి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య, జోనల్ ఛైర్మన్ కేకే కుమార్, జోనల్ కార్యదర్శి ఎన్ఆర్ శేఖర్‌తో పాటు రాష్ట్రకార్యవర్గ సభ్యులు, రీజినల్ కార్యవర్గ సభ్యులు హాజరవుతారన్నారు. ఆయా డిపోల అధ్యక్షకార్యదర్శులు, యూనియన్ నాయకులు హాజరుకావాలన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు క్రీడాపోటీలు

» 9న రాష్ట్రపోటీలకు జిల్లాజట్ల ఎంపిక

అనంతపురం అర్బన్, జనవరి 6 : కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల(కేజీబీవీ)లో చదువుతున్న బాలికలకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో విజయవాడలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సూచనప్రాయంగా జిల్లా ఎస్‌ఎస్‌ఏ శాఖకు ఆదేశాలందాయి. దీంతో జిల్లా నుంచి క్రీడాజట్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపేందుకు జిల్లా ఎస్‌ఎస్‌ఏ శాఖ సిద్ధమయింది. ఈ నేపథ్యంలో ఈనెల 9న జిల్లాలోని 62 కేజీబీవీల్లో క్రీడాప్రతిభ ఉన్న అమ్మాయిలకు పోటీలు నిర్వహించనున్నారు. ప్రధానంగా కబడ్డీ, ఖో..ఖో, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, 100 నుంచి 1500 మీటర్ల పరుగు పందేలు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో పోటీలు నిర్వహించనున్నారు.

నగరంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఎస్‌ఏ పీఓ సుబ్రహ్మణ్యం, జీసీడీఓ ఉషారాణి తెలిపారు. ఆయా పోటీల్లో అత్యంత ప్రతిభ చూపిన వారిని గుర్తించి జిల్లా జట్టును ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నామని వారు తెలిపారు.

నిత్యశ్రామికుడు సీఎం చంద్రబాబు

» ప్రతిఏటా చెరువులకు నీరు
» డిప్ ద్వారా పంటల సాగుకు ప్రభుత్వ యోచన
» మంత్రి పరిటాల సునీత

కనగానపల్లి, జనవరి 6 : రైతన్నల అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్న నిత్య శ్రామికుడు సీఎం చంద్రబాబు అని స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని తగరకుంట గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మౌలికసదుపాయాల కల్పన అనే అంశంపై ప్రజలతో చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటివల్ల కలిగిన లబ్ధిపై వారిని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. అనంత అంటేనే కరువు అని, అయితే ప్రస్తుతం హంద్రీనీవా కాలువ నీటిలో అది కొట్టుకుపోతోందన్నారు. జిల్లాలో వివిధరకాల పంటలు పండించే రైతన్నలు ఉన్నారని, వారికి సాగునీరు ఇస్తే చాలని నమ్మిన సీఎం త్వరితగతిన హంద్రీనీవా కాలువను పూర్తి చేయించి కృష్ణాజలాలతో చెరువులు నింపుతున్నారన్నారు. తగరకుంట చెరువులను రెండుమార్లు మరవ పారించామని, తద్వారా వందలాది ఎకరాలు సాగులోకి రావడంతో పాటు తాగునీటి ఇబ్బందులు తొలగాయన్నారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్నాయంటే అది ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. కొన్ని దుష్ట రాజకీయపార్టీలు పనిగట్టుకుని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని, ప్రజలే వాటికి సమాధానం చెబుతారన్నారు. చెరువుల్లో ఉన్న నీటిని పిల్ల కాలువల ద్వారా అందిస్తే వృథా అయ్యే అవకాశం ఉన్నందున డ్రిప్ ద్వారా అందించే దిశగా సీఎం యోచిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి తప్పకుండా నిర్మించుకోవాలన్నారు. చంద్రన్న బీమా ద్వారా కేవలం రూ.15ల ప్రీమియంతో రూ.2 నుంచి 5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అలాగే ఇన్‌పుట్ సబ్సిడీ, డ్వాక్రా, రైతురుణమాఫీ ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకుడు రవికుమార్, వెంకటేశు, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, తహసీల్దార్, కుమారస్వామి, పీడీ వెంకటేశ్వర్లు, ఎంపీపీ పద్మగీత, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నెట్టెం వెంకటేశు, మాదవరాజు, చింతకాయల వినయ్, రామాంజి, నారాయణస్వామి, డీలర్ ఈశ్వరయ్య, వెంకటేశు, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న మంత్రి పరిటాల సునీత

రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే.. ప్రజల్లో అవగాహన అవసరం





రోడ్డుభద్రతపై స్టిక్కర్లు, నేమ్‌బోర్డులు ఆవిష్కరిస్తున్న డీఐజీ, ఎస్పీ, తన వాహనంపై రోడ్డుభద్రత స్టిక్కర్‌ను అతికిస్తున్న డీఐజీ

- మూడేళ్లలో బాగా తగ్గాయి..
- అదే స్ఫూర్తి కొనసాగిస్తాం
- డీఐజీ, ఎస్పీ వెల్లడి
- పంచసూత్రాల లోగో, సీడీల ఆవిష్కరణ

అనంతపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ప్రజల్లో అవగాహన అవసరమని డీఐజీ ప్రభాకర్‌రావు, ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అభిప్రాయపడ్డారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డుప్రమాదాల నివారణ కోసం రూపొందించిన పంచసూత్రాల లోగో, సీడీలను శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ఇతర ప్రభుత్వ శాఖలతో కలిసి జిల్లాపోలీసుశాఖ రోడ్డుప్రమాదాల నివారణకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు చేపట్టిందన్నారు. దీంతో మూడేళ్లుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గిందన్నారు. 2015లో జిల్లాలో అన్నిరకాల రోడ్డుప్రమాదాల్లో మొత్తం 690 మంది చనిపోయారన్నారు. 2016నాటికి మృతుల సంఖ్య 666కు తగ్గించామన్నారు. గత ఏడాది ఈసంఖ్య 622కే పరిమితమైందన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరింత ఫలితాలిస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తిని ఈ ఏడాదికూడా కొనసాగించి ప్రమాదాలు, మృతుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలన్నారు. జిల్లాపోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఇందులో పంచసూత్రాలు కీలకమన్నారు. హెల్మెట్ ధరించాలని, సీటుబెల్ట్ వేసుకోవాలని, అతివేగం వద్దని, పరిమితికి మించి వాహనాలు నడపకూడదని, మద్యం తాగి వాహనాలు నడపరాదని.. తీసుకున్న చర్యల మూలంగానే ప్రమాదాలు తగ్గుతున్నాయన్నారు. ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. రోడ్డుభద్రతలో భాగంగా రోడ్డుప్రమాదాల నివారణకోసం వివిధ రకాల చర్యలు చేపట్టామన్నారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే గత ఏడాది రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య 6.6శాతం తగ్గిందన్నారు. క్షతగాత్రులసంఖ్య 4.15 శాతం తగ్గించామన్నారు. పంచసూత్రాల అమలుతోనే ఇది సాధ్యమయిందన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులపై గత ఏడాది నవంబర్ 9 నుంచి హెల్మెట్ వాడకం తప్పనిసరిగా అమలు చేశామన్నారు. దీనివల్ల మరణాల సంఖ్య తగ్గిందన్నారు. ఈ ఏడాది రోడ్డుభద్రతపై దృష్టి సారిస్తామన్నారు. అనంతరం ఓ లఘుచిత్రాన్ని ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో తయారు చేయించిన పంచసూత్రాల లోగోలను డీఐజీ ప్రభాకర్‌రావు, ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ముందుగా తమ వాహనాలకు అతికించుకుని ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే మాల్యాద్రి, ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, డీఎస్పీ వెంకట్రావు, లఘుచిత్రం రూపకర్తలు సునీల్, హైమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలు, భద్రతపై అమ్మాయిల్లో అవగాహన : ఎస్పీ

అనంతపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : మహిళాచట్టాలు, భద్రత, రక్షణపై అమ్మాయిల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మహిళారక్షక్ బృందాలను ఆదేశించారు. ఇదే క్రమంలో వారిని వేధించే ఆకతాయిలను వదల వద్దని సూచించారు. ఈవ్‌టీజర్లపై గట్టిగా నిఘా ఉంచాలన్నారు. మహిళారక్షక్ బృందాల పనితీరుపై శనివారం ఆయన సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, పార్కులు, తదితర ప్రాంతాల్లో అమ్మాయిలను వేధిస్తున్న 25మంది ఈవ్‌టీజర్లను అదుపులోకి తీసుకుని ఆయా సబ్‌డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్లలో తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఆ బృందాలు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లాయి. అనంతపురం నగరంలో ఏడుగురు ఈవ్‌టీజర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్రావు, న్యాయవాది పరిటాల శైలజ, ఎస్‌ఎస్‌బీఎన్ విశ్రాంత ప్రిన్సిపాల్ నిర్మలమ్మ, ఇందిర, మహిళా ఎస్‌ఐ మున్వర్ సుల్తాన్, ఎస్‌ఐ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ల పదోన్నతులపై సందిగ్ధం

- జిల్లా యంత్రాంగం చొరవతోనే సమస్య కొలిక్కి..!

అనంతపురం కలెక్టరేట్, జనవరి 6 : రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ల పదోన్నతులపై సందిగ్ధం నెలకొంది. తీరా పదోన్నతులు ఇచ్చే సమయంలో కొందరు వీఆర్‌ఓలు కోర్టును ఆశ్రయించడంతో ఆ ప్రక్రియకు కలెక్టరేట్ అధికారులు తాత్కాలికంగా బ్రేక్ వేశారు. దీంతో జాబితాలోని పదోన్నతుల జూనియర్ అసిస్టెంట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న 22 మంది జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని నిర్ణయించారు. ఇదివరకే కలెక్టరేట్ అధికారులు వారి జాబితా విడుదల చేసి, అభ్యంతరాల ప్రక్రియ కూడా పూర్తి చేశారు. ఆ తర్వాత ఆ 22 మందికి పదోన్నతి కోసం కలెక్టర్‌కు ఫైల్ పంపారు. కాగా, గత నెలలో పలువురు వీఆర్‌ఓలు తమకు పదోన్నతులు కల్పించాలని కోర్టును ఆశ్రయించారు. జిల్లాలో పదో తరగతి పూర్తి చేసుకొని రికార్డు అసిస్టెంట్ స్థాయిలో, ఇంటర్ పూర్తి చేసి జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో వేతనాలు పొందే వీఆర్‌ఓలున్నారు. వీరిలో జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో వేతనాలు పొందే వారికి పదోన్నతులు కల్పించాలని అప్పట్లో ప్రభుత్వం ప్రత్యేక జీవోలో పేర్కొంది. కాగా, ప్రస్తుత పీఆర్‌సీతో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ స్థాయిలో వేతనాలు పొందే వీఆర్‌ఓల స్కేలు కూడా ఒక్కటైంది. దీని ఆధారంగా తమకూ మిగతా వారితో సమానంగా పదోన్నతులు కల్పించాలని పలువురు వీఆర్‌ఓలు గత నెలలో కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. కాగా, ప్రభుత్వ నిబంధనల మేరకు వేతనం ఆధారంగా పదోన్నతులు కల్పించడం సాధ్యం కాదని రెవెన్యూ ఉన్నతాధికారులు తేల్చినట్లు తెలిసింది. ఆ మేరకు కోర్టుకు సమాచారం ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. కాగా, ప్రస్తుతం పదోన్నతుల కోసం జాబితాలోని 22 మంది జూనియర్ అసిస్టెంట్లు నిరీక్షిస్తున్నారు. పదోన్నతులు పొందే సమయంలో కొంత సందిగ్ధ వాతావరణం నెలకొనడంతో అయోమయంలో పడ్డారు. జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటేనే పదోన్నతుల సమస్య కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మరి ఏ మేరకు ఉన్నతాధికారులు స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

'అందరికి ఇళ్లు'లో పురం టాప్

- 13,531 ఇళ్లు మంజూరు

హిందూపురం, జనవరి 6 : కేంద్రప్రభుత్వ 'అందరికి ఇళ్లు' పథకం అమలులో జిల్లాలో హిందూపురం పట్టణం టాప్‌లో నిలిచింది. ఈ పథకం కింద రెండు, మూడు విడతల్లో హిందూపురానికి 13,531 ఇళ్లు మంజూరయ్యాయి. జిల్లావ్యాప్తంగా నగర, మునిసిపల్ కార్పొరేషన్లకు మూడు విడతల కింద 50,914 ఇళ్లు మంజూరు కాగా.. ఇందులో హిందూపురం పురపాలక సంఘం అగ్రస్థానంలో నిలిచింది. మూడు విడతల కింద అనంతపురం 6117, ధర్మవరం 8832, గుత్తి 398, కదిరి 3762, కళ్యాణదుర్గం 1393, పామిడి 2599, పుట్టపర్తి 1243, రాయదుర్గం 1791, తాడిపత్రి 6529, గుంతకల్లు 4719 ఇళ్లు మంజూరు కాగా, హిందూపురానికి 13,531 ఇళ్లు మంజూరయ్యాయి. ఈ నిర్మాణాలను జీప్లస్ 3 పద్ధతిలో చేపట్టనున్నారు. ఇందులో హిందూపురానికి రెండవ విడత కింద 2750, మూడవ విడత కింద 10,781 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిని టిడ్కో సంస్థ చేపట్టనుంది. వీటి నిర్మాణాలకు ఈనెల 10న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శంకుస్థాపన చేయనున్నారు. కొటిపి రోడ్డులోని 118 ఎకరాల్లో వీటిని నిర్మించేందుకు స్థలం కూడా సిద్ధం చేశారు. జిల్లాలోనే హిందూపురానికి అత్యధిక ఇళ్లు మంజూరు కావడంతో ఇక్కడి నిరుపేదల సొంతింటి కల నెరవేరనుంది.

తొమ్మిది మంది అటెండర్లకు పదోన్నతులు షురూ..!

అనంతపురం కలెక్టరేట్, జనవరి 6 : రెవెన్యూ శాఖలో పలుప్రాంతాల్లో పనిచేస్తున్న తొమ్మిదిమంది అటెండర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించనున్నారు. ఈ మేరకు పదోన్నతి జాబితాను కలెక్టరేట్ అధికారులు సిద్ధం చేశారు. ఇదివరకే అభ్యంతరాల ప్రక్రియ పూర్తి చేశారు. ఈ మేరకు పదోన్నతుల కోసం కలెక్టర్‌కు ఫైల్ పంపారు. ప్రస్తుతం ఐదో విడత జన్మభూమిలో కలెక్టర్ బిజీబిజీగా ఉన్నారు. ఈ క్రమంలో జన్మభూమి ముగిసిన తర్వాత ఆ అటెండర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించే అవకాశం ఉందని సమాచారం.

'విద్యార్థుల జీవితాలతో కళాశాల యాజమాన్యం చెలగాటం'

గుంతకల్లుటౌన్, జనవరి 6: స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, పరమేశ్ పేర్కొన్నారు. స్థానిక ఎస్వీ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో పని చేసే సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోవడంతో కళాశాలకు రావడం లేదన్నారు. దీంతో సిలబస్ పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రాక్టికల్స్, పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో సమస్య పరిష్కరించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే



గుంతకల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్


కరిడికొండలో పావలా వడ్డీ రుణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

గుంతకల్లుటౌన్, జనవరి6: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తెలిపారు. పట్టణంలోని 9, 14, 21, 26, 33వ వార్డుల్లో శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. 21, 26వ వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామన్నారు. పేదలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో చంద్రన్న కానుకలను అందజేస్తున్నామన్నారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కే అపర్ణ, వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈ చంద్రశేఖర్, కౌన్సిలర్లు వెంకటలక్ష్మి, యాస్మిన్, దేవి, కృపాకర్, అంజి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ వై సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్య, డీఈలు హనుమన్న, వెంకటాచలపతి పాల్గొన్నారు.

గుత్తిరూరల్: మండలంలోని తొండపాడు, కరిడికొండ, మాముడూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొండపాడు, కరిడికొండ గ్రామాల్లో ఎంపీపీ వీరభద్రయ్య మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, బ్యాంకు రుణాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు విజయకుమారి, ఎంపీడీఓ జలజాక్షి, ఈ ఓఆర్డీ శశికళ, మాజీమార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, సర్పంచులు వెంకటరాముడు, తిమ్మారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సాలన్న, మండల ఇంజనీర్ కృష్ణజ్యోతి, ఏఓ వెంకటరాముడు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆదివారం ఉదయం 7 గంటలకు 5కే రన్ కార్యక్రమంలో పాల్గొంటారు. 10 గంటలకు పట్టణంలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు క్యాంపు కార్యాలయంలో ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 5, మిరప రూ. 30, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 20, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 50

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి	: ఎంసీఏ
చైతన్య	: ఒక్క క్షణం
కేపీఎస్	: హలో

గుత్తి

అమృత్	: హలో
కేపీఎస్	: 2కంట్రీస్

పామిడి

మంజు	: ఎంసీఏ
హనుమాన్	: ఇంద్రసేన

సీపీఎస్‌ను రద్దు చేయాలి

గుత్తి,జనవరి6: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పెన్షన్ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్అండ్‌బీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెన్షన్‌సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 9వ తేదీన స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆ సమితి అధ్యక్షుడు శ్రీనివాసులు, సంతోష్‌కమార్, వెంకటరెడ్డి, మధుబాబు, మాధన్న పాల్గొన్నారు.

'పార్టీలకతీతంగా పథకాలు'

గుంతకల్లురూరల్, జనవరి 6: రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని నెలగొండ, నల్లదాసరపల్లి గ్రామాల్లో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. నల్లదాసరపల్లి గ్రామంలో సర్పంచు పార్వతమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గ్రామస్థులను ఉద్ధేశించి ప్రసంగించారు. పేదరికాన్ని నిర్మూలించడానికి తెలుగుదేశం పార్టీ పేదలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. నెలగొండ గ్రామంలో సర్పంచు ఓబుళమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ రాయల రామయ్య, ఎంపీడీఓ శంకర్, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎంఈఓ కుళ్లాయప్ప, పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజాస్పందన కొరవడటంతో విద్యార్థులతోనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీలో 15వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ప్రజలు రాకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులే దిక్కయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తులశమ్మ, కమిషనర్ ఇబ్రహీంసాబ్‌లు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సహకారంతో విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ మునివేలు, కౌన్సిలర్ గిడ్డమ్మ, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

5కే రన్‌కు హాజరుకండి

పామిడి, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహిస్తున్న 5కే రన్‌కు ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు హాజరవ్వాలని మున్సిపల్ కమిషనర్ నాసీర్ హుసేన్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం నుంచి 44వ జాతీయ రహదారి వై జంక్షన్ వరకూ ఈ రన్ కొనసాగుతుందన్నారు.

బొలికొండ రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు


అర్చకులకు వెండి కిరీటాన్ని అందజేస్తున్న దాతలు

గుత్తిరూరల్, జనవరి6: మండలంలోని తొండపాడులో వెలసిన బొలికొండ రంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువజామున పంచామృతాభిషేకం, ఆకుపూజలు, వివిధ పుష్పాలతో అలకంరించి ప్రత్యేక పూజలు నిర్వహంచారు. మధ్యాహ్నం అన్నదా నం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, ఆలయ ఈఓ నాగేంద్రరావు, ప్రధాన అర్చకులు రామాంజినేయులు, రవిస్వామి, ఆల యసిబ్బంది పాల్గొన్నారు.

వెండి కిరీటం వితరణ

ధర్మవరానికి చెందిన రామప్ప, నారాయణమ్మ దంపతులు రంగసాథస్వామికి వెండి గొడుగు, నామాలు, కనుగుండ్లను అందజేశారు. అదే విధంగా మా ణిక్య రంగనాథస్వామికి వెండి కిరీటం, నామాలు, కనుగుండ్లు అందజేశారు. 85 తులాల వెండితో కిరీటం చేయించామని, వీటి విలువ రూ. 44వేలని దాతలు తెలిపారు. స్వామివారికి వెండి కిరీటాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ అర్చకులు దాతలకు శాలువా వేసి సత్కరించారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

గుత్తిరూరల్: మండలంలోని జక్కలచెరువు గ్రామంలో శనివారం చంద్రన్న సంక్రాంతి కానుకలను మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ వెంకటనారాయణ, స ర్పంచు లక్ష్మీనారాయణమ్మ చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుంటుం సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవడానికి సంక్రాంతి కానుకలను అందజేస్తున్నారన్నారు. సంక్రాంతి కానుకల్లో బెల్లం, గోధుమపిండి, శనగ, కంది బ్యాళ్లు, నెయ్యి, మంచినూనెను అందజేస్తున్నారన్నారు. డీలర్ బాలరాజు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు అందజేస్తున్న వెంకటనారాయణ

విజయవంతంగా జన్మభూమి - మా ఊరు



మాట్లాడుతున్న ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ

పామిడి, జనవరి 6 : ఐదవ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు పట్టణంలోనూ, మండలంలోనూ విజయవంతంగా జరుగుతున్నాయి. శనివారం పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలోనూ, మండలంలోని కండ్లపల్లి, నీలూరు గ్రామ పంచాయతీలలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. నీలూరులో నిర్వహించిన కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ప్రత్యేకాధికారి గాయత్రిదేవి పాల్గొన్నారు. కండ్లపల్లిలో ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక గ్రామానికి తారు రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ రమేష్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీరాజు, జడ్పీటీసీ జయలక్ష్మి, కౌన్సిలర్లు వైయూ రామాంజనేయులు, టీటీరమణారావు, పత్రా లక్ష్మిదేవి, సర్పంచు శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మోహన్‌కృష్ణ, శ్రీరాములు, నాయకులు గుర్రం నారాయణస్వామి, రాజేష్‌నాయక్, ఆనంద్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

గుత్తి,జనవరి6: లయన్స్ క్లబ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆ సంస్థ వ్యవస్థాపకుడు మేల్ జోబిన్ జయంతి సందర్భంగా స్థానిక జడ్‌వీరారెడ్డి కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని శనివారం స్థానిక లయన్స్‌క్లబ్ నిర్వాహకులు చేపట్టారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చారిటెడ్ అధ్యక్షుడు వీరుపాక్షి రెడ్డి, జిల్లా చైర్‌పర్సన్ రుకియాబేగం మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతపరుస్తున్నామన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పీఆర్వో జిలాన్, స్థానిక అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, నాయకులు నిర్మల, రియాజ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు గుత్తి విద్యార్థులు

గుత్తి, జనవరి 6: స్థానిక కోటవీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో జాతీయస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న తెలిపారు. నెల్లూరులో ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగిన సైన్స్‌ఫెయిర్‌లో జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అనిల్, రమేశ్ అనే విద్యార్థులు సమీకృత వ్యవసాయం, ఆహారభద్రత అనే అంశాన్ని ప్రదర్శించి జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 7నుంచి 11వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో వీరు పాల్గొంటారన్నారు. అనంతరం ప్రతిభా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

గుంతకల్లుటౌన్, జనవరి6: ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్‌తో పాటు మరో ఆరుగురు తమను కులం పేరుతో దూషించారని స్థానిక భాగ్యనగర్‌కు చెందిన నరసమ్మ గురువారం ఫిర్యాదు చేసినట్టు వన్‌టౌన్ పోలీసులు శనివారం తెలిపారు. భాగ్యనగర్‌కు చెందిన నరసమ్మ, బీ రమేశ్ దంపతుల నుంచి రైల్వే రన్నింగ్‌రూంలో కాంట్రాక్టును ఇప్పిస్తానని శ్రీరాం చౌదరి రూ. 15 లక్షలు తీసుకున్నాడన్నారు. కాంట్రాక్టు ఇవ్వకపోవడంతో డబ్బులను వెనక్కు ఇవ్వాలని అడిగినందుకు శ్రీరాం చౌదరి, నాగముని గౌడ్, ప్రసాద్, కే మహబుబ్‌బాషా, బెల్డోన్ రవి, దేరంగుల ఉదయ్‌కిరణ్, ఎస్‌కే వలిలు కులం పేరుతో దూషించారని బాధితులు ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు.

నేడు కసాపురంలో పుష్యార్క హోమం

గుంతకల్లురూరల్, జనవరి6: మండలలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి సన్నిధిలో పుష్యమాసం పురస్కరించుకుని ఆదివారం పుష్యార్క హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాగశాలలో ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ పుష్యార్కహోమాన్ని నిర్వహిస్తారన్నారు.

గుత్తిలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

గుత్తిరూరల్, జనవరి6: గుత్తి పట్టణంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి శనివారం డిప్యూటీ తహసీల్దారు మునివేలుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగితే 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న గుంతకల్లు నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోపు పూర్తిగా కాలి బూడిదయిపోతాయన్నారు. కార్యక్రమంలో శివ, సీతారామరెడ్డి, రాజేశ్, సురేశ్, సురేంద్ర పాల్గొన్నారు

పప్పుశనగకు వైరస్

దెబ్బతిన్న పంట

ప్రశ్నార్థకంగా దిగుబడి

ఆందోళనలో రైతులు



రామరాజుపల్లిలో ఎండిన పప్పుశనగ పంట

పామిడి, జనవరి 6 : వైరస్ ఉధృతమవడంతో పప్పుశనగపంట దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది. మండలంలోని రామరాజుపల్లి, గజరాంపల్లి, నీలూరు, పొగరూరు, ఎదురూరు తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన పప్పుశనగ పంటకు ఎండు తెగుళ్ళ, మచ్చ తెగుళ్ల సోకాయి. రూ. లక్షలాది పెట్టుబడి పెట్టినా దిగుబడి ఆశించినంతగా వచ్చేలా లేకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. శనగ పంట ఎండిపోయి తెల్లబారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది శనగ ధర అధికంగా ఉండడంతో ఈ ఏడాది దాదాపు 312 హెక్టార్లలో రైతులు శనగ పంటను సాగు చేశారు. ఎన్నో ఆశలతో సాగుచేసిన పంటకు ఎండ, మచ్చ తెగుళ్లు, వేరుకుళ్ల సోకడంతో ఆకులు ఎండిపోయి కాడలు నల్లబారిపోతున్నాయి. దీంతో దిగుబడి రాలేదని రైతులు వాపోతున్నారు. అధికారులు అంచనా వేసి పరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : సుబ్బారెడ్డి, రైతు, నీలూరు



నాకున్న పొలంలో 5 ఎకరాలలో శనగ పంట సాగు చేశా. ఎకరాకు రూ.5వేల దాకా పెట్టుబడి పెట్టా. కుళ్ల తెగుళ్లతో పంట ఎండిపోతోంది. దీంతో దిగుబడి రావడం లేదు. ఎకరాకు 6 క్వింటాళ్లు కావాల్సిన పంట ఏమాత్రం దిగుబడి లేదు. ఉన్న రెండు మూడు కాయలు నాసిరకంగా ఉన్నాయి.

పెట్టుబడి కూడా రాదు : దేవేంద్రరెడ్డి, యువరైతు, రామరాజుపల్లి



నేను 15 ఎకరాలలో పప్పుశనగ పంట సాగుచేశా. సుమారు రూ.1.2లక్షలు పెట్టుబడి పెట్టా. పెట్టుబడి కూడా వచ్చేలా కన్పించడం లేదు. వర్షాలు కురవక పోవడం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటకు తెగుళ్ల సోకి నష్టపోవాల్సి వచ్చింది. ఈ తెగుళ్లతో దాదాపు రూ.3లక్షలు నష్టం వాటిల్లింది.

తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకుంటాం : మల్లీశ్వరి, ఏఓ, పామిడి

పప్పుశనగ పంట తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. గ్రామాల్లో పంటను పరిశీలించి రైతులకు చీడ, పీడల నివారణపై అవగాహన కల్పిస్తాం. రైతులు సాగు చేసిన శనగ పంటకు పిచికారి మందుల వినియోగంపై సూచనలిస్తున్నాము. యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలి.

పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థుల ర్యాలీ

గుంతకల్లురూరల్, జనవరి 6: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బీ కృష్ణయ్య పేర్కొన్నారు. మండలంలోని కసాపురం గ్రామంలో శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు శనివారం పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి స్వచ్ఛభారత్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపించడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతాయన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైఎస్ ఎంపీపీ వైదేహి, వీఆర్వో భరత్, పంచాయతీ కార్యదర్శి రామలింగ, ఉన్నత పాఠశాల హెచ్ఎం రామాంజినమ్మ, ఉపాధ్యాయుడు భాస్కర్, అధ్యాపకులు రాజేశ్ చంద్రన్న, సుల్తాన్‌బాషా పాల్గొన్నారు.

మండలంలోని నెలగొండ గ్రామంలో బహిరంగ మలవిసర్జనపై శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ జీ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ మహబుబ్ బాషాలు బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాల గురించి గ్రామస్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



కసాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న శంకరానందగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

5కే రన్‌ను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

గుంతకల్లు: పట్టణంలో ఆదివారం ఉదయం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 5కే రన్‌ను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జితేంద్రగౌడు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 5కే రన్ కార్యక్రమంపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 5కే రన్ పట్టణంలోని రైల్వే గ్రౌండు వద్ద ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ పరుగు రైల్వే స్టేషన్ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, పాత గుత్తి రోడ్డు, సరస్వతీ ప్రాథమికోన్నత పాఠశాల, రాయల సర్కిల్, ఆర్టీసీ బస్టాండు, పొట్టి శ్రీరాములు సర్కిల్ మీదుగా రైల్వే గ్రౌండు వరకూ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రన్‌లో పాల్గొనేవారు ఎవరైనా అస్వస్థులైతే వెంటనే వైద్య సేవలందించడానికి మెడికల్ స్టాఫ్ సిద్ధంగా ఉండాలన్నారు. 5కే రన్‌లో పాల్గొనడానికి జిల్లా అధికార శ్రేణులు తరలి వస్తాయన్నారు. పట్టణవాసులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బాషా మొహిద్దీన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కోడెల అపర్ణ, వైస్ చైర్మన్ శ్రీనాథ్‌గౌడు, అర్బన్ సీఐ రాజ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇజంతకర్ చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, నాయకులు ఆర్ పవన్‌కుమార్ గౌడు, మున్సిపల్ కమిషనరు వై సత్యనారాయణ, వైద్యుడు గంగన్న, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్ర గౌడు

9న ధర్నా

గుంతకల్లుటౌన్, జనవరి6: పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీన తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీఎన్‌జీఓ మండల అధ్యక్షుడు ఫయాజ్ ఆహమ్మద్ తెలిపారు. స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి కార్పొరేట్ శక్తుల కనుసన్నలలో నడుస్తున్న పాలకులు ఉద్యోగుల హక్కులను హరిస్తూ పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని తీసుకోరావడం విచారకమన్నారు. 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. సమావేశంలో పెన్షన్ సాధన సమితి, గుంతకల్లు మండల ఏపీఎన్‌జీఓ అనుబంద సంఘం కార్యదర్శి అమర్‌నాథ్‌గుప్త, సభ్యులు జాన్ కృపాకర్, లక్ష్మీప్రసాద్, రహంతుల్లా,రీగన్ రోనాల్డ్, చాంద్‌బాష, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి రమణ

ఆడుతూ.. పాడుతూ..
ఆనందంగా బస్సెక్కారు..
బడికెళ్తామని..
సాయంత్రానికి వస్తామని..
హాయిగా సాగిపోతోంది..
ఆ ప్రయాణం..
ఇంతలోనే కుదుపు..
ఘోర కుదుపు..
ఆకాశం ఫెళ్లున విరిగి..
నేలన రాలినంత శబ్దం..
కళ్లు మూసి, తెరిచేలోగా..
అంతా అంధకారం..
ఎన్నోకళ్లు శాశ్వతంగా మూతపడ్డాయి..
కాళ్లు, చేతులు తునకలయ్యాయి..
ఎముకలు పిండయ్యాయి..
దేహాలు ఛిద్రమయ్యాయి..
కొన ఊపిరితో బయటపడిన వారిది..
అను నిత్య నరకమైంది..
ఆదుకుంటామన్న ప్రభుత్వ పెద్దలు..
మొహం చాటేశారు..
శాశ్వతంగా మంచం పట్టిన
ఓ దీనురాలు..
యూరిన్ సంచులు కూడా కొనలేక..
దౌర్భాగ్య స్థితిలో ఉంది..

ఆ ఘోరానికి మూడేళ్లు..

ఆగని కన్నీళ్లు!

పెనుకొండ బస్సు ప్రమాదానికి నేటితో మూడేళ్లు పూర్తి..

కోలుకోలేని బాధిత కుటుంబాలు..

నడవలేని స్థితిలో ఒకరు, మంచంలో మరొకరు..

అమలుకు నోచుకోని సీఎం హామీ..

పెనుకొండ టౌన్, జనవరి 6: పెనుకొండ బస్సు ప్రమాదం ఓ పీడకల. అను నిత్యం వెంటాడుతున్న పీడ కల. జాతి యావత్తును కన్నీరు పెట్టించిన ఘోర ప్రమాదం. పెనుకొండ సమీపాన బస్సు బోల్తాపడి ఆదివారానికి కచ్చితంగా మూడేళ్లు ముగిసిపోయాయి. బాధిత కుటుంబాలు మాత్రం ఆ భయంకర జ్ఞాపకాల నుంచి తేరుకోలేకపోతున్నాయి. ఆర్థికంగా చితికిపోయి, జీవచ్ఛవంలా కాలం వెళ్లదీస్తున్నారు. భవిష్యత్ అంధకారమై మంచాలకే పరిమితమైన విద్యార్థులు ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. పెనుకొండ పట్టణ సమీపంలో రాజేశ్వరి కాలనీ వద్ద మడకశిర ఘాట్ రోడ్డులో 2015 జనవరి 7న ఉదయం పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు లోయలో పడి 16 మంది మృతి చెందగా.. 75 మంది గాయపడ్డారు. మృతుల్లో 13 మంది విద్యార్థులున్నారు. ఐదుగురు వెన్నెముకకు దెబ్బ తగిలి, మంచానపడ్డారు. వీరిలో మావటూరు బీసీ కాలనీకి చెందిన విద్యార్థి రమణ, సోమందేపల్లి మండలం మేకలపల్లికి చెందిన విద్యార్థిని రాధ కోలుకోలేదు. ప్రమాదం అనంతరం అధికార, ప్రతిపక్ష నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం మృతులకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షలు అప్పట్లో అందించి, చేతులు దులుపుకుంది. ప్రభుత్వం అందించిన సాయం సరిపోక అప్పులపాలై నేటికీ కన్నబిడ్డల కోసం అలమటిస్తూ దీన స్థితిలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల గోడు వినే నాథుడే కరువయ్యాడు. 2016 ఆగస్టులో రొద్దం మండలం పెద్దమంతూరుకు విచ్చేసిన రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడును విద్యార్థిని రాధతో పాటు తల్లిదండ్రులు నేరుగా కలిసి, సమస్యను మొరపెట్టుకున్నారు. తక్షణ సాయం కింద రూ.50వేలు, ప్రభుత్వం తరుపున రూ.8లక్షలు అందిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా.. ఇంతవరకు నయాపైసా అందలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సాయం అందించాలని కోరుతున్నారు.

యూరిన్ బ్యాగులు కూడా కొనలేని స్థితిలో ఉన్నాం: రామాంజినప్ప, రాధ తండ్రి



ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షలు వైద్య ఖర్చులకు సరిపోయింది. దీనికితోడు లక్షల్లో అప్పులు చేసి, వివిధ ప్రాంతాల్లో వైద్యం చేయించాం. మంచానికే పరిమితమైన రాధకు యూరిన్ బ్యాగులు కూడా కొనలేని స్థితిలో ఉన్నాం. నెలకు రూ.5వేలు ఖర్చవుతోంది. దాతలు స్పందించి, సాయం అందించాలి.

వైద్యం చేయించే స్థోమత లేదు: శ్రీనివాసులు, రమణ తండ్రి



ప్రభుత్వం రూ.2లక్షల ఆర్థిక సాయం అందించింది. వెన్నెముకకు వేసిన రాడ్‌ను తొలగించడానికి అదనంగా రూ.2లక్షలు ఖర్చు పెట్టాం. పశువులు అమ్మి, చికిత్స చేయించాం. అయినా నడవలేని స్థితిలో ఉన్నాడు. వీపు భాగంలో గాయాలు తగ్గట్లేదు. వైద్య ఖర్చులకు దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నాం.



వీల్ చైర్‌కే పరిమితమైన విద్యార్థిని రాధ

ఆర్థిక సాయం అందలేదు: రాధ, బాధితురాలు

వ్యవసాయం, కూలి పనులపై ఆధారపడి మా కుటుంబం నడుస్తోంది. మా అమ్మానాన్నలు నా వైద్యం కోసం లక్షల్లో అప్పు చేశారు. 2016 ఆగస్టులో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి, గోడు వెల్లబోసుకోగా రూ.8లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఇప్పటికీ సాయం అందలేదు. అధికారులు చొరవ చూపి, సాయం అందించాలి.

ఎద్దుల బండి కింద పడి రైతు మృతి

బ్రహ్మసముద్రం, జనవరి 6: మండలంలోని గుండిగానిపల్లికి చెందిన రైతు రాజన్న (45) శనివారం ఎద్దుల బండి కింద మృతి చెందాడు. ఇతడు తోటకెళ్లేందుకు ఎద్దుల బండి కట్టాడు. ఇంట్లోకెళ్లి, వచ్చేసరికి ఎద్దులు బెదిరి, బండితో పారిపోతుండగా వాటిని అడ్డుకునేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు అతడిపై ఎద్దులబండిపై వెళ్లటంతో అపస్మారక స్థితిలో పడిపోయాడు. వెంటనే అతడిని రాయదుర్గం తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం బళ్లారి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. రాజన్నకు భార్య నాగమణి, నలుగురు కుమారులు ఉన్నారు. ప్ర



మాదంపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రెహమాన్ తెలిపారు.

సంతానం కలగలేదని మహిళ ఆత్మహత్య

మడకశిర రూరల్, జనవరి 6: మండలంలోని టీడీ పల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మ సంతానం కలగలేదని శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. భాగ్యమ్మకు 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. నేటికీ సంతానం కలగలేదు. ఈ విషయమై ఆమె తీవ్ర ఆవేదన చెందుతుండేది. ఈ నేపథ్యంలోనే మనస్తాపం చెంది, పొలం వద్దకెళ్లింది. అక్కడ విషం తాగి, ఆత్మహత్య ప్రాణం తీసుకుంది. కుటుంబికులు, బంధువులు అక్కడికి చేరుకుని, బోరున విలపించారు. భాగ్యమ్మ ఆత్మహత్యపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు.



మరణించిన భాగ్యమ్మ

సంక్షిప్తం

రాయితీ బియ్యం పట్టివేత

ఉరవకొండ, జనవరి 6: మండల కేంద్రంలోని వెలిగొండ రస్తాలో బొరుగుల బట్టీలో అక్రమంగా నిల్వ ఉంచిన 43 క్వింటాళ్ల రాయితీ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు శనివారం తెల్లవారు జామున పట్టుకున్నారు. విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు ఆ శాఖ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో దాడులు చేసి బొరుగుల బట్టీలో అక్రమంగా నిల్వ ఉంచిన 80 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. 50 కేజీల ప్యాకెట్లలో రాయితీ బియ్యాన్ని నిల్వ ఉంచారు. 43క్వింటాళ్లు ఉన్నట్లు తెలిపారు. మోపిడికి చెందిన చంద్రమౌళి ఈ బియ్యాన్ని నిల్వ ఉంచాడనీ, అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. బియ్యాన్ని ఉరవకొండలోని గోదాముకు తరలించారు. దాడుల్లో తహసీల్దారు అనిల్‌కుమార్, ఆర్ఐ నగేశ్‌బాబు ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న బియ్యం

నిందితుడి అరెస్టు

తాడిపత్రిటౌన్, జనవరి 6: ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన విజయ్‌ని పోలీసులు అరెస్టు చేశారు. జనవరి 1న పూలబొకేలు, దండల బదులు హుండీ ఏర్పాటు చేసి, వచ్చిన డబ్బు ఆలయాల పునరుద్ధరణకు విరాళంగా ఇస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. హుండీ డబ్బు లెక్కిస్తున్న ఫొటో కింద మట్కా డబ్బు అంటూ విజయనగర్ కాలనీ వాసి విజయ్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. దీనిపై విజ్జి ఫిర్యాదు మేరకు విజయ్‌ను అరెస్టుచేసినట్లు సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

కొనడానికొచ్చి..

బంగారు దుకాణంలో ఆభరణాల చోరీ..

అనంతపురం ఆంధ్రజ్యోతి, జనవరి6: కొనడానికి వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బంగారు దుకాణంలో ఆభరణాలు అపహరించుకుపోయారు. అనంత నగరంలోని పాతూరు రాజాజీ వీధిలో నివాసముంటున్న గంగాధర్ అదే కాలనీలో విజయలక్ష్మి జ్యువెలరీ పేరుతో బంగారు దుకాణం నిర్వహిస్తున్నాడు. శనివారం వ్యక్తిగత పనిమీద బయటకు వెళ్లడంతో భార్య విజయలక్ష్మిని దుకాణంలో ఉంచాడు. అదే సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలంటూ దుకాణంలోకి వచ్చారు. విజయలక్ష్మి ఆభరణాలు చూపిస్తుండగా రెండున్నర తులాల బంగారు నగలు చోరీ చేశారు. అనంతరం ఏమీ కొనకుండానే అక్కడి నుంచి ఉడాయించారు. తర్వాత ఆభరణాలు లేవని గ్రహించిన విజయలక్ష్మి విషయం భర్తకు తెలిపింది. దుకాణంలోకి కస్టమర్ల రూపంలో వచ్చిన వారే చోరీ చేశారని గ్రహించిన గంగాధర్ రూ.80వేల విలువైన బంగారు గొలుసు చోరీ చేశారని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

గుత్తిలో...



గుంతకల్లులో..



ముగ్గలను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



ముగ్గల పోటీ బహుమతి ప్రదానోత్సవంలో మహిళలు

ముత్యాల ముగ్గులోయమ్మో!



మొదటి బహుమతి అందు కుంటున్న శ్వేత



రెండో బహుమతి అందు కుంటున్న కేవీస్ రాణి



మూడో బహుమతి అందు కుంటున్న శ్రీదేవి

హాజరైన మహిళలు..



కార్యక్రమానికి హాజరైన మహిళలు..



ముగ్గులను పరిశీలిస్తున్న వెంకటశివుడు యాదవ్, ఆంధ్రజ్యోతి సిబ్బంది



పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



ప్రత్యేక నగదు బహుమతి అందుకుంటున్న పద్మావతి

పండుగ ముందుగానే వచ్చింది.. సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చింది.. చుక్కల మువ్వలు సవ్వడి చేశాయి. తెలుగింటి మహిళల చేతులు చిత్రాలు చేశాయి. పొందికగా గీతలు గీసి, ముత్యాల ముగ్గులనే చిత్రించాయి. వాటిని వర్ణించలేం. మాటల్లో వివరించలేం. చూడాల్సిందే. చూసిన కన్నులు తరించాల్సిందే. ఆ అద్భుత సన్నివేశాన్ని ఆవిష్కరించాయి 'టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు' సమర్పణలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు. శనివారం గుంతకల్లు, గుత్తి పట్టణాల్లో నిర్వహించిన ఈ పోటీలకు మహిళలు విశేషంగా తరలి వచ్చారు. తెలుగింటి సంప్రదాయం ఉట్టిపడేలా అద్భుతమైన ముగ్గులు గీసి, అదరగొట్టారు. మహిళలు ముగ్గులు వేయటం, వాటిని న్యాయ నిర్ణేతలు పరిశీలించి, విజేతలను ఎంపిక చేయటం, తర్వాత బహుమతుల ప్రదానోత్సవంతో ముగ్గుల పోటీలు పండుగ వాతావరణంలో సాగాయి. (గుంతకల్లు/గుత్తి, జనవరి 6)



గుంతకల్లులో ముగ్గులు వేస్తున్న మహిళలు



డీ శ్రీలతకు ప్రథమ బహుమతి అందజేస్తున్న చైర్‌పర్సన్ అపర్ణ



ప్రవీణకు రెండో బహుమతి ఇస్తున్న వంకదారు కమల



రమాదేవి తరపున మూడో బహుమతి అందుకుంటున్న మహిళ

1 మొదటి బహుమతి



మొదటి బహుమతి పొందిన ముగ్గు, ఇన్‌సెట్‌లో శ్వేత

2 ద్వితీయ బహుమతి



రెండో బహుమతి పొందిన ముగ్గు, ఇన్‌సెట్‌లో కేవీస్ రాణి

3 తృతీయ బహుమతి



మూడో బహుమతి పొందిన ముగ్గు, ఇన్‌సెట్‌లో శ్రీదేవి

1 మొదటి బహుమతి



మొదటి బహుమతి సాధించిన ముగ్గు, విజేత దేవతి శ్రీలత

2 ద్వితీయ బహుమతి



రెండో బహుమతి తెచ్చిపెట్టిన ముగ్గు, విజేత సీ ప్రవీణ

3 తృతీయ బహుమతి



మూడో బహుమతి పొందిన ముగ్గు, విజేత ఎల్ రమాదేవి

సిద్ధంగా ఉన్న వివిధ రకాల ఇరుసులు



» బల నిరూపణ

ఇరుసులు సిద్ధం!



పండిన ధాన్యం ఇంటికి చేరినపుడు వచ్చేది సంక్రాంతి. అందుకే ఈ పండుగకు పిండి వంటలు, పుష్టికి పెట్టింది పేరు. కుత్త ధాన్యం తిని, కుర్రవాళ్లు కూడా హుషారుగా ఉంటారు. తమ బల నిరూపణకు తహతహలాడుతుంటారు. గతంలో ప్రతి గ్రామంలోనూ యువత బల నిరూపణకు ఇరుసు ఎత్తే పందేలు నిర్వహించేవారు. ఎవరెక్కువ బరువున్న ఇరుసు ఎత్తితే.. వారే ఆ ఊరిలో బలవంతుడిగా అందరి మన్ననలు పొందేవాడు. అప్పటి తిండి వేరు, ఇప్పటి తిండి వేరు. అప్పట్లో బలమైన తిండి తినేవారు. పోటీపడి ఇరుసులెత్తేవారు. ప్రస్తుతం ఇరుసులు కనుమరుగై పోయాయి. ఎత్తేవాళ్లే కరువయ్యారు. ఈ కాలంలోనూ నాటి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు వజ్రకరూరు మండలంలోని కమలపాడు, గూళ్యపాళ్యం, పందికుంట గ్రామాల వాసులు. ఏటా సంక్రాంతికి ఇరుసులను ఎత్తే పోటీలను నిర్వహించడం ఈ ఊళ్లలో ఆనవాయితీ. ఇరుసు పోటీల్లో సత్తా నిరూపించుకునేందుకు యువకులు 15 రోజులుగా శిక్షణ పొందుతున్నారు. రోజూ పని ముగిసిన తర్వాత రాత్రి సమయాల్లో ఇరుసును తిప్పి, దేహ దారుఢ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. సంక్రాంతి బరిలో ఇరుసు తిప్పే వారెవరో.. చూద్దాం.. (వజ్రకరూరు, జనవరి 6)


సూర్యభగవానుడికి ప్రీతిపాత్రం....

బదరీ ఫలం

సంక్రాంతి పండుగ అంటే గుర్తుకొచ్చేవి రేగుపండ్లు. ఈ పండుకు మరో పేరు బదరీ ఫలం. సూర్యుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఫలం ఇది. సాధారణంగా భోగిపళ్ల వేడుకను సంక్రాంతి పండుగ మొదటి రోజైన భోగి నాడు నిర్వహిస్తారు. ఈ రోజు తెల్లవారుజామున భోగి మంటలు వెలిగిస్తారు. సాయం సంధ్య వేళలో ఇళ్లలో బొమ్మల కొలువు ఏర్పాటు చేసి, ఆట వస్తువులను ప్రదర్శిస్తారు. ఇదే వేడుకలో భాగంగా రేగు పండ్లు, చెరకు ముక్కలు, పూలు, కొత్త నాణేలు, శనగలను కలిపి భోగి పళ్లుగా ఐదేళ్లలోపు చిన్నారుల తలపై పోసి, ఆశీర్వదిస్తారు. సూర్యుడి రంగు, రూపం కలిగిన రేగు పండ్లను చిన్నారుల తలపై పోస్తే ఆరోగ్య ప్రదాత అయిన సూర్యుడి ఆశీర్వాదం లభించి, వారి ఆయుష్షు పెరుగుతుందని ప్రజల నమ్మకం. రేగుపండ్లు వైద్యపరంగా నేత్ర, జీర్ణ సమస్యలను దూరం చేస్తాయి కూడా.

(కదిరిరూరల్, జనవరి 6)

» రవి మెచ్చిన పండు



రేగుపళ్లు

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్ధిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

స్వయం ఉపాధి

అలోవేరా డ్రింక్



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
 a) Who is the speaker of these lines ?
 Ans: Mr. Henry slater
 b) Whom does 'they' denote?
 Ans: Elizabeth and Ben Jordan
 c) Why did the speaker doubt about their arrival ?
 Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier

2) They'll Stretch, won't they?
 a) Who is the speaker ?
 Ans: Mrs.Slater
 b) Who are these words addressed ?
 Ans: Mr. Slater
 c) What does 'they' denote ?
 Ans: Abel's slippers

3) What are they coming for? They have not been here for ages.
 a) What does 'for ages' mean?
 Ans: for so long
 b) 'They refer to ? '
 Ans: Mr and Mrs Jordan

4) Are you planning to pinch it ?
 a) Who is the speaker ?
 Ans: Victoria
 b)It refers to _______?
 Ans: Abel's bureau

5) I told him to put them on to stretch them; they were that new and hard
 a) Which phrase gives the meaning to wear ?
 Ans: put on
 b) Who is the speaker ?
 Ans: Amelia Slater
 c) Who had to put them on?
 Ans: Mr. Slater

6) Oh, grandpa, I'm so glad your are not dead!
 a) Who said this ?
 Ans: Victoria
 b) Why was the speaker happy?
 Ans: Because her grandpa was not dead
 c) Why was it assumed that grandpa was dead?
 Ans: Because grandpa was not moving

7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
 a) Who shared the things between them?
 Ans: Amelia ad Elizabeth
 b) Why did they share things?
 Ans: Because they thought that their father died
 c) Whose mother died ?
 Ans: The mother of Amelia and Elizabeth

8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
 a) Who is the speaker ?
 Ans: The potter
 b) Whom did he want to catch ?
 Ans: The donkey
 c) What did he want to do with him?
 Ans: He wanted to tie him up under the tree all night

9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
 a) Who is tall ?
 Ans: The horse
 b) Why did the potter sigh ?
 Ans: Because he found that the horse was tall and he couldn't climb it.

10) "Look how humble he is !" they said to each other
 a) Who does 'they' refer to ?
 Ans: People
 b) Who is humble ?
 Ans: The Potter
 c) Why did they think that he is humble?
 Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
 Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
 I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
 He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
 She hasn't come her for ages
4) Set foot : Enter
 He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
 She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
 They get their eye on money
7) Give away : Give without expecting anything in return
 He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
 He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
 Her might is nothing short of a lion's
10) For certain : Surely
 For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ2, అధికారులు

సీఎం రాకకు త్వరగా ఏర్పాట్లు పూర్తిచేయండి

» సభాస్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

ధర్మవరం అర్బన్, జనవరి 6: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధర్మవరానికి విచ్చేస్తున్న సందర్భంగా శనివారం కలెక్టర్ వీరపాండ్యన్, జేసీ-2 ఖాజామొహిద్దీన్, స్పెషలాఫీసర్ వెంకటేశం ఏర్పాట్లు పరిశీలించారు. త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభావేదిక, జలహారతి, స్టాల్స్ ప్రాంతాలను పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లూ లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ బాలానాయక్, కమిషనర్ గుర్రం రవి, తహసీల్దార్ మహబూబ్ బాషా, ఇన్‌చార్జ్ డీఎస్పీ రామవర్మ, సీఐ హరినాథ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ శర్మ తదితరులు ఉన్నారు.

జిల్లాలో 15 మంది ఎస్‌ఐల బదిలీలు

» ఎస్పీ అశోక్‌కుమార్ ఉత్తర్వుల జారీ

అనంతపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వేకెన్సీ రిజర్వుడ్ (వీఆర్)లో ఉన్న 15మంది ఎస్‌ఐలను వివిధ స్టేషన్లకు బదిలీచేశారు. వారిని ఆయా స్టేషన్లకు అటాచ్డ్ పోస్టింగ్‌లు ఇస్తూ శనివారం జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఉత్తర్వులు అందగానే విధుల్లో చేరాలని ఆదేశాలు జారీచేశారు. వీఆర్‌లో ఉన్న రాఘవరెడ్డి, కే శ్రీధర్ (తాడిపత్రి టౌన్), బీవీ నాగేష్‌బాబు, సద్గురుడు, రాజశేఖర్, పీ శేషగిరి (ట్రాఫిక్ పీఎస్, అనంతపురం), ఎం సులోచన(అనంతపురం వన్‌టౌన్), ఎన్ సరోజమ్మ(అనంతపురం టూటౌన్), జీ దిలీప్‌కుమార్(అమరాపురం), మక్బుల్‌బాషా(కదిరి టౌన్), ఇబ్రహీం(వజ్రకరూరు), జమాల్ బాషా (కళ్యాణదుర్గం టౌన్), విజయకుమార్(రామగిరి), డీ శ్రీనివాస్(కనగానపల్లి), బలరామరావు (అనంతపురం టూటౌన్)లను బదిలీచేశారు.

జీబీసీ కింద నగరడోన్ జలాశయం నిర్మాణం

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 6 :గుంతకల్లు బ్రాంచ్ కెనాల్(జీబీసీ) కింద ఉన్న సబ్‌బ్రాంచ్ ఆలూరు బ్రాంచ్ కెనాల్(ఏబీసీ) పరిధిలో రూ. 60 కోట్లతో నగరడోన్ జలాశయం నిర్మించనున్నట్లు ఎగువ కాలువ (హెచ్చెల్సీ) ఎస్‌ఈ సురేంద్రరెడ్డి తెలిపారు. ఇక్కడి తన చాంబర్‌లో శనివారం ఆయన జీబీసీ ఇంజనీర్లతో సమీక్షించారు. ఆదివారం ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా ఏబీసీ కింద నిర్మించే నగరడోన్ జలాశయంతో సుమారు 5 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుందని, అలాగే 21 గ్రామాలకు తాగునీరు అందుతుందని తెలిపారు. అలాగే ఏబీసీ లైనింగ్‌కు రూ. 280 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జీబీసీ ఈఈ రాజశేఖర్, ఏబీసీ డీఈ రమణ, డీఈలు సుబ్బయ్య, శ్రీనివాసులు, ఏఈలు తిమ్మారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోట్ల మొక్కలు.. కనిపించని లెక్కలు!

(మొదటిపేజీ తరువాయి)

సుమారు రూ.15కోట్లకు పైగా ఖర్చు చేశారు. అంటే మొక్కల పేరుతో కోట్లాది రూపాయలు వృథా చేశారని చెప్పవచ్చు. అయినా ఎందుకంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. ఉదాహరణకు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో మూడేళ్లలో సుమారు 10లక్షల మొక్కలు నాటినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే విద్యుద్దీపాల విస్తరణ, ఇళ్ల నిర్మాణాలు, మురుగుకాలువల నిర్మాణం పేరుతో వాటిని తొలగిస్తూ వస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక చెట్టు తొలగిస్తే.. ఆ స్థానంలో 10మొక్కలు నాటాలి. అయితే జిల్లాలో ఈ విధానం ఎక్కడా అమలయినట్లు కనిపించడం లేదు. మానవ మనుగడకే కీలకంగా మారిన మొక్కలపై ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. ప్రతి మనిషీ స్వచ్ఛందంగా మొక్కలు నాటి భవిష్యత్తు సమాజానికి అవసరమైన ఆక్సిజన్ అందించాలి. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వం తరచూ చెబుతోంది. మొక్కలు నాటేందుకు ప్రత్యేకంగా వనం-మనం, నీరు-చెట్టు, పచ్ఛదనం-పరిశుభ్రత, మొక్కే ప్రధానం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నా ఫలితాలు మాత్రం ఆశించిన స్థాయిలో రావడం లేదని చెప్పవచ్చు.

మూడేళ్లలో రూ.15కోట్లు వృథా..

జిల్లాలో మొక్కల పెంపకానికి ప్రభుత్వం కోట్లాది రూపాయల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు వెచ్చిస్తోంది. మూడేళ్లలో సుమారు 2.80 కోట్ల మొక్కలు పంపిణీ చేశారు. వీటికోసం రూ.15కోట్లు ఖర్చుచేశారు. అయితే అవిమాత్రం ఎక్కడా కనిపించడం లేదు. దీంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము వృథా అయింది. జిల్లాలో 2017-18 సంవత్సరానికి సంబంధించి మరో కోటి మొక్కలకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

గత ఏడాది శాఖల వారీగా పరిశీలిస్తే...

2016-17 సంవత్సరంలో వివిధ శాఖలకు సామాజిక వనవిభాగం-అటవీశాఖ అధికారులు పంపిణీ చేసిన మొక్కల సంఖ్య లక్షల్లో ఉంది. గత ఏడాది జూలై 28న సుమారు 5లక్షలకు పైగా మొక్కలు పంపిణీ చేశారు. ఇందులో మున్సిపాలిటీలకు 1.25లక్షలు, పోలీసుశాఖకు 52,000, వ్యవసాయ శాఖకు 1300, ఆర్టీసీకి 1000, బ్యాంకులకు 11,700, ఏపీఐఐసీకి 3300, ఎన్జీఓలకు 7,650, దేవాదాయశాఖకు 3000, ఎంపీడీఓలకు 69,200, డ్వామాకు 1.20 లక్షలు, రైల్వేశాఖకు 28,500, రైతులకు 80,200, ప్రైవేటు స్కూళ్లకు 1200, ఇతరులకు 30,282 (మొత్తం 5,34,332) మొక్కలు పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డులు మాత్రం వాటిని తీసుకోలేదు. అలాగే అదేనెల 29న వనం-మనం కార్యక్రమంలో సోషల్ ఫారెస్టుకు 4,800, డ్వామాకు 59,400, ప్రభుత్వ పాఠశాలలకు 49,940, పోలీసుశాఖకు 56,000, ఎంపీడీఓలకు 1,06,880, మున్సిపాలిటీలకు 72,840, రైల్వేశాఖకు 67,400 (మొత్తం 4,16,260) మొక్కలు పంపిణీ చేశారు. గత ఏడాది ఆగస్టు 6న డ్వామాకు 1,15,000, ఎంపీడీఓలకు లక్ష (మొత్తం 2,15,000) మొక్కలు పంపిణీ చేశారు. మొత్తం 11,65,592 మొక్కలు పంపిణీ చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. వీటితో పాటు అదనంగా అటవీశాఖకు 64,354, డ్వామాకు 4,36,026, పోలీసుశాఖకు 69,100, ప్రభుత్వ పాఠశాలలకు 3,170, ఎంపీడీఓలకు 43,200, మున్సిపాలిటీలకు 21,150 మొక్కలు సరఫరా చేశారు. అటవీశాఖ అధికారుల లెక్కల ప్రకారం కేవలం ఒక ఏడాది కాలంలో సామాజిక వనవిభాగం నుంచి సుమారు 18లక్షల మొక్కలు సరఫరా చేశారు.

జిల్లాలో కేవలం 10.39శాతం విస్తీర్ణంలో అడవులు

జిల్లాలోని మొత్తం భూభాగంలో ప్రస్తుతం 10.39శాతం మాత్రమే అడవులు విస్తరించి ఉన్నాయి. ఇందులో నారేపి, చిగర, సంద్ర, వెలమ తదితర వృక్షజాతులు ఉన్నాయి. జిల్లాలో చిరుతపులులు, ఎలుగుబంట్లు, హైనా, తోడేలు, నక్కలు, కృష్ణజింకలు, చుక్కలదుప్పులు, దుప్పి, నెమలి, కొండచిలువ వంటి జంతువులు నివాసముంటున్నాయి. ఇటు వృక్షాలు, అటు జంతువులు విస్తారంగా ఉంటేనే వాతావరణ కాలుష్యం నివారించవచ్చునని విశ్లేషకులు చెబుతున్నారు.

ఆయా శాఖల మధ్య కొరవడిన సమన్వయం

జిల్లాలోని వివిధ శాఖలను సమన్వయం చేసుకుని విరివిగా మొక్కలు నాటే బాధ్యత అటవీశాఖ అధికారులదే. ముఖ్యంగా విద్యాశాఖ, డ్వామా, మున్సిపాలిటీలు, పోలీసు, జిల్లా పరిషత్తు, పంచాయతీరాజ్, రైల్వే, వ్యవసాయశాఖ, దేవాదాయ, పరిశ్రమలశాఖ, ఆర్టీసీ, బ్యాంకులు, హౌసింగ్, డీఆర్‌డీఏ, ఏపీఎంఐపీ తదితర శాఖల ద్వారా మొక్కలు నాటించాలి. జిల్లాకేమో ప్రతిఏటా కోట్ల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా కేటాయిస్తున్నారు. అయితే ఆ దిశగా వాటి పెంపకం లేదని తెలుస్తోంది. అయితే అరకొరగా మొక్కలు నాటుతున్నా వాటిని సంరక్షించేనాథుడే కరువయ్యాడు. దీంతో నాటిన మొక్కల్లో కొన్ని జంతువులు తినగా..మరికొన్ని నీరందక ఎండిపోతున్నాయి.

జిల్లాలో 82 నర్సరీల్లో మొక్కల పెంపకం..నిల్వ

జిల్లాలో మొత్తం 82నర్సరీల్లో మొక్కలు పెంచి...నిల్వ చేస్తున్నారు. ఇందులో ఇదివరకు డ్వామా ఆధ్వర్యంలో 42నర్సరీలు ఉండేవి. గత ఏడాది వాటిని అటవీశాఖకు అప్పగించారు. ఇందులో 40కి పైగా అటవీశాఖ, సామాజిక వనవిభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మొత్తంగా 82కు పైగా నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 61 నర్సరీలకు అనుమతి ఇచ్చారు. అయితే వాటి నిర్వహణకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆరునెలలుగా అక్కడ మొక్కలు పెంచడం లేదు. వీటితో పాటు ప్రైవేటు నర్సరీలు కూడా 100కు పైగా ఉన్నాయి. అయితే వాటిని రైతులే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నర్సరీల్లో పెంచే మొక్కలకు మాత్రమే లెక్కలు ఉంటాయి. ఒక్కో నర్సరీలో 50 వేల నుంచి 5లక్షల మొక్కల వరకు నిల్వచేసుకునే సదుపాయం ఉంది.

ఎవరిని మోసం చేయాలని ఇలా చేస్తున్నారు

మొక్కలు నాటినట్లు నటించడం ద్వారా ఎవరిని మోసం చేయాలనుకుంటున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే వాతావరణ కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. దాన్ని నివారించాలంటే మొక్కలు నాటడమే ప్రధాన పరిష్కార మార్గం. మొక్కలు నాటకుండానే నాటినట్లు నటించడమంటే భావి సమాజాన్ని మోసం చేసినట్లే అవుతుంది. మొక్కలు నాటే బాధ్యత భూమ్మీద ఉండే ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ సేవాభావం అలవరుచుకోవాల్సి ఉంది. అయితే ఎంతవరకు ప్రజలు దీన్ని ఆచరిస్తారో చూడాల్సిందే.

నాటిన ప్రతి మొక్కనూ కాపాడాల్సిందే

- చంద్రశేఖర్, డీఎఫ్ఓ

జిల్లాలో మొక్కల పెంపకానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. అయితే నాటే ప్రతిమొక్కనూ కాపాడే బాధ్యత మనందరిపై ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా శాఖలకు అవసరమైన మొక్కలు ప్రతిఏటా అటవీశాఖ ద్వారా సరఫరా చేస్తున్నాం. అయితే మొక్కలు నాటిన ఆయాశాఖల అధికారులు వాటిని సంరక్షించడంలో నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి మొక్కకూ తమకు లెక్కచెప్పాలి. వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు చొరవ తీసుకోవాలి. మొక్కలు లేకపోతే మానవమనుగడ సాధ్యం కాదు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు మాకు సిబ్బంది కొరత ఉంది.

మొక్కలను కాపాడేందుకు ప్ర త్యేకంగా స్పెషల్‌డ్రైవ్ చేయాల్సిన అవసరం ఉం ది. మొక్కల ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన, బాధ్యత కలిగిఉండాలి. ప్రజల భా గస్వామ్యంతోనే మొక్కలు నాటి, సంరక్షించడం సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ మొక్కలు నా టేందుకు ముందుకురావాలి. ముఖ్యంగా ఎక్కడై నా సరే మొక్కలను తొలగించాలంటే అటవీశా ఖ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. ముఖ్యంగా ఒక చెట్టును నరికివేయాలంటే ఆ స్థానంలో 10 మొక్కలు నాటాల్సి ఉంది.

జన్మభూమి పనిదినంపై గందరగోళం

» ఒక్కోసారి ఒక్కో ఉత్తర్వు

» అధికారుల తీరుపై టీచర్ల గుర్రు

» జన్మభూమి ఉన్నచోటే బడికి వెళ్లాలని నిర్ణయం

» పాఠశాలలన్నీ నిర్వహించాలని డీఈఓ ఆదేశాలు

అనంతపురం అర్బన్, జనవరి 6 : జన్మభూమి-మాఊరు నేపథ్యంలో ఆదివారం పాఠశాలల నిర్వహణపై గందరగోళం ఏర్పడింది. సంబంధిత విద్యాశాఖ అధికారులు ఒక్కోసారి ఒక్కో నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు ఇవ్వడంతో వివాదం ముదురుపాకాన పడింది. అధికారుల తీరుపై ఉపాధ్యాయసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు గుర్రుమంటున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పాఠశాలలకు వెళ్లేదిలేదని, కేవలం జన్మభూమి ఉన్నచోట మాత్రమే పాఠశాలలు నడుపుతామని అధికారులకు తెగేసి చెప్పారు. డీఈఓ మాత్రం ప్రతి పాఠశాలా నడపాల్సిందేనని, పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశాలు జారీచేశారు. వివరాల్లోకి వెళితే..

జన్మభూమి జరుగుతున్నందున ఆదివారం కూడా అన్ని పాఠశాలలు యథావిధిగా నడపాలని తొలుత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) జనార్దనాచార్యులు జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శనివారం ఉదయం ఆదేశాలు జారీ చేశారు. అయితే దీనిపై శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివాదం కొనసాగింది. అధికారుల నిర్ణయంపై ఉపాధ్యాయసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తిరుగుబాటు చేశారు. అన్ని పాఠశాలలూ ఆదివారం నిర్వహించాలని ఆదేశించడం సరికాదని పెదవి విరిచారు. అంతటితో ఆగకుండా ఆ నిర్ణయం ఉపసంహరించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సంఘాల నేతలు రాష్ట్ర విద్యాశాఖ అధికారులను కలిసి పాఠశాలల పనిదినంపై నిరసన తెలిపారు. ఏకపక్ష నిర్ణయం సరికాదని, వెంటనే విరమించుకోవాలని అల్టిమేటం ఇచ్చారు. దీంతో వారు వెనక్కుతగ్గి జన్మభూమి జరుగుతున్న గ్రామాల్లో మాత్రమే పాఠశాలలు నడిపి.. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయడానికి అంగీకరించారని రాష్ట్ర సంఘాల నాయకులు వాట్సప్‌లో సమాచారం పంపించారు. ఇదే విషయం జిల్లా విద్యాశాఖాధికారుల దృష్టికి వారు తీసుకెళ్లారు. ఈ మేరకు ఇక్కడి అధికారులు అంగీకరించి జన్మభూమి ఉన్నచోట మాత్రమే పాఠశాలలు నడపాలని ఎంఈఓలు, హెచ్‌ఎంలకు మెసేజ్‌ల ద్వారా సమాచారం పంపారు. ఇలా సాయంత్రం వరకు కొనసాగిన జగడానికి చివరికి తెరపడింది. ఆదివారం సెలవు ఉంటుందని విద్యార్థులకు, వంట ఏజెన్సీలకు చెప్పి ఉపాధ్యాయులు తమ ఇళ్లకు వెళ్లిపోయారు. అయితే మళ్లీ ఏమి జరిగిందో తెలియదుకానీ రాత్రి 9గంటలపైన డీఈఓ జనార్దనాచార్యులు ఫోన్‌ద్వారా ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఆదివారం అన్ని పాఠశాలలూ నడపాలని, ఎలాంటి సెలవూ లేదని, మధ్యాహ్న భోజనం ప్రతిపాఠశాలలో అమలు చేయాలని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు విద్యాశాఖ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పూటకో నిర్ణయం తెలియజేస్తే ఎలా? సెలవు ఉందని తాము చెప్పివచ్చామని, అలాంటప్పుడు పిల్లలు ఎలా వస్తారని ప్రశ్నిస్తున్నారు. అందుకే ఎట్టిపరిస్థితుల్లోనూ ఆదివారం పాఠశాలలకు వెళ్లేది లేదని, సెలవేనని, జన్మభూమి ఉన్న చోట మాత్రమే ఉపాధ్యాయులు పాల్గొంటారని సంఘాల నేతలు తెగేసి చెప్పారు. ఇలా జన్మభూమి పనిదినంపై గంగదరగోళం కొనసాగుతోంది. ఆదివారం ఏం జరుగుతుందో చూడాల్సిందే..

పాఠశాలలకు సెలవే.. ఉపాధ్యాయ సంఘాల నేతలు

ఆదివారం సెలవేనని, ఎవరూ పాఠశాలలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీటీఎఫ్(హెచ్) జిల్లా అధక్షుడు కులశేఖర్‌రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్ స్పష్టం చేశారు. 'సాయంత్రం జన్మభూమి ఉన్నచోట మాత్రం పాఠశాలలు నడపాలని జిల్లా విద్యాశాఖ సమాచారం ఇచ్చింది. అందుకు మేముకూడా అంగీకరించాం. తిరిగి రాత్రిపూట నిర్ణయం తీసుకుని పాఠశాలలు నడపాలని చెబితే ఎలా?' అని మండిపడ్డారు. విద్యాశాఖ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముందుగా నిర్ణయించిన ప్రకారం జన్మభూమి ఉన్నచోట మాత్రమే పాఠశాలలకు వెళ్లండి అని సూచించారు. మిగలిన వారు వెళ్లాల్సిన అవసరం లేదని, ఇందుకు సంఘాలు పూర్తిగా అండగా నిలుస్తాయన్నారు.

పాఠశాలలన్నీ నడపాల్సిందే

- జనార్దనాచార్యులు, డీఈఓ

జన్మభూమి జరుగుతున్నందున జిల్లాలోని ప్రతి పాఠశాలా తప్పకుండా నడపాల్సిందే.. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి. ఆర్‌జేడీతో స్పష్టత తీసుకున్నా. పాఠశాలలు నడపాల్సిందేనన్నారు. ఆ మేరకు నేను అందరికీ సమాచారం పంపాను. ఎంఈఓలు, హెచ్‌ఎంలు గమనించి పాఠశాలలు నడపాలి.

ఆంధ్రజ్యోతి
అనంతపురం • ఆదివారం
7 జనవరి 2018
www.andhrajyothy.com

ఉరవకొండ
నియోజకవర్గం

ఉరవకొండ - విడపనకల్లు - వజ్రకరూరు - బెళుగుప్ప - కూడేరు

ఉచిత వైద్య శిబిరం

విడపనకల్లు, జనవరి 6: మండలంలోని కరకముక్కల, ఉండబండ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాన్ని కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి వైద్యుడు నారాయణస్వామి నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

సినిమా గైడ్

ఉరవకొండ

మల్లేశ్వరి	:	ఎంసీఏ
బాలాజీ	:	2కంట్రీస్

నారాయణను సీజ్ చేయాలి

ఉరవకొండ, జనవరి 6: విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రైవేట్ విద్యా సంస్థల బంద్‌ను నిర్వహించారు. విద్యార్థులను కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం చదువు పేరుతో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో ఫీజు పేరుతో విద్యార్థిని ఒత్తిడి చేయడంవల్ల ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలపైచర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ధనుంజయ, ప్రభాకర్, గురు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాల లబ్ధి

జడ్పీ వైస్ చైర్‌పర్సన్ సుభాషిణమ్మ

బెళుగుప్ప, జనవరి 6 : పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించి లబ్ధి చేకూర్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సుభాషిణమ్మ పేర్కొన్నారు. మండలంలోని వెంకటాద్రిపల్లి, విరుపాపల్లి గ్రామాల్లో శనివారం సర్పంచ్‌లు హనుమంతరాయుడు, పుష్పావతిల అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీవైస్ చైర్‌పర్సన్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి సందేశం అనంతరం నవ్యాంధ్ర నిర్మాణంలో భాగస్వామ్యులవుదామని ప్రతిజ్ఞ చేశారు. పలు సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు. పంచాయతీ నిధులు ఏమయ్యాయో వివరాలు తెలపాలంటూ వెంకటాద్రిపల్లిలో గ్రామస్థులు అధికారులను నిలదీశారు. ఇళ్ల స్థలాలు, ఉపాధి బిల్లులు, రుణమాఫీ, బియ్యం కార్డుల మంజూరు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వర్మి కంపోస్టులు నిర్మించుకుని నెలలు గడిచినా బిల్లులు అందలేదని విరుపాపల్లి గ్రామస్థులు వాపోయారు. సమాచార హక్కు చట్టం ద్వారా కోరితే వివరాలు గ్రామ కార్యదర్శి అందిస్తారని, ఏవైనా సమస్యలను అర్జీల ద్వారా తెలిపితే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని టీడీపీ నాయకుడు ఉమా మహేశ్వరనాయుడు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటాచలపతి, ఎంపీడీఓ సుధామణి, ఏఓ పృథ్వీసాగర్, ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి, ఉపాధి టీఏలు నరసింహాచారి, ఈశ్వరమ్మ, ఏఈ వెంకటేశులు, పశువైద్యాధికారి దినకరణ్, ఎంపీపీ తిరుపతమ్మ, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, మండల కన్వీనర్ ప్రసాద్, టీడీపీ నాయకులు పెద్దతిప్పయ్య, ఆనందప్ప, తిమ్మానాయుడు, విరుపాపల్లి రాధాకృష్ణ, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



వెంకటాద్రిపల్లి జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్, ఎంపీపీ



విరుపాపల్లిలో కూలీలకు జాబ్‌కార్డులు పంపిణీచేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

ఉదిరిపికొండలో సమస్యలపై వాగ్వాదం

కూడేరు, జనవరి 6: మండలంలోని ఉదిరిపికొండ గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో సమస్యలపై అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. ప్రధానంగా తాగునీరు, పింఛన్లు, భూసమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నెలల తరబడి తాగునీరు రావడంలేదని ఉదిరిపికొండతండా వాసులు అధికారులకు చెప్పారు. శివరాం పేట గ్రామానికి చెందిన రైతు ఆంజినేయులు తనభూమిని మరొకరి పేరుమీదకు బదిలీ చేశారని అధికారులకు ఫిర్యాదు చేశారు. గతం నుండి చెప్పినా స్పందనలేదని పురుగుల మందు డబ్బాతో వచ్చిన ఆంజినేయులను స్థానికులు అడ్డు కుని మందుడబ్బాలాకున్నారు. స్పెషల్ ఆఫీసర్ కోదండరామ్, సర్పంచు రామ్మోహన్, తహసీల్దార్ వసంతలత, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంఈఓ చంద్రశేఖర్, ఏఓ నాగేంద్ర, డాక్టర్ తిప్పయ్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఉరవకొండ: మండలంలోని పెద్దముష్టూరు, చిన్నముష్టూరు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దముష్టూరు గ్రామంలో సర్పంచు కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. చిన్నముష్టూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సుంకురత్నమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీఓ శివకుమార్, టీడీపీ నాయకులు రాంబాబు, నెట్టెం రామకృష్ణ, రాంబాబు, బాషా, గుండ్రాయప్ప, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి

కూడేరు, జనవరి 6: వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో దీక్ష చేయడానికి ప్రయత్నిస్తున్న మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడం దారుణమని వెంటనే విడుదల చేయాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెద్దన్న డిమాండ్ చేశారు. శనివారం కూడేరులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఏబీసీడీ వర్గీకరణపై చిత్తశుద్ధి చూపాలన్నారు. వర్గీకరణపై దీక్షలు చేస్తే టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఎందుకు ఉలుకన్నారు. తక్షణం మందకృష్ణమాదిగను జైలు నుండి విడుదల చేయాలన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రిని వర్గీకరణ చేయడానికి ఒప్పించాలన్నారు. టీఆర్‌ఎస్ టీడీపీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. వీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, ముత్యాలు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరం

విడపనకల్లు, జనవరి6: మండలంలోని ఉండబండ, కరకముక్కల గ్రామాల్లో శనివారం పశువైద్యుడు నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ పశువుల కాళ్లగిట్టలు పగిలి నా, పుండ్లను నయం చేయడానికి మందులను వేయాలన్నారు. ముందుగా ఎర్రటి మం దులతో శుభ్రపరిచి గిట్టలోని పురుగులు చని పోయిన తరువాత మందులు వేసి ఇన్‌జంక్షన్ వేయాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో వైసీపీ ఎమ్మెల్యే పల్లెనిద్ర

బెళుగుప్ప, జనవరి 6 : మండలంలోని గంగవరంలో ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మండల వైసీపీ నాయకులతో కలిసి పల్లెనిద్ర చేపట్టారు. సాయంత్రం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రికి స్థానిక ఎస్సీ కాలనీలో నిద్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివలింగ, బెళుగుప్ప సర్పంచ్ రామేశ్వరరెడ్డి, కన్వీనర్ శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, వెంకటనరసయ్య, నంజుండప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.



పల్లెనిద్రలో పాల్గొన్న ఎమ్మెల్యే విశేశ్వశ్వరరెడ్డి

సమస్యలు పరిష్కరించాలని జన్మభూమిలో వినతి

వజ్రకరూరు,జనవరి6: మండలంలోని పందికుంట, జరుట్లరాంపురం గ్రామాల్లో శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మరుగుదొడ్లు, పింఛన్లు, వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలను అధికారులకు అందజేశారు. పందికుంట గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసులు నాయుడు, శ్రీరాములు, వెంకటేశులు అధికారులతో మాట్లాడుతూ గ్రామానికి శ్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలన్నారు. జరుట్లరాంపురంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఆదిలింగయ్య, ఎంపీడీఓ అజయ్‌భాస్కర్, ఏఓ మధుకర్, డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనారాయణరెడ్డి, టీడీపీ నాయకులు గుర్రం రామాంజినేయు లు, చంద్ర, ఉపేంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని ఉండబండ, కరకముక్కల గ్రామాల్లో ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం ఎంపీపీ ప్రతాప్‌నాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పేదప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రల్లో ఏర్పాటు చేసిన పౌష్ఠికాహార స్టాళ్లను పరిశీలించారు. రుణమాఫీ జరగలేదని, అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని ప్రజలు అర్జీలను అధికారులకు అందజేశారు. ఆర్డీఓ మలోల, ప్రత్యేకాధికారి బేతాళ్, ఎంపీ డీఓ షకిలాబేగం, తహసీల్దారు శంకరయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రతాప్‌నాయుడు

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

బెళుగుప్ప, జనవరి 6 : ఐదవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బెళుగుప్ప, శ్రీరంగాపురం పాఠశాలల్లో విద్యార్థులకు గ్రామస్థులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్మభూమిలో ఈ పోటీలు నిర్వహించినట్లు ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు తిప్పేస్వామి, నాగభూషణ, ఎంపీటీసీ కెంచిరాముడు, టీడీపీ నాయకులు తిప్పేస్వామి, నాగభూషణ, వన్నూర్‌సాబ్, ఉపాధ్యాయులు రాజగోపాల్, లక్ష్మన్న, అంగన్‌వాడీ కార్యకర్త సత్యవతి పాల్గొన్నారు.



శ్రీరంగాపురంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి

ఉరవకొండ, జనవరి6: స్థానిక సీవీవీ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. యూటీఎఫ్ నాయకులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, నాయకులు సంజీవ, రామప్పచౌదరి, బండయ్య, హంపయ్య, రామచంద్ర, రఘు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే జీవితంలో రాణింపు

- స్కిల్ డెవలెప్‌మెంట్ చైర్మన్ లక్ష్మీనారాయణ
- విద్యాభివృద్ధికి సీఎం ప్రత్యేక కృషి
- ఎమ్మెల్యే గోనుగుంట్ల




మాట్లాడుతున్న స్కిల్ డెవలెప్‌మెంట్ చైర్మన్ లక్ష్మీనారాయణ, విద్యార్థి లతకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరం అర్బన్, జనవరి 6: నైపుణ్యం ఉంటే జీవితంలో సులువుగా రాణించవచ్చునని స్కిల్‌డెవలెప్‌మెంట్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ విద్యార్థులకు సూచించారు. స్థానిక బలిజ కల్యాణమండపంలో శనివారం శ్రీసాయికృప జూనియర్ కళాశాల 10వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, డీవీఈఓ చంద్రశేఖర్‌రావు, రచయిత ఏటూరి యంగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే నైపుణ్యం చాలా అవసరమన్నారు. కామట్టి వారు నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. క్రమశిక్షణతోకూడిన విద్యను అభ్యసించి ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థీ చదువులో రాణించి తల్లిదండ్రుల నమ్మకం వమ్ము చేయకుండా ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎనలేని కృషిచేస్తున్నారన్నారు.

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా విద్యాభివృద్ధికి 23వేల కోట్లు కేటాయించారన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ఈ ఏడాది ఇంటర్‌లో 991 మార్కులు సాధించిన లతకు ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.20వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వజ్జల క్రిష్ణతేజ, ప్రిన్సిపాల్ సోమిరెడ్డి, డైరెక్టర్లు భగవంతరెడ్డి, శ్రీధర్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, సాయికృప విద్యాసంస్థల అధినేత సీతారామయ్య, సూర్యస్కూల్ హెచ్ఎం నరేంద్రబాబు, శ్రీసాయిడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

భరతజాతి కోరి నిర్మించుకున్న ఆలయంలో తాంత్రిక పూజలా..?

అనంతపురం టౌన్, జనవరి 6 : భరతజాతి ఎంతో భక్తితో కోరి నిర్మించుకున్న కనకదుర్గ ఆలయంలో తాంత్రిక పూజలు నిర్వహించడం దుశ్చర్య అని విశాఖపట్నం శారదామఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణార్థం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శనివారం రామ్‌నగర్‌లోని ఏపీ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమాజ సంక్షేమం కోరుకునే అర్చకులు, పురోహితులు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దీనావస్థలో ఉన్నారన్నారు. దేవాదాయశాఖ కూడా వీరిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అందుకే పురోహితులు, వేదపండితులు, అర్చకులచే విజయవాడలో త్వరలో సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. దేవతల అనుగ్రహం ఉంటేనే సమాజం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. తాంత్రిక పూజలపై ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి విచారణ కమిటీ వేసి, ఇద్దరు అర్చకులను ఏర్పాటు చేసి, పోలీసులనూ మోహరించారన్నారు. అయితే దేవాదాయశాఖ మంత్రి కూడా ఆలయంలో ఎలాంటి తాంత్రిక పూజలు జరగలేదని, కేవలం శుద్ధి మాత్రమే చేశారనడం సబబు కాదన్నారు. ఎవరైనా పాపాలు చేస్తే గంగలో మునిగి పాపం కడిగేసుకుంటారని, గంగే పాపపూరితమైతే మన పాపాలను కడిగేవారెవరు..? అని ప్రశ్నించారు. ఇదంతా రాజకీయ కుట్రగానే తాను భావిస్తున్నానని, తాంత్రిక పూజలు చేసినవారిని తప్పించేందుకే పలువురు అధికారులు, పాలకులు కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. దేవాలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. జగద్గురు శంకరాచార్యులు భారత పర్యటన చేస్తూ రజోగుణం, తమోగుణాలను తొలగించి, శుద్ధతత్వం, సాత్వికగుణం కలిగిన అమ్మవారి ప్రతిమను ఇంద్రకీలాద్రిపై ప్రతిష్ఠించి, సమాజానికి అంకితం చేశారన్నారు. ఇలాంటి ఆలయంలో ఇప్పుడు ఎవరు తాంత్రిక పూజలు చేశారో... ఎందుకు చేశారో తెలియదు కానీ... సీసీ కెమెరాల ద్వారా ఆ విషయం బహిర్గతమవుతున్నా... అధికారులు, పాలకులు ఖండించడం బాధాకరమన్నారు. వెంటనే ఆలయంలో శుద్ధి చేసి, ప్రజలపై క్షుద్రపూజల ప్రభావం పడకుండా అమ్మవారికి ప్రత్యేక పూజలు, శాంతి హోమాలు నిర్వహించాలని కోరారు. అలాగే నిజాయితీగల అధికారులతో కూడిన కమిటీ వేసి, విచారణ జరిపించాలన్నారు. సమావేశంలో జ్వాలాపురం శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

బుక్కపట్నం చెరువు నింపి చరిత్రలో సీఎం నిలిచిపోయారు : చీఫ్‌విప్

కొత్తచెరువు, జనవరి 6: హామీ మేరకు సీఎం చంద్రబాబునాయుడు కృష్ణాజలాలతో బుక్కపట్నం చెరువును నింపి చరిత్రలో నిలిచిపోయారని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తచెరువమ్మ గుడి వద్ద కలెక్టర్ వీరపాండ్యన్, ఎంపీపీ వాణిశ్రీనివాస్, జడ్పీటీసీ మహాలక్ష్మి, జేసీ2 ఖాజామొహిద్దిన్, ఇరిగేషన్ ఎస్ఈ రామకృష్ణారెడ్డితో కలిసి శనివారం ఆయన గంగపూజలు చేసి జలహారతి ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాంతవాసులు నీటి సమస్యతో తీవ్రఇబ్బందులు పడ్డారని, చెరువులో నీరు లేక ఆయకట్టు భూములన్నీ బీడువారాయన్నారు. దీంతో రైతన్నల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయన్నారు. గతంలో బుక్కపట్నంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి విచ్చేసిన సీఎం చంద్రబాబు బుక్కపట్నం చెరువును కృష్ణాజలాలతో నింపుతానని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకుని చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రస్తుతం బుక్కపట్నం చెరువు నీటితో కళకళలాడుతోందన్నారు.



జలహారతి ఇస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్, కలెక్టర్

11న సీఎం పర్యటన ఖరారు..ముమ్మరంగా ఏర్పాట్లు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ఖరారయిందని, ఈనెల 11న బుక్కపట్నం చెరువుకు ఆయన జలహారతి ఇవ్వనున్నారని చీఫ్‌పల్లె పల్లె రఘునాథరెడ్డి, కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. 11వ తేదీ ఉదయం సత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారని, పుట్టపర్తిలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఆ తరువాత 11 గంటలకు కొత్తచెరువులోని కొత్తచెరువమ్మ గుడి వద్ద బుక్కపట్నం చెరువుకట్టకు చేరుకుంటారన్నారు. అనంతరం తెప్పోత్సవంలో పాల్గొని చెరువులో గంగపూజలు చేసిన అనంతరం జలహారతి ఇస్తారన్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్టు వారు తెలిపారు. చెరువు నిండడం వల్ల లక్షలాది మంది దాహార్తి తీర్చడమే కాక 4 వేల ఎకరాలకు పైగా సాగులోకి వస్తుందన్నారు. బుక్కపట్నం చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ2 ఖాజామొహిద్దిన్, ఎస్ఈ రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ దామోదరనాయుడు, ఎంపీపీ వాణిశ్రీనివాస్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: మరణశాసనం
గౌరీ	: జిమాంజి
గాయత్రి	: అమేజాన్
గౌతమి	: మళ్లీరావా
త్రివేణి	: టైగర్ జిందా హై
తరంగిణి	: ఒక్కక్షణం
తేజస్విణి	: సారథి
శాంతి	: హలో
సుధ	: 2 కంట్రీస్
స్వప్న	: సర్వాసిక్ రామ్
ఎస్వీ సినిమ్యాక్స్	: ఎంసీఏ
నీలిమా	: రాజా ది గ్రేట్

సీఎంతో సాన్నిహిత్యమే 'దుర్గం' అభివృద్ధికి పెట్టుబడి : కాలవ

రాయదుర్గంటౌన్, జనవరి 6 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తనకున్న సాన్నిహిత్యమే రాయదుర్గం ప్రాంత అభివృద్ధికి పెట్టుబడిగా మారిందని సమాచారపౌరసంబంధాలు, గ్రామీణగృహనిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని 15, 18 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమం ఆయా వార్డు కౌన్సిలర్లు మల్లమ్మ, ఉమ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ రూ. 20 కోట్లతో రహదారులు, మురుగు కాలువలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ. 3 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. రూ. 2 కోట్లతో పుట్టప్ప తోట వద్ద కాలువ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ. 45 కోట్లతో అనంతపురం రహదారి మీదుగా బళ్లారి రోడ్డుకు ఆఫ్ రింగ్ రోడ్డు నిర్మించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే భూసేకరణ చేపట్టేందుకు ప్రభుత్వం రూ. 7 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.10 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రూ. 4.50 కోట్లతో మురుగు కాలువలు, పైపులైన్ నిర్మించనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

కాపు భవన నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. రూ.70 లక్షలతో ముస్లిం షాదీఖానా నిర్మించనున్నట్లు తెలిపారు. రూ. 500 కోట్లతో జాతీయ రహదారి నిర్మాణం పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటివరకు రాయదుర్గం పట్టణానికి 3700 గృహాలు మంజూరు చేయించినట్లు తెలిపారు. మరో రెండు మూడేళ్లలో రాయదుర్గం అందమైన సుందర పట్టణంగా రూపుదిద్దుకుంటుందన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముదిగల్లు జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటోక్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒకదాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

		9	
	7	2	
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ

అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు


దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం

నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



విద్యార్థులు అదనపు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

» ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

» జేఎన్‌టీయూలోని 14 సీమెన్స్ ల్యాబ్‌ల పరిశీలన



సీమెన్స్ ల్యాబ్‌లను పరిశీలిస్తున్న డైరెక్టర్ లక్ష్మీ నారాయణ

ఎస్కేయూ, జనవరి 6 : విద్యార్థులందరూ అదనపు నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే పోటీ ప్రపంచంలో నెగ్గుకురాగలుగుతారని ఏపీస్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల మెకానిక్ ఇంజనీరింగ్ విభాగంలోని సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుతో పాటు స్కిల్స్‌పై అవగాహన, నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. జిల్లాకు సీమెన్స్ సెంటర్ వరమని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థిలో నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకూ 49 బ్యాచ్‌లలో 1750 మంది విద్యార్థులు శిక్షణ తీసుకోవడం సంతోషం కలిగిస్తోందన్నారు. పరిశ్రమలతో యూనివర్సిటీ ఒప్పందాలు చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థీ స్కిల్స్ పెంపొందించుకుని భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనేదే ప్రభుత్వ సంకల్పమన్నారు. అనంతరం 14 సీమెన్స్ ల్యాబ్‌లను పరిశీలించి శిక్షణ తీరు, విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సా యంత్రం పరిపాలన భవనంలోని వైస్‌చాన్సలర్ చాంబర్‌లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య శ్రీనివాసకుమార్, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఆచార్య సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల విభజనకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

చిలమత్తూరు, జనవరి 6 : రేషన్‌కార్డుల విభజనకు ఈనెల 25నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ మారుతిప్రసాద్ పేర్కొన్నారు. రేషన్‌కార్డుల విభజన కోరుతూ ప్రజలు జన్మ భూమి - మా ఊరు గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధానపర నిర్ణయంగా జన్మభూమి గ్రామసభల్లో సమర్పించినటు వంటి దరఖాస్తులను పక్కనపెడతామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి అధికారులతో సహకరించాలని కోరారు.

మడకశిర

నేడు లేపాక్షిలో 5కే రన్

లేపాక్షి, జనవరి 6 : మండలకేంద్రంలో ఆదివారం ఉదయం 5కే రన్ ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ జయప్ప తెలిపారు. నంది విగ్రహం వద్ద నుంచి హిందూపురం ప్రధాన రహదారిగుండా 5కి.మి. మేర పరుగు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలో విద్యార్థులు ప్రభుత్వశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

హిందూపురం టౌన్, జనవరి 6 : కోడిపందెం ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు టూటౌన్ సీఐ తమీమ్‌అహ్మద్ పేర్కొన్నారు. పట్టణంలోని సూరప్పకుంటలో శుక్రవారం సాయంత్రం కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ చాంద్ బాషా, సిబ్బంది కలిసి వెళ్లి కోడిపందం ఆడుతున్న శేఖర్, మురళి, ఖాజాలను అరెస్ట్‌చేసి, కోడిపుంజును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3 వేలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బ్రహ్మానందరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి విద్యార్థికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మనోహర్

హిందూపురం అర్బన్, జనవరి 6: పట్టణ పరిధిలోని మోతుకపల్లి బ్రిడ్జ్‌వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. పరిగి మండలం శాశనకోటకు చెందిన మనోహర్ శుక్రవారం రాత్రి హిందూపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో వెళుతూ అడ్డువచ్చిన పందిని ఢీకొని కిందపడ్డాడు. ఈ ఘటనలో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు అతడిని ఆటోలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం రెఫర్ చేశారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నారు. అయితే మనోహర్ స్థానిక బాలయేసు కళాశాలలో ఇంటర్ చదువుతున్నట్లు సమాచారం.

ఇద్దరు ఎఫ్‌పీ షాపు డీలర్ల మార్పు

చిలమత్తూరు, జనవరి 6 : నిత్యవసర సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో మండలంలోని వీరాపురం, హుస్సేన్‌పురం, డీలర్లను రెవెన్యూఅధికారులు మార్పు చేశారు. కొత్తవారికి బాధ్యతలు అప్పగించారు. వీరాపురంలో రఘునాథ్‌రెడ్డికి, హుస్సేన్‌పురంలో వడ్డి వెంకటరమణప్పకు అప్పగించారు. త్వరలో మరికొన్ని డీలర్ల మార్పుకు రంగం సిద్ధమైందన్నారు.



కొత్తకార్డులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్, టీడీపీ నాయకులు



లేపాక్షి మండలం మానెంపల్లిలో రంగనాయకులు తదితరులు



కగ్గల్లులో మాట్లాడుతున్న తహసీల్దార్ విశ్వనాథ్

అర్హులందరికి సంక్షేమ ఫలాలు

» 'జన్మభూమిలో'

మున్సిపల్ చైర్‌పర్సన్

హిందూపురం టౌన్, జనవరి 6 : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందివ్వడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, టీడీపీ నాయకుడు అంబికా లక్ష్మీనారాయణలు అన్నారు. శనివారం పట్టణంలోని 5, 12, 24, 32 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు విస్తరింపజేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషి చేస్తున్నారన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి రూ.194కోట్ల నిధులతో ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా పట్టణ దాహార్తి తీర్చేందుకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. 38 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడం కోసం రూ.66కోట్ల నిధులు మంజూరైన విషయం గుర్తుచేశారు. వీటితోపాటు పట్టణంలోని పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్తరేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అర్హులైన వారుంటే పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ జేపీకేరాము, నాయకులు నాగరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురం మండలంలో...

ఐదో విడత జన్మభూమిలో భాగంగా శనివారం పూలకుంట, కగ్గల్లు పంచాయతీ కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి జీబీ విశ్వనాథ్, ఎంపీపీ సుభద్రమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, తహసీల్దార్ విశ్వనాథ్, సర్పంచ్‌లు హనుమంతరాయుడు, హనుమంతు, మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఆదిరెడ్డి, నాయకులు నాగన్న, మంజు, కృష్ణారెడ్డి, నారాయణప్ప, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వివరించారు.

లేపాక్షిలో...

అర్హులందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మానెంపల్లిలో ఎంపీపీ హనోక్ ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేస్తోందన్నారు. అంతేకాకుండా ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లను అందజేస్తున్నామన్నారు. ఎంపీపీ హనోక్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. సమస్యలపై అర్జీలు ఇవ్వాలని సూచించారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్, వైద్యాధికారి శ్రీదేవి, ఎంఈఓ నాగరాజు నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, వ్యవసాయాధికారులు, సర్పంచ్ నారాయణప్ప, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.

పరిగిలో...

రాష్ట్రాన్ని నవ్యాంధ్ర దిశగా తీసుకుపోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్ర ప్రజలందరం తోడుగా ఉందామని జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శనివారం హొన్నంపల్లి పంచాయతీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ పాల్గొన్నారు. సర్పంచ్ మైలారప్ప కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సామూహిక సీమంతాలు, వైద్య ఆరోగ్య సేవలు, చంద్ర న్న కానుకలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నాగరంగయ్య, ఎంపీడీఓ బాలమునయ్య, తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అంజనమ్మ, ఏడీ రవి, ఎంఈఓ లక్ష్మీదేవి, ఏఈలు గోవిందరెడ్డి, నాగరత్న, వేణుగోపాల్, దివ్య, ఏఓ చైతన్య, ఆర్ఐలు సుబ్బరావు, హారతి, ఐసీడీఎస్ విజయలక్ష్మి, డాక్టర్లు ఆదిశేషు, శ్రీకాంతి, అనురాధ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికైన ధనాపురం జడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థి గుల్జార్‌బానును అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. సర్పంచ్ రూ.500పారితోషికం అంద జేశారు.

చిలమత్తూరులో...

పేద ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఎంపీపీ నౌజియాబాను, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సోమఘట్ట గ్రామంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సప్ప అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్ఠికాహార ప్రదర్శన, సామూహిక సీమంతాలు ఏర్పాటు చేశారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీప వీరయ్య, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ, ప్రత్యేక అధికారులు విశ్వనాథ్, శుభదాస్, తహసీల్దార్ మారుతిప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమణ, ఎంఈఓ సురేష్‌బాబు, టీడీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సార్‌అహ్మద్, టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షులు శివప్ప, నాయకులు నందీశ్, పాపన్న, సర్పంచ్ బాలాజీ, లక్ష్మీనారాయణయాదవ్, గౌరీశంకర్, అశ్వత్థప్ప, మన్సూర్‌అహ్మద్, సోమఘట్ట ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్ పాల్గొన్నారు.



హొన్నంపల్లిలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



హొన్నంపల్లి జన్మభూమి సభలో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం



సోమఘట్టలో గర్భిణులకు చీర, సారె పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజా వ్యతిరేక పాలన సాగుతోంది : జగదీష్

హిందూపురం టౌన్, జనవరి 6 : కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పాలన సాగిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీశ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నుంచి సీపీఐ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంది రాపార్క్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దనోట్లరద్దు, జీఎస్‌టీ సామాన్యుల నడ్డివిరుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలోతొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జాఫర్, స్థానిక నాయకులు దాదాపీర్, సురేష్‌బాబు, శ్రీనివాసరెడ్డి, శివప్ప, గోవిందరెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత విజ్ఞాన పోటీలకు ధనాపురం విద్యార్థులు

హిందూపురం అర్బన్, జనవరి 6: దక్షిణభారత స్థాయి విజ్ఞాన ప్రదర్శనలకు పరిగి మండలం ధనాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నీటితో నడిచే యంత్రం నమూనా ప్రదర్శనను రాష్ట్రస్థాయిలో ప్రదర్శించి ప్రతిభ కనబరచడంతో దక్షిణ భారత విజ్ఞాన సదస్సుకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులు రాష్ట్ర రాజధానిలో పురపాలకశాఖ మంత్రి నారాయణ ద్వారా అవార్డులు అందుకున్నారు. గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తార న్నారు. ప్రతిభా విద్యార్థులు శిరీష, గుల్జార్‌బా నును, తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయురాలు రాధమ్మను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

వైద్యం చేయించుకున్న మహిళ పరిస్థితి విషమం

కదిరి టౌన్, జనవరి 6: కదిరి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యానికి వచ్చిన ఓ మహిళ పరిస్థితి విషమంగా మారింది. బంధువులు తెలిపిన మేరకు... గాండ్లపెంటకు చెందిన జానకి అనే మహిళ శనివారం రాత్రి కదిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చింది. వైద్యాధికారిణి ఆ మహిళను అడ్మిట్ చేయించి ఆపరేషన్ చేసింది. అది రివర్స్ అవడంతో ఆమె పరిస్థితి చాలా విషమంగా మారింది. దీంతో బంధువులు, కుటుంబీకులు వాగ్వాదానికి దిగారు. దీంతో ఆ వైద్యాదికారిణి ప్రత్యేక వాహనంలో బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకెళ్ళినట్లు సమాచారం.

సంక్షిప్తం

శ్రీవారిని దర్శించుకున్న కలెక్టర్ సతీమణి



శ్రీవారిని దర్శించుకుంటున్న కలెక్టర్ సతీమణి అండల్

కదిరిటౌన్ , జనవరి 6 : శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసిహస్వామివారిని కలెక్టర్ వీరపాండ్యన్ సతీమణి అండల్ శనివారం దర్శించుకున్నారు. ఆమె ఆలయం వద్దకు రాగానే ఆలయ కమిటీ ఛైర్మన్ పచ్చిపులుసు నరేంద్ర బాబు, ఈఓ వెంకటేశ్వరరెడ్డి, అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమెకు ఆలయ కమిటీ ఛైర్మెన్, ఈఓ, అర్చకులు శ్రీవారి చిత్రపటాలు, తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి , ఆలయ విశిష్టతను వివరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వరూపానందేంద్ర సరస్వతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కడపల మోహన్‌రెడ్డి తదితరులు

కదిరిటౌన్ , జనవరి 6 : కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం నుంచి ఈ నెల 10 వ తేదీ వరకు రెండు రోజుల పాటు జరిగే విశాఖ శారదా పీఠాధి పతులు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కడపలమోహన్‌రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ శ్రీహరి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కడపల మోహన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాయలసీమ యాత్రలో భాగంగా స్వరూపానందేంద్ర సరస్వతి కదిరికి వస్తున్నారని తెలియజేశారు. భక్తాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్‌రెడ్డి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో రోడ్లు వేయాలి

గాండ్లపెంట , జనవరి 6 : మండలంలోని సామచేనుబైలు గ్రామంలో కొన్నేళ్ళ నుంచి రోడ్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా వద్ద వాపోయారు. రాత్రి వేళల్లో పురుగులు, తేళ్లతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కావున తమకు రోడ్డు వేయాలని మల్లమీదపల్లి జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

వయో భేదం లేకుండా సంక్షేమ ఫలాలు

» ఉద్యమ స్ఫూర్తితో జన్మభూమి

నిర్వహణ : కందికుంట



కుమ్మరవాండ్లపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రాసద్

కదిరిరూరల్, జనవరి 6 : ఒక వ్యక్తి పిండస్థ దశ నుంచి వృద్ధాప్యం వరకు అందరి సంక్షేమాన్ని నెత్తిన ఎత్తుకుని పని చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వానిదేనని టీడీపీ కదిరి నియోజవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకట ప్రసాద్ ఉద్ఘాటించారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సర్పంచ్ బాలినేని లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభలో కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఛైర్మన్, కందికుంట సతీమణి కందికుంట యశోదాదేవి, ఎంపీపీ పోగునూరి లలితమ్మ, తహసీల్దార్ పీవీ రమణ, ఎంపీడీఓ మీసాల ఆదినారాయణ, ప్రత్యేకాధికారి ఆనంద్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామక్రిష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శారద, రమణమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండుకళ్లుగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతి నిరుపేద ప్రభుత్వ పథకాల వల్ల లబ్ధి పొందేలా జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఒక వ్యక్తి పిండస్థ దశనుంచే ప్రభుత్వ పథకాల వల్ల లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనందంగా చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే చంద్రన్న కానుకలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80శాతం గ్రామాల్లో సిమెంటు రోడ్లు వేశారని, పంచాయతీరాజ్‌శాఖా మంత్రి నారా లోకేష్ చొరవతోగ్రామీణ రోడ్ల నిర్వహణ బాధ్యతను కాంట్రాక్టర్లపైనే మోపడంతో పాటు చిన్న చిన్న గ్రామాల్లో సైతం భూగర్భ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తలుపుల మండలంలోని బురుజుపల్లికి చెందిన రైతు లగిడి జయచంద్రకు రైతు రథం కింద మంజూరైన ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి ప్రారంభించారు. చంద్రన్న కానుక, చంద్రన్న బీమా స్కాలర్‌షిప్పులు, రేషన్‌కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా స్థానిక మార్కెట్‌యార్డు ప్రాంగణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కందికుంట ప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి పరిశీలించారు. అంతకు ముందు డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ రాయితీ చెక్కులను ఆమె పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే సమాచారం

ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష నియోజకవర్గ ప్రజలకు ఆదివారం అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

సంగం - హలో, **రాధిక** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **వేమల** - 2 కంట్రీస్, **మౌనిక** - ఒక్కక్షణం

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	6	బీరకాయ	30
పచ్చిమిర్చి	22	బీన్స్	70
వంకాయ	20	కాకర	40
మునగ	40	చౌలేకాయలు	40
ఉల్లిపాయలు	50	కోసుగడ్డ	30
ఉర్లగడ్డ	22	బీట్‌రూట్	42
బెండ	30	క్యారెట్	65

అరుపులు, కేకలతో దద్దరిల్లిన జన్మభూమి



జన్మభూమిని అడ్డుకుంటున్న రైతు సంఘం నాయకులు , సర్దిచెబుతున్న ఎస్ఐ

తనకల్లు , జనవరి 6 : మండల పరిధిలోని దిగువతొట్లిపల్లిలో శనివారం జన్మ భూమి కార్యక్రమం అరుపులు, కేకలతో దద్దరిల్లిపోయింది. హంద్రీనీవా కాలువ కాంట్రాక్టర్ వల్ల తాము వ్యవసాయ పొలాలను సాగు చేసుకోలేకపోతున్నామంటూ పలువురు రైతులు అధికారులపై ధ్వజమెత్తారు. ఇప్పటికే వరిపగిర్లు ముదిరిపోయాయన్నారు. నష్టపరిహారం చెల్లించాలన్నారు. మరో వైపు నల్లగుట్లపల్లి వద్ద జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన మహిళలు రైతు సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. తాము ఇళ్లు కోల్పోయి నివాస స్థలాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామన్నారు. స్పందించిన తహసీల్దార్ లక్ష్మేనాయక్ జాతీ య రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయినట్లు సంబంధిత డీఈ రాతపూర్వకంగా తెలియజేస్తే వారందరికి పట్టాలు ఇస్తామన్నారు. ఓ దశలో ఎస్ఐ శ్రీనివాసులు కలుగచేసుకుని సర్ది చెప్పారు. తవళం వీఆర్ఓ పాపారాయుడు జన్మభూమి అర్జీ దారులకు రసీదులు ఇవ్వడానికి కనీసం రికార్డులు లేకుండా హాజరు కావడంపై తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అర్హులకు పింఛన్లు రావడం లేదని, తమ గ్రామాలకు మంచినీరు రావడం లేదని ఏకరువు పెట్టారు. తమకు తుఫాన్ సమయంలో ఇళ్లు నష్టపోయిన వారికి నష్టపరిహారం ప్రభుత్వం మంజూరు చేసినా, అధికారులు ఇవ్వడం లేదన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కొండలరావు, డాక్టర్ రియాజుద్దీన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన వేరుశనగ కొనుగోళ్లు

» పడిగాపులు కాస్తున్న అన్నదాతలు



మూత పడిన వేరుశనగ కొనుగోలు కేంద్రం



వేరుశనగ బస్తాలపై కునుకు తీస్తున్న అన్నదాతలు

కదిరిరూరల్, జనవరి 6 : కదిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్, డీసీ ఎంఎస్‌లు సంయుక్తంగా చేపట్టిన వేరుశనగ కొనుగోళ్ల శనివారం నుంచి ఆగిపోయాయి. ఇప్పటికే కొనుగోలు చేసిన వేరుశనగ కాయలతో మార్కెట్ యార్డులోని గోదాములు నిండిపోయాయని, అవి ఖాళీ అయిన తరువాతే కొనుగోలు చేస్తామని అధికారులు ప్రకటించారు. అయితే వివిధ గ్రామాల నుంచి నాలుగురోజుల క్రితమే వేరుశనగను తీసుకొచ్చిన రైతులు పంటను వెనక్కు తీసుకెళ్లలేక, ఇక్కడ తక్కువ ధరకు అమ్ముకోలేక నరకయాతన పడుతున్నారు. తిండి, మంచినీరు కరువు కాగా రాత్రిపూట దోమకాటుకు గురవుతూ వేరుశనగ బస్తాలపైనే కునుకు తీస్తున్నారు.

డీసీఎంఎస్ అధికారిని నిలదీసిన రైతులు

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను తీసుకొచ్చి నాలుగు రోజులైనా కొనుగోలు చేయకపోగా... ముడుపులు ఇచ్చిన వారి కాయలు ఆలస్యంగా తెచ్చినా కొంటున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. తమకు మాత్రం రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప కొనుగోలు చేయడం లేదని, ఎపుడు కొంటారో స్పష్టంగా చెప్పాలని డీసీఎంఎస్ మార్కెటింగ్ అధికారి బాషాను ఆదివారం నిలదీశారు. అయితే మారెటింగ్ అధికారి రైతుల పట్ల ప్రవర్తించిన తీరు వివాదాస్పదంగా మారింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కదిరి, ముదిగుబ్బ మండలాలకు చెందిన పలువురు రైతులు వందలాది బస్తాల వేరుశనగను మార్కెట్‌యార్డుకు తరలించారు. 15రోజుల క్రితమే టోకెన్ తీసుకున్నా వారి కాయలు మాత్రం కొనుగోలు చేయలేదు. గత మూడు రోజులుగా సిఫార్సులతో వచ్చిన వారు కొందరు, ముడుపులు ఇచ్చి మరి కొందరు వేరుశనగను విక్రయించినట్లు రైతులు ఆరోపించారు. శనివారం మధ్యాహ్నం వరకు కొనుగోలు కేంద్రం తెరవలేదు. ఈ దశలో సగం లోడుతో వచ్చిన లారీ నుంచి వేరుశనగ బస్తాలను దింపి గోదాములోకి చేర్చడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు. అయితే అక్కడ ఉన్న కొందరు ప్రైవేటు వ్యక్తులు రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించగా రైతులు కూడా అదేరీతిలో సమాధానమిచ్చారు. డీసీఎంఎస్ అధికారులు కాకుండా ప్రైవేటు వ్యక్తుల వద్ద గోదాము తాళాలు ఎలా వచ్చాయని ప్రశ్నించడంతో వారు మార్కెటింగ్ ఆఫీసర్ బాషకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న బాష మాట్లాడుతూ జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకే కొనుగోళ్లు ఆపేశామని సమాధానమిచ్చారు. తిరిగి ఎపుడు కొనుగోలు చేస్తారని రైతులు ప్రశ్నించగా తనకు తెలియదని, ఎపుడు ఆదేశిస్తే అపుడు కొంటానన్నారు. అలాగే తనకు రైతు, వ్యాపారి అన్న విషయం అవసరం లేదని పట్టాదారుపాసుపుస్తకం, తహసీల్దార్ సర్టిఫికెట్ తీసుకువస్తే ఎవరి కాయలైనా కొంటా' అని సమాధానమిచ్చారు. తనకు ఎదురు చెబితే పనులు జరగవని, తాను చెప్పినట్లు వింటేనే కాయలు కొంటానని హెచ్చరికలు జారీ చేశారు.

కొనుగోలు కేంద్రం వద్ద ప్రైవేటు వ్యక్తుల రుబాబు

వేరుశనగ కొనుగోలు కేంద్రం వద్ద ప్రైవేటు వ్యక్తులు హల్‌చల్ చేస్తున్నారని ఏమైనా ప్రశ్నించినా తమ పై దౌర్జన్యానికి దిగుతున్నారని రైతులు వాపోతున్నారు. శనివారం మార్కెటింగ్ అధికారులు ఎవరూ రాకపోయినా ఇద్దరు యువకులు వచ్చి తాము డీసీఎంఎస్ సిబ్బందిని అని చెప్పి గోడౌన్ తాళాలు తీయడానికి ప్రయత్నించారన్నారు. అయితే ఆ యువకులు ఇద్దరు ప్రైవేటు మండీల వద్ద పనిచేస్తున్నట్లు తెలిసింది. ప్రైవేటు మండీల సిబ్బందికి డీసీఎంఎస్ అధికారులకు మధ్య సంబంధం ఏమిటో వారికే తెలియాలి.



మార్కెటింగ్ అధికారితో వాగ్వాదానికి దిగిన అన్నదాతలు

కిక్కిరిసిన శ్రీవారి ఆలయం

కదిరిటౌన్ , జనవరి 6 : పట్టణంలోని శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసి పోయింది. వారికి అర్చకులు ప్రత్యేక అలంకరణ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కర్ణాటక, చిత్తూరు, కదిరి పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చి క్యూలైన్‌లలో వేచి ఉండి శ్రీవారు, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఈఓ వెంకటేశ్వరరెడ్డి, పాలక వర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, నాగరాజు, హనుమంతు, ఆలయ సిబ్బంది , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చారిత్రాత్మక కార్యక్రమం జన్మభూమి : ఎమ్మెల్యే


కదిరిలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కదిరిఅర్బన్ , జనవరి 6 : ప్రజల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మైనుద్దీన్ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగా మంజూరైన పింఛన్‌లు , చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా బాండ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు పరిష్కరించే జన్మభూమి రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతోందన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ దీనిపై చర్చించుకుంటున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వారి కళ్లలో ఆనందాన్ని నింపుతున్నాయన్నారు. రైతు రుణమాఫీ ప్రకటించినప్పుడు సాధ్యం కాదన్న పార్టీలు ఇప్పుడు తాము కూడా రైతు రుణమాఫీని చేస్తామని ప్రకటిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామమోహన్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దేవానంద్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, టీపీఓ విజయభాస్కర్, టీడీపీ నాయకులు ఎస్ఎండీ ఇస్మాయిల్, అరవింద్‌బాబు, గవ్వల శ్రీనివాసులు, ఆల్ఫా ముస్తఫా, కూనక పుల్లయ్య, గుత్తా గోపాల్‌నాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంటలో..

పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గత ప్రభుత్వాల హయాంలో నాయకులు స్వాహా చేశారని, టీడీపీ ప్రభుత్వంలో అర్హులకు ఎంతో న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. మండలంలోని మేకల చెరువులో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని శనివారం సర్పంచు తిరుపాలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పక్షాలు సాధ్యం కాదన్నా... ఎలాగైనా రైతుకు లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యంతో... ముఖ్యమంత్రి ఐదు విడతలుగా రూ. 1.50 లక్షల రుణమాఫీని చేశారన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్‌లు, ఎన్టీఆర్ గృహ కల్ప పత్రాలను పంపిణీ చేశారు. గౌడచెరువువారిపల్లికి రహదారి సౌకర్యం కల్పించాలని, ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్రారంభించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మహేశ్వరమ్మ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంజనప్పనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పోల్‌రెడ్డి, సర్పంచు తిరుపాలమ్మ, ఎద్దుల శ్రీనివాసులు, హనుమంత్‌రెడ్డి, మాజీ సర్పంచు రాజారెడ్డి, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, ప్రత్యేకాధికారి లక్ష్మీనరసయ్య, డీటీ క్రిష్ణప్రసాద్, ఈఓఆర్డీ కమలాబాయి, డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటరమణానాయక్, వెంకటనారాయణ, సూపర్‌వైజర్ నాగమణిలు పాల్గొన్నారు.

గాండ్లపెంటలో..

పేదల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ... చిరకాలం ప్రజలకు గుర్తుండి పోయేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. మండలంలోని మల్లమీదపల్లిలో శనివారం సర్పంచు నాగరత్నమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వన్నూరుస్వామి, ఎంపీడీఓ శ్రీరాములు, తహసీల్దార్ శ్రీనివాసులు, గౌరీశంకర్, షాదాబ్, ఆనందయ్య, హారుణ్‌రషీద్, నాయకులు దేవానంద్, ఆల్ఫాముస్తఫా, హరినాథ్‌రెడ్డి, అత్తార్ అల్లాబకష్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

తిమ్మమ్మమర్రిమాను మరింత అభివృద్ధి చెందాల్సి ఉంది : సీసీఓ


తిమ్మమ్మమర్రిమాను వద్ద నర్సరీల గురించి ఆరాతీస్తున్న సీసీఓ భరత్‌కుమార్

నంబులపూలకుంట , జనవరి 6 : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమమ్మ మర్రిమానును మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని సీసీఓ భరత్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని గూటిబైలు గ్రామంలో వెలసిన తిమ్మమ్మమర్రిమానును శనివారం ఆయన సందర్శించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. ఆ ప్రాంతంలోని తిమ్మమాంబ ఘాట్, శివప్రాజెక్టును సందర్శించారు. మర్రి ఊడలు భూమిలోకి సులువుగా వెళ్లినట్లు అయితే మర్రిమాను మరింత అభివృద్ధి చెందుతుం దని తెలిపారు. మర్రిచెట్టు విస్తీర్ణం పెరిగే కొద్దీ ఆ ప్రాంత భూమిని రైతులు ఆలయానికి లిఖిత పూర్వకంగా ఇచ్చారని తెలిపారు. మర్రిమాను జీవిత వృత్తాంతాన్ని తిమ్మమాంబ, బాలవీరయ్యల జీవిత చరిత్రలను గైడు అనీల్‌కుమార్ వివరించా రు. ఎఫ్ఎస్ఓ షామీర్‌బాష, ఎఫ్‌సీఓ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆదుకున్న ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు


చిన్నారితో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు

నల్లచెరువు , జనవరి 6 : మండల కేంద్రానికి చెందిన చిన్నారి కీర్తన వేమన ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నది. ఉన్నట్లుండి కీర్తన రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. దీంతో నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైంది. నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తనకు ఐఆర్‌టీ ఉపాధ్యాయులు కే నరసింహులు, వినయ్‌లు చొరవ తీసుకుని తిరుపతి బర్డ్స్ హాస్పెటల్‌లో అడ్మిట్ చేసి రెండు కాళ్లకు శస్త్ర చికిత్సలు చేయించారు. అంతే కాకుండా బర్డ్స్ యాజమాన్యం కీర్తన బాగోగుల కోసం రూ. 30 వేలు ఆర్థిక సాయం అందించారు. చికిత్సల అనంతరం నల్లచెరువు గ్రామానికి తీసుకువచ్చారు. చొరవ తీసుకున్న ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులకు కీర్తన కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

తలుపుల , జనవరి 6 : తలుపుల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం మండల స్థాయి జన్మభూమి - మాఊరు క్రీడా పోటీలను హెచ్ఎం సురేష్‌బాబు ఆధ్వర్యంలో క్రీడలను ప్రారంభించారు. గుండువారిపల్లి, ఓబుళరెడ్డిపల్లి, ఉబ్బరవాండ్లపల్లి, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీలో విన్నర్‌గా తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, రన్నర్‌గా ఉబ్బరవాండ్ల పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. స్కిప్పింగ్‌లో ప్రథమ బహుమతిగా తలుపుల, ద్వితీయ బహుమతిగా గుండువారిపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులు... తొక్కుడు బిళ్లలో ప్రథమ బహుమతి ఉబ్బరవాండ్లపల్లి, ద్వితీయ బహుమతిగా తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. వీరికి ఈ నెల 11న జన్మభూమిలో బహుమతులు అందజేస్తామన్నారు.

కాపు రుణాలు మంజూరు చేయండి

నంబులపూలకుంట , జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం కాపులకు మంజూరు చేసిన రుణాలు నేటికి తీవ్ర ఆర్థికి ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే అతార్ చాంద్‌బాషకు విన్నవించారు. మండలంలోని మేకలచెరువు గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్య క్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ మేకల చెరువు పంచాయతీ పరిధిలో అధికంగా కాపులు ఉన్నారని, సబ్సిడి రుణాలు అందించాలని కాపు నాయకులు డిమాండ్ చేశారు.

హత్యాయత్నానికి పాల్పడిన ఆరుగురి అరెస్టు

విలేకరుల సమావేశంలో సీఐ


విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ గోరంట్ల మాధవ్

కదిరిటౌన్ , జనవరి 6 : కదిరి పట్టణం గంగరాజు అనే వ్యక్తిపై హత్యాప్రయత్నానికి పాల్పడిన ఆరుగురు ముద్దాయిలను సున్నపుగుట్ట తండా సమీపంలో మున్సిపల్ వాటర్ ట్యాంక్ సమీపంలో అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ గోరంట్ల మాధవ్ తెలిపారు. శనివారం స్థానిక సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లికి చెందిన జరిపిటి రవీంద్ర, కదిరిటౌన్ జామియా మసీదు వీధికి చెందిన మౌలా, ఫారుక్ షంషీర్, బిలాల్‌నగర్‌కు చెందిన షాఉద్దీన్, ఎస్‌బాబ్‌జాన్‌లు మూర్తిపల్లికి చెందిన వెంకటరమణను హతమార్చడానికి అతడి బంధువు రాంబాబుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కుట్రను అమలు చేయడానికి తుమ్మలరోడ్డులోని మున్సిపాల్టీ వాటర్‌ట్యాంక్ సమీపంలో ముళ్లకంప చెట్లలో కొడవళ్లు దాచి ఉంచి, హతమార్చాలని ప్రయత్నించారు. డీఎస్పీ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు తాము కాపుకాసి ఆకుట్రను భగ్నం చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద ఉన్న మారణాయుధాలను స్వాదీనం చేసుకుని, కోర్టు ఎదుట హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. నిందితులు అంతా గతంలో పలు నేరాలకు పాల్పడి పోలీసు రికార్డులలో ఉన్నారని ఇటీవలే అరెస్టు అయిన వీరు జైలులోనే ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని బెయిల్‌పై విడుదలైన వెం టనే ఈ కుట్రకు తెరలేపగా, తాము అడ్డుకున్నామన్నారు. సమావేశంలో ఎస్ఐలు హేమంత్ కుమార్, గోపాలుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీరు, గృహాల కోసం అధికారుల నిలదీత

తలుపుల , జనవరి 6 : రెండు సంవత్సరాల నుంచి నూతన కాలువ దళితవాడ, ఎగువ మాదిగపల్లిలో తాగునీరు, గృహాల కోసం ఇబ్బందులు పడుతున్నామని దళితులు జన్మభూమి కార్యక్రమంలో అధికారులను నిలదీశారు. శనివారం మండలంలోని బండ్లపల్లి, లక్కసముద్రం గ్రామ సచివాలయాల్లో సర్పంచులు అనూష, విజయలక్ష్మి అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి - మాఊరు గ్రామ సభలను నిర్వహించారు. గృహాలు, తాగునీరు కోసం పలుమార్లు అర్జీలు ఇచ్చుకున్నా నేటికి తీర్చలేదని బండ్లపల్లి గ్రామ సభలో ప్రజలు అధికారులపై ధ్వజమెత్తారు. అధికారులు వారు చెప్పిన వివరాలను నమోదు చేసుకున్నారు. ఏపీఎం రమణప్ప మాట్లాడుతూ వీఎల్ఆర్ క్రింద 15 సంఘాలకు రూ. 21,03,604ను 40 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రూ. 48 వేలను పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరం, పశువైద్య శిబిరం నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన ఆకట్టుకుంది. సామూహిక సీమంతాలను నిర్వహించారు. రేషన్‌కార్డులు, పింఛన్‌లు, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.


గృహాల మంజూరు కోసం అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

లక్కసముద్రం గ్రామ సభలో ఎంపీడీఓ కే పోలప్ప జన్మభూమి - మాఊరు సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మల్లేశ్వరరావు, తహసీల్దార్ శివయ్య, ఏపీఎం రమణప్ప, హౌసింగ్ ఏఈ మంజుల, ఎఫ్ఎస్ఓ బండప్ప, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంజన, ఏపీఓ శ్రీనివాసులు, ఎంపీఈఓ జిలాన్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ చందన, పీఆర్‌జేఈ వెంకటరమణ, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీకి రోడ్డు వేయాలని సీపీఐ నాయకుల వినతి

కదిరిరూరల్, జనవరి 6 : కదిరి రూరల్ మండలం సున్నపుగుట్ట తండా సమీపంలోని సీపీఐ కాలనీలో మౌలిక సదుపాయాలు మృగ్యమయ్యాయని సీపీఐ నాయకులు అన్నారు. తండా ఆంజనేయస్వామి గుడి నుంచి కాలనీ చివరి వరకు 650 మీటర్ల మేర సిమెంటు రోడ్డు నిర్మించాలని కోరుతూ సీపీఐ నాయకులు జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్‌కు వినతిపత్రాలు అందించారు. నెలాఖరులోగా రోడ్డు నిర్మిస్తామని కందికుంట హామీ ఇచ్చారు.

రక్తదాన శిబిరం

బ్రహ్మసముద్రం, జనవరి 6 : మండల కేంద్రంలోని ఎమ్మార్పీ భవనంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఎస్టీఎల్ సాలమ్మ, ఏటీఎల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటుచేయగా ఉపాధ్యాయులు, పలువురు వ్యక్తులు రక్తదానం చేశారు. 53 మంది రక్తదానం చేసినట్లు వారు పేర్కొన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలుగా మిగిలిపోతారని, ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఓలు ఆనంద్, నారాయణ, ఆర్డీటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు

» **ఎమ్మెల్యే ఉన్నం**

కుందుర్పి, జనవరి 6 : ఆంధ్రరాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అపిలేపల్లిలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉన్నం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో పలు సంక్షేమ పథకాలను అధికారులు వివరిస్తుండగా వైసీపీ, కాంగ్రెస్ నాయకులు ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ నేటికీ మంజూరుకాలేదని గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణమాఫీ చేయడానికి ఇంకా రెండు విడతలు ఉందని ఇప్పటికే మూడు విడతలు చేసి రైతులకు అందించామన్నారు. రుణమాఫీ కాని రైతులను గుర్తించి త్వరలో మంజూరుచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున, ఎంపీపీ ధీనమ్మ, వైస్ ఎంపీపీ రవి, మండల కన్వీనర్ ధనుంజయ, మాజీ మండల కన్వీనర్ కర్తనపర్తి రామాంజినేయులు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆరాధ్య, తహసీల్దార్ రమేషన్, ఏపీఓ నీరజ, ట్రాన్స్‌కో ఏఈ జయకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీనివాసులు, ఇంజనీరు నవీన్, హౌసింగ్ ఏఈ విజయ్‌కుమార్, మండల కోఆర్డినేటర్ నా గేంద్ర, ఏపీఎం గుణస్వామి, ఏఓ మధుకుమార్, ఎస్ఐ శ్రీనివాసులు, వైద్యాధికారి శంకర్, ఎం ఈ ఓ చెంద్రాయుడు, టీడీపీ నాయకులు ఓబుళే షు, మంజునాథ, రాధమ్మ, విరుపాక్షి, ఎస్సీసె ల్ అధ్యక్షుడు మల్లికార్జున, పెద్దఓబుళేషు, జయచం ద్ర, రామాంజినేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శెట్టూరులో: మండల పరిధిలోని అయ్యగార్లపల్లి, చింతర్లపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు భాగ్యమ్మ, గౌరమ్మ అధ్యక్షతన శనివారం ఐదవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతర్లపల్లిలో 2014-16కు సంబంధించిన పంటనష్ట పరిహారం సక్రమంగా అందజేయలేదని కాంగ్రెస్ కార్యకర్తలు నల్లబ్యాడ్జిలు ధరంచి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా అయ్యగార్లపల్లిలో ఆరునెలలుగా శ్రీరామిరెడ్డి తాగునీరు అందడంలేదని సభదృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాధికారుల తప్పిదం వల్ల పలు గ్రామాల్లో రైతులకు పంటనష్ట పరిహారం అందని మాట వాస్తవమే. అయితే అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలు కృషిచేస్తున్నామన్నారు. ఈ కా ర్యక్రమంలో ప్రత్యేక అధికారి తిరుపతయ్య, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ రామచంద్ర, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, పశువైద్యాధికారి ప్రసాద్, హౌసింగ్ ఏఈ రామమోహన్, జడ్పీటీసీ కవిత, ఎంపీపీ తిమ్మక్క, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గురుప్రసాద్, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, నాయకులు, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శెట్టూరు మండలంలోని జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

బ్రహ్మసముద్రంలో : మండలంలోని సంతే కొండాపురం, పాలవెంకటాపురం గ్రామాల్లో సర్పంచ్‌లు వనజ, సత్యనారాయణ అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఆయాశాఖల అధికారులు శాఖలవారీగా చేపట్టిన పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందజేస్తామని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంతేకొండాపురం జన్మభూమి కార్యక్రమంలో భూ సమస్యపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పసుపు - కుంకుమ కింద మహిళా సంఘాలకు మంజూరైన నిధులను సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటశేషు, కన్వీనర్ శ్రీరాములు, పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్: మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధిని పరుగులు పెట్టించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 15, 16 వార్డుల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమైతే, అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి ముందుకు సాగుతున్నారని, వారి సంకల్పానికి బాసటగా నిలవాలన్నారు. ఇదే తరుణంలో 15వ వార్డులో వైసీపీ నాయకులు బిక్కి హరి గ్రామసభను అ డ్డుకోవడానికి ఒకేఒక్కడుగా వచ్చి విన్నూత్నంగా ప్రయత్నించడం, అతని కుటుంబానికి కల్పించిన లబ్ధిని పాలకులు వివరించారు. ప్రజల కోసమే తన ఆందోళన అని, వాదించగా పోలీసులు అక్కడి నుంచి పంపించారు. అదేవిధంగా 15వ వార్డులో కౌన్సిలర్ బాలా నరేంద్రబాబు ప్రజాసమస్యలను ప్రస్తావించడంతో పాటు వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గురించి వివరించారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు ఉన్నం మారుతి చౌదరి, దొడగట్ట నారాయణ, బీకే గోవింద ప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, డిష్ మురళి, కౌన్సిలర్లు జయం విశ్వనాథ్, తిమ్మరాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కంబదూరు: చెరువులన్నింటికి నీటిని అందించి అన్నదాతల కళ్లల్లో ఆనందం నింపడమే టీడీపీ ప్రధాన ధ్యేయమని జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని రాంపురంలో సర్పంచ్ తిరుపాల్ అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రవన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ కంబదూరు చెరువుతో పాటు చుట్టుపక్కల చెరువులన్నింటిని నీటితో నింపి రైతులను ఆదుకుంటామన్నారు. ఆదిశగా ప్రజాప్రతినిధులందరూ ఎంతగానో కృషిచేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఎగువపల్లి చెరువు అన్యాక్రాంతం కాకుండా అభివృద్ధి చేసేందుకు ఇరిగేషన్ అధికారులతో చర్చించి త నవంతుగా అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. సర్పంచ్ తిరుపాల్ 13డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులకు అందజేశారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు చంద్రన్న సం క్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల తిప్పేస్వామి, ఎంపీపీ దండా గోవిందచౌదరి, కంబదూరు సర్పంచ్ గాజుల శ్రీరాములు, మండల కన్వీనర్ కె. శివన్న, ఎంపీడీఓ శివారెడ్డి, తహసీల్దార్ రఫీక్ అహమ్మద్, ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి, ఏఓ విజయ్‌కుమార్, ఏపీఓ హనుమంతరాయుడు, టీడీపీ నాయకు లు రాళ్లపల్లి రామకృష్ణ, కర్తనపర్తి ఎంపీటీసీ రామాంజినేయులు, రాంపురం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు పెద్దపీట

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీత వేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తామని రాష్ట్ర ఇంజనీరింగ్ చీఫ్ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని రాం పురం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి సభలో కాసేపు ప్రసంగించారు. గర్భిణులకు నిర్వహించిన సామూహిక సీమంతాల్లో పాల్గొని గర్భవతులను ఆశీర్వదించారు. అనంతరం వైద్యశిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: అర్హులందరికీ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరు గా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, దీన్ని రుచించని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక విమర్శలకు దిగుతోందని తెలుగుయువత నాయకులు ఉన్నం మారుతి చౌదరి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తూర్పుకోడిపల్లి, తిమ్మసముద్రం పంచాయతీల్లో సర్పంచ్‌లు చిక్కన్న, నరసింహారెడ్డిల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు, జడ్పీటీసీ కొల్లాపురప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షాహీనాషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ వెంకటేశులు, ఎంఈఓ విజయకుమారి, ఐకేపీ ఏసీ రాజ్యలక్ష్మి, సీహెచ్ఓ పద్మావతమ్మ, టీడీపీ నాయకులు రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు మహాలక్ష్మి, భారతి, పాల్గుణ, కృష్ణమోహన్, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తూర్పుకోడిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేపట్టిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఉన్నం మారుతిచౌదరి రూ. 2,116లు అందజేశారు.



మాట్లాడుతున్న ఉన్నం మారుతి చౌదరి



గర్భవతులను ఆశీర్వదిస్తున్న చీఫ్ ఇంజనీరు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ

ఎమ్మెల్యే సమాచారం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 6 : శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆదివారం పలు పంచాయతీల్లో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు

సినిమా గైడ్



- **సౌభాగ్య :** హలో
- **వెంకటేశ్వర:** జై లవకుశ
- **నూర్ ముబారక్:** ఎంసీఏ

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
టమోట	10	బీరకాయలు	40
పచ్చిమిర్చి	20	బీన్స్	40
వంకాయలు	40	కాకర	40
లావుమిర్చి	50	చౌలేకాయలు	40
ఎర్రగడ్డలు	50	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	20	బీట్‌రూట్	40
బెండ	40	క్యారెట్	50

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

కుందుర్పి, జనవరి 6: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ చెంద్రాయుడు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అపిలేపల్లిలో విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. విద్యతోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున, ఎంపీపీ ధీనమ్మ, వైస్ ఎంపీపీ రవి, ప్రధానోపాధ్యాయుడు ఈరప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మంపల్లిలో నాకాబందీ

శెట్టూరు, జనవరి 6 : మండల పరిధిలోని లక్ష్మంపల్లిలో శనివారం తెల్లవారుజామున ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు. రౌడీ షీటర్లు, గతంలో బెల్టుషాపులు నిర్వాహకుల ఇళ్లలో తనిఖీలు చేపట్టి నెంబర్లు లేని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందుజాగ్రత్త చర్యలో భాగంగా నాకాబందీ జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలు కక్ష్యలు వదులుకుని ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నబీరసూల్, నరసింహుడు, శ్రీనివాసులు, రెహమాన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 6 : రాష్ట్ర పెన్షన్ సాధన సమితి పిలుపుమేరకు జనవరి 9న స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పెన్షన్ సాధన సమితి అధ్యక్షులు మాధవ, కన్వీనర్ వెంకటేశులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ సాధన సమితి నాయకులు జీపీ నారాయణ, చెన్నారెడ్డి, ఈశ్వరయ్య, నరసింహులు, నారాయణ, మల్లికార్జునగౌడ్, నబీరసూల్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ

కణేకల్లు, జనవరి 6 : ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పుల్లంపల్లి గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో స్వచ్ఛ భారత్

బొమ్మనహాళ్, జనవరి 6 : స్థానిక పీహెచ్‌సీలో శనివారం స్వచ్ఛభారత్‌ను నిర్వహించారు. ఆసుపత్రి అద్దాలు, గోడలను ఫినాయిల్‌తో శుభ్రపరిచారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు రోజమ్మ, పుష్ప, సునీత, సీనియర్ అసిస్టెంట్ నీలకంఠ నాయుడు, పీహెచ్ఎన్ షకీలాబేగమ్, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గర్భిణులకు పాలు బ్రెడ్డు పంపిణీ : పీహెచ్‌సీ కేంద్రంలో శనివారం గర్భిణులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముందుగా డాక్టర్ స్వరూప్ కుమార్ ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాబు రాజు, సీహెచ్‌వో ప్రదీప్ కుమార్, హెల్త్ అసిస్టెంట్లు విజయలక్ష్మీ, శారద, జానకి పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు : బండూరు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ముందుగా హెల్త్ అసిస్టెంట్లు శశికళ దేవి, రమాదేవి, ఆశా కార్యకర్తలు గర్భిణులకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించారు.

సంక్రాంతి సంతోషంగా జరుపుకోవాలి

బొమ్మనహాళ్, జనవరి 6 : సంక్రాంతి పర్వదినాన్ని సుఖసంతోషాలతో జరుపుకోవాలని చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్నారని డిప్యూటీ తహసీల్దార్ బాలకృష్ణమూర్తి, సీనియర్ నాయకులు కే రామదాసు అన్నారు. శనివారం బొమ్మనహాళ్‌లోని మూడు చౌక దుకాణాల ద్వారా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామాంజనేయులు, డీలర్ల సంఘం అధ్యక్షుడు హనుమంతప్ప, కమిటీ సభ్యులు ధనుంజయ, వీఆర్వోలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ

కణేకల్లు, జనవరి 6 : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో పడిపూజను మాలధారులు నిర్వహించారు. ఆలయాన్ని ప్రత్యేక పూలతో అలంకరించి మూల విరాట్ ముందు 18 మెట్లను ఉంచి కర్పూరాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి యేడాది ఆలయంలో పడిపూజలు చేస్తున్నట్లు గురుస్వామి చిక్కణ్ణ, నాగప్ప తెలిపారు. కార్యక్రమంలో స్వాములు విక్రమ్‌సింహారెడ్డి, పోతన్న, నాగరాజు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన విద్యార్థినికి ఆర్థికసాయం

బ్రహ్మసముద్రం, జనవరి 6 : మండలంలోని నాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న శ్రీలత అనే విద్యార్థి గత నెలరోజుల క్రితం జరిగిన ప్రమాదంలో విద్యార్థి కాళ్లపై బొలేరో వెళ్లడంతో నుజ్జునుజ్జయ్యాయి. కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అయితే కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని పరిస్థితిపై ఉపాధ్యాయులందరికీ తెలియజేశారు. స్పందించిన దాతలు, ఉపాధ్యాయులు రూ. లక్ష దాకా సేకరించి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, డీఈఓ జనార్ధనాచారి చేతులమీదుగా శనివారం విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే రూ. 20వేలు, జడ్పీటీసీ సభ్యురాలు గంగమ్మ రూ. 5వేలు కలిపి మొత్తం రూ. లక్షా 25వేలను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాయపడిన విద్యార్థినికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్యానికి అయిన ఖర్చును మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు స్పందించి ఆర్థికసాయం చేయడం పట్ల డీఈఓ, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబులపతి, ఎంపీపీ మంజుల, కన్వీనర్ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని తల్లిదండ్రులకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు


మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పర్యావరణాన్ని కాపాడుకుందాం

ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 6 : ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దానిని కాపాడుకోవడాన్ని బాధ్యతగా తీసుకుంటే పర్యావరణ పరిరక్షణకు చేయూనిచ్చిన వారమవుతామని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శనివారం శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్‌యార్డు చైర్మన్ రామంజినేయులు, ఆ ఫౌండేషన్ మేనేజర్ రాజేష్‌బాబు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో శివశక్తిలీల అంజన్ ఫౌండేషన్ వారు జామ, టేకు, నేరేడు తదితర మొక్కలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. 5వేల మొక్కలు ఈ ప్రాంతంలో అందజేయడానికి గుంటూరు జిల్లా వినుగొండ నుండి వచ్చారని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లాల్‌కృష్ణ, రామానాయుడు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం: డీఈఓ

బ్రహ్మసముద్రం, జనవరి 6 : పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు డీఈఓ జనార్ధనాచారి సూచించారు. శనివారం మండలంలోని పాల వెంకటాపురం ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు. ఉపాధ్యాయుల యొక్క బోధనను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు పాఠశాలలోని సమస్యల గురించి ఆరాతీశారు. ప్రతిఒక్క విద్యార్థి ఖచ్చితంగా ఉత్తీర్ణత అయ్యేలా చూడాలని అందుకోసం ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబులపతి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకుంటున్న డీఈఓ

జీవీఎస్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 6 : గిరిజన సంక్షేమ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం జడ్పీ వైస్ చైర్మన్ సుభాషిణమ్మ, టీడీపీ నాయకులు ఉమా మహేశ్వరనాయుడుల చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనుల్లో చైతన్యం రావాలంటే నేటి యువత విద్యలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రసాద్, మురళి, జీవీఎస్ఎస్ నాయకులు అశ్వర్థామనాయక్, దశరథనాయక్, చంటి నాయక్, ఎర్రిస్వామి నాయక్, ధనుంజయ నాయక్ పాల్గొన్నారు.

పోలీసుల సోదాలు

కణేకల్లు, జనవరి 6 : ఫ్యాక్షన్ గ్రామమైన హనుమాపురంలో శనివారం ఉదయం ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. గ్రామంలో ఇరువర్గాల మధ్య ఫ్యాక్షన్ గొడవలు ఉండటంతో ఎస్ఐ తన సిబ్బందితో గ్రామంలో పర్యటించి నాయకుల ఇళ్లలో సోదాలు చేశారు. అనంతరం ఇరువర్గాల వారికి కౌన్సెలికంగ్ ఇచ్చారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించండి

▸▸ మంత్రి కాలవ శ్రీనివాసులు ▸▸ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

రాయదుర్గంటౌన్, జనవరి 6 : అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించే విధంగా చూడాలని మున్సిపల్ అధికారులకు సమాచార పౌర సంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు సూచించారు.

పట్టణంలో వినాయక సర్కిల్ నుంచి ఆత్మకూరు వీధికి వెళ్లే రహదారి నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. రూ.6 లక్షల స్టేట్ ఫైనాన్స్ గ్రాంట్‌తో 70 మీటర్ల పొడవున్న సీసీ రోడ్డు నిర్మాణానికి పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు ఎక్కువకాలం ప్రజలకు ఉపయగపడే విధంగా ఉండాలన్నారు.


రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి

ఘనంగా ఇరుముడి

గుడిబండ, జనవరి 6: మండల కేంద్ర మైన గుడిబండలో శనివారం అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 33 మంది అయ్యప్ప మాలధారులకు గురుస్వామి ఇరుముడికట్టారు. భక్తిశ్రద్ధ లతో అయ్యప్పను స్మరిస్తూ అయ్యప్పదర్శనం కోసం బయలుదేరి వెళ్లారు. అన్నదానం నిర్వహించారు.



ఇరుముడితో అయ్యప్పస్వామి భక్తుడు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట : ఎమ్మెల్సీ



గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మెళవాయిలో స్వాతంత్ర్య సమరయోధుడు గోవిందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

మడకశిర టౌన్,జనవరి 6: ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని, ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కోట్లాదిరూపాయలు వెచ్చిస్తోందని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. పట్ట ణంలోని 10,11 వార్డులలో శనివారం నిర్వహిం చిన జన్మభూమి మా ఊరు కార్యక్ర మంలో పా ల్గొన్నారు. గర్భవతులకు సామూ హిక సీమం తంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మం లో చైర్‌పర్సన్ శరణ్య, మాజీ చైర్మన్ సుబ్బరా యుడు, కమిషనర్ సంపం శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు మనోహర్, కౌన్సి లర్లు అఖి ల్‌పయాజ్, శ్రీనివా సులు,నాగి రెడ్డి, రమేష్, రా జా, జేఎస్ నాగరాజు, ఆయ కట్టు సంఘం అధ్య క్షుడు హనుమంతేగౌడు, కౌన్సిలర్ క్రిష్టానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్:ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహాలను త్వరితగతిన నిర్మించుకో వాలని ఎంపీపీ బొజ్జప్ప తెలిపారు. శనివారం మండలంలోని కదిరేపల్లి, మెళవాయి గ్రా మాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. స్వతంత్ర సమరయోధుడు, సీనియర్ న్యాయవాది మెళవాయి గోవిందరెడ్డికి సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ ప్రసాద్,ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఓ ముస్తాక్‌అహ్మద్, మండల కన్వీనర్ రామాంజనే యులు, సర్పంచు పుట్టమ్మ,ఎంపీటీసీలు లక్ష్మీనా రాయణ, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం, జనవరి 6: ప్రతిపేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే టీ డీపీ ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వలస, వీ.అగ్రహారం గ్రామాలలో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వలస, వీ.అగ్రహారం గ్రామాలలో సర్పంచు కిష్టప్ప, రాధాచంద్రశేఖర్‌ల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవింద రాయ, ప్రత్యేక అధికారి రామేశ్వర్,తహసీల్దార్ ఓబన్న, ఎంపీడీఓరామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున, ట్రాన్స్‌కో ఏఈ సిద్దేశ్వర, ఇరి గేషన్ ఏఈ లక్ష్మీపతి, ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీటీసీలు గిరిజగజేష్, మండల టీడీపీ క న్వీనర్ శివరుద్రప్ప, టీడీపీ పంచాయతీ అధ్యక్షు డు నిరంజన్, దనుంజయ, స్థానిక నాయకులు, ప్రకాష్, నాగరాజు, భోజరాజు, శివకుమార్ అలి యాస్ బుజ్జి, డీలర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుడిబండ: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీపీ సన్నీరప్పలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కరికెర గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. అనం తరం చంద్రన్న సంక్రాంతి సరకులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీ మంతా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మం లో ఎంపీడీఓ శివయ్య, తహసీల్దార్ మోహన్ దాస్, సీడీపీఓ ఇందిరాదేవి, టీడీపీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, రవిస్వామి, నాగరాజు, నారాయణప్ప, సర్పంచు గౌరమ్మ, అన్ని శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొళ్ల: బడుగు,బలహీన వర్గాలవారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ వీఎం పాండురంగప్ప, ఎంపీపీ కాకి రాజన్నలు తెలిపారు. శనివారం మండలంలోని కాకి గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచు నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మల్లికార్జున, ఎంపీడీఓ సరస్వతి, డీటీ రాజా, హౌసింగ్ డీఈ రంగ నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్నిశా ఖల అధికారులు పాల్గొన్నారు.



రొళ్ల మండలం కాకి గ్రామంలో జన్మభూమిలో ప్రతిజ్ఞచేస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు

ఫైవ్ కే రన్ విజయవంతం చేయండి

అమరాపురం, జనవరి 6: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఫైవ్ కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రామారావు, ఎస్‌ఐ వెంకటస్వామిలు తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి 5 కిలోమీటర్ల వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, అధికారులు, గ్రామపెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు హెచ్ఎం ల సమావేశం

మడకశిర టౌన్, జనవరి 6: మండలం లోని ప్రాథమిక,ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని 8న ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నరసింహరాజు తెలిపారు. సోమవా రం మధ్యాహ్నం ఒంటి గంటకుసమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆవాస ప్రాంత ప్రణాళిక, పాఠశాల ప్రణాళిక,ఎండీఎం నివేదిక, ఎఫ్ఏ-3 గ్రేడింగ్ నివేదిక, ఎస్ఏ-1,2 నివేది కలతో హాజరు కావాలని ఆయన కోరారు. ప్రధానోపాధ్యాయులతో పాటు మధ్యాహ్నభోజన ఏజెన్సీనిర్వాహకులు హాజరు కావాలని కోరారు.

మాజీ మంత్రి కుమారుడు వెంకటేష్‌పై కేపీసీసీకి ఫిర్యాదు

పావగడ, జనవరి 6: మాజీ మంత్రి వెంకటరమణప్ప తనయుడు, జడ్పీటీసీ వెంకటేష్‌పై కేపీసీసీ సభ్యుడు డాక్టర్ పరమేష్ నాయక్ శనివారం కాంగ్రెస్ కార్యాలయానికి ఫిర్యాదు చేశాడు. ఈ నెల 5న శుక్ర వారం పావగడలో జరిగిన కాంగ్రెస్ మహాసభకు కాంగ్రెస్ నాయకులతో కూడిన ఫ్లెక్సీ బోర్డులను వెంకటరమణప్ప, వెంకటేష్ కలిసి ఆంధ్ర నుంచి గూండాలను రప్పించి జల్లీ టిప్పర్‌లో రాత్రికి రాత్రే ఫ్లెక్సీలను తొలగించారని ఆయన కేపీసీసీకి ఫిర్యాదుచేశాడు. కాంగ్రెస్ పార్టీ ఎవరి సొత్తుకాదని, ఎవరి ఆస్తి కూడా కాదని ఒక వ్యక్తి ఏ పార్టీలోనైనా స్వాభిమానంగా జీవించే స్వాతంత్రముందని ఆయనన అభిప్రాయం వ్యక్తంచేశారు. అధిష్టానం వెంకటరమణప్ప, వెంకటేష్‌లపై చర్యలు తీసుకుని పావగడలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో వీరి గూండాయిజం మరింత పెరిగే అవకాశ ముందని ఆయన కేపీసీసీ రాసిన లేఖలో పేర్కొన్నారు. తన లంబాణి కులం మహిళల చేత పట్టణంలో ఐబీ ముందు నిరసన వ్యక్తం చేశారు.

కన్నుల పండువగా వెండి రథోత్సవం

రొళ్ల, జనవరి 6: మండలంలోని బీజీహళ్లిలో అయ్యప్పమాల భక్తులచే శుక్రవా రం రాత్రి వెండి రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని వెండి రథంలో కూర్చోబెట్టి ఊరేగిం చారు. పడిపూజా, మెట్ల పూజా ఘనంగా నిర్వహించారు. భజనలతో ఆలయప్రాం గణం మార్మోగింది. వీరగాసె నృత్యం ఆకట్టుకుంది.

కలియుగదైవం షిర్డీసాయి



కే.వి.రమణిని సన్మానిస్తున్న దృశ్యం

మడకశిర అర్బన్, జనవరి 6: మహా మహి మాన్వితుడు, కలియుగదైవం శ్రీ షిర్డీసా యి నాథుడని చెన్నైకి చెందిన ప్రముఖ పారి శ్రామి కవేత్త, సాయిభక్తురాలైన కే.వి.రమణి పేర్కొ న్నారు. శనివారం మడకశిర షిర్డీసాయి నాథుని ఆలయ ప్రాంగణంలో నూతన నిత్యా న్నదాన, వసతిగృహ భవనసముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కే.వి.రమణి, ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కే.వి. రమణి తలపాగ, పూలమాలలు, శాలువాలతో ఘనం గా సన్మానించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, వందలాదిమంది సాయిభక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

ఇసుక రవాణాను అడ్డుకోకపోతే ధర్నా

మడకశిర టౌన్, జనవరి 6: అమరా పురం మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని, అధికా రులు అడ్డుకోక పోతే కలెక్టరేట్ ముందు ధర్నా చేపడతామని బీజేపీ జిల్లా కా ర్యదర్శి చంద్రశేఖర్, ఆ పార్టీ నాయకులు శని వారం ప్రకటనలో పేర్కొ న్నారు. మండ లాధ్యక్షులు లెంకప్ప, ముద్దరా జు, జిల్లా ఉపాధ్యక్షుడు శశికుమార్, పట్టాభి, శివకుమార్ తదితరులు ఉన్నారు.

బాలల బీమా చెక్కుల పంపిణీ



బాలల బీమా చెక్కు పంపిణీ చేస్తున్న అధికారులు

రొళ్ల, జనవరి 6: మండలంలోని ఎంఆర్ గొల్లహట్టికి చెందిన శివన్న అనేవిద్యార్థి ఎం.రా యాపురం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుండేవాడు. గత మూ డు నెలల క్రితం చెరువులో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెం దిన సంఘటన విదితమే. ఎస్ఎస్ఏ ఆధ్వర్యం లో బాలల బీమా కోఆర్డినేటర్ జయశేఖర్‌రెడ్డి , ఎంఈఓ శ్రీధర్‌లు శనివారం ఎం.రాయాపురం ఉన్నత పాఠశాలలో మృతుడి తల్లి గిరిజమ్మకు రూ.25వేల చెక్కును పంపిణీ చేశారు. విద్యా ర్థులు రూ.5లు చెల్లించి బాలల బీమా చేయిం చుకోవాలని సూచించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

మడకశిర అర్బన్, జనవరి 6: డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఎస్ ఎస్ వీజీ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులచే శనివారం శ్రమదాన కార్యక్ర మం నిర్వహించారు. కళాశాల ఆవరణలో ముళ్ల చెట్లు, చెత్తాచెదారం తొలగించి శుభ్రప రిచారు. కళాశాల ప్రిన్సిపాల్ కే.అరుణోదయం మాట్లాడు తూ స్వచ్ఛత తోనే ఆరోగ్యమని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుని బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అనర్థాలపై తెలియజేశారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటించాలని సూచించారు.

చంద్రన్నబీమాను సద్వినియోగం చేసుకోండి



చంద్రన్నబీమా కింద ఆర్థిక సాయం అందజేస్తున్నదృశ్యం

అగళి, జనవరి 6: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన చంద్ర న్నబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు లక్ష్మమ్మనింగన్న పేర్కొన్నారు. మండ లంలోని ఇరిగేపల్లి గ్రామ చెరువులో గత వారం రోజుల క్రితం గొల్లహట్టి గ్రామానికి చెందిన ఇద్దరు పుట్టమ్మలు చెరువులో మునిగి మృతి చెందిన విషయం విదితమే. ఇందులో భాగంగా వారి కుటుంబ సభ్యులకు శనివారం చంద్రన్న బీమా కింద తక్షణ ఆర్థికసాయం రూ.5వేల చొప్పున పంపిణీ చేశారు. త్వరలో రూ.2 లక్షల చొప్పున బీమా మొత్తాన్ని అందించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కవిత మల్లేష్, ఐకేపీ సీసీ మంజునాథ్ పాల్గొన్నారు.

చెరువుమట్టి తరలింపుపై నిషేదం

గోరంట్ల, జనవరి 6 : మండలంలోని పాలసముద్రం పంచాయతీలోని చెరువుల్లోని ఇసుక, మట్టిని అనుమతి లేకుండా ఎవరూ తరలించరాదని అధికారులు ఆదేశాలు జారీచేశారు. అనుమతిలేకుండా తరలిస్తే చ ట్టరీత్యా చర్యలు తీసుకోవడంతోపాటు రూ.25వేలు జరిమానా విధిస్తామని మండల రెవెన్యూ నీటి పారుదలశాఖ గ్రామ పంచాయతీవారు సంయుక్తంగా ప్రకటించారు. ఈ మేరకు పాలసముద్రం చెరువు వద్ద వారు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించండి : ఎమ్మెల్యే బీకే



స్టడీమెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

సోమందేపల్లి, జనవరి 6 : పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే బీకే పార్థసారథి సూచించారు. సోమందేపల్లి జూలకుంటలో ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యా ర్థులు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా రుమూల గ్రామాల్లో ఎంతో ప్రతిభ గల విద్యార్థులున్నారన్నారు. ప్రభుత్వం త రుపున ఎన్నోవిధాలుగా విద్యార్థులకు చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. కా ర్యక్రమంలో ఉపాధ్యాయుడు నబీ, తహ సీల్దార్ రామాంజినేయరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : ఎస్ఐ

పెనుకొండ టౌన్, జనవరి 6: పెనుకొండ మండలంలోని ఆలయాలు, చర్చిలు, మసీ దులు, దర్గాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ జనార్దన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారికి సంబంధించిన వారిని పిలిపించి సమావేశం నిర్వహించారు.

పట్టణంలో 30యాక్ట్ అమలు : పెనుకొండ మండలంలో నేటి నుంచి 30పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, అనుమతులు చేయరాదన్నారు. అలాకాకుండా నిబంధనలకు విరుద్ధంగా మైక్‌లు ఏర్పాటుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లపై పంచాయతీ అధికారుల సమీక్ష

పెనుకొండ, జనవరి 6: రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీశాఖమంత్రి నారా లోకేష్ ఈనెల 10న పెనుకొండకు రానున్న సందర్భంగా అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి పంచాయతీ అధికారులు పరిశీలించారు. శనివారం పెనుకొండకు వచ్చిన జిల్లాపరిషత్ సీఈఓ శోభ స్వరూప, డీపీఓ సుధాకర్‌రెడ్డి, డీఎల్‌పీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సుమనా జయంతి, కార్యదర్శి అశ్వర్థప్ప, తదితరులు మంత్రి పెనుకొండలో పాల్గొంటున్న జన్మభూ మి మాఊరు కార్యక్రమం సభాస్థళి, గోనిపేట బ్రిడ్జి, సీసీరోడ్డుకు భూమిపూజ స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లపై సమీక్షించారు.



సభాస్థళిని పరిశీలిస్తున్న పంచాయతీ అధికారులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి



జన్మభూమిలో చంద్రన్న కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

సోమందేపల్లి, జనవరి 6 : మారుమూల గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే బీకే పార్థసారథి తెలిపారు. శనివారం మండలంలోని జూలకుంట, ఈదుల బలాపురం పంచాయతీల్లో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులనుద్దేశించి ఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిం చారు. జూలకుంటలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు కేటాయించారు. మంజూరైన వితంతు, వికలాంగ పింఛన్లను నియోజక వర్గంలో ఈనెల 11న అందజేస్తామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, విద్యా ర్థులు స్కాల ర్‌షిప్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీంద్రారెడ్డి, జెడ్పీటీసీ వెంకటరాముడు, తహసీల్దార్ రామాంజినేయరెడ్డి, ప్రత్యేక అధికారి కృష్ణానాయక్, ఎంపీడీఓ నాగన్న, భానుకీర్తి, సంజీవరెడ్డి, రామకృష్ణ, నారాయణ, డీసీ వెంకటేశులు, రామకృష్ణ, భానుమూర్తి, మాజీ ఎంపీపీ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ డూప్లికేట్ మాటలు ప్రజలు నమ్మరు

పాదయాత్రలో భాగంగా జగన్ చెబుతున్న డూప్లికేట్ వాగ్దానాలు ప్రజలు నమ్మే ప్రసక్తిలేదని ఎమ్మెల్యే బీకే పార్థసారథి అన్నారు. శనివారం సోమందేపల్లి మండలం జూలకుంటలో ఆయన ప్రజలనుద్దేశించి మా ట్లాడా రు. ఆచరణలో అమలుకాని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తు న్నాడన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి జగన్ ఒక అడ్డంకిగా మారాడేతప్పా కనీసం ప్రతిపక్ష నాయకుడిగా కూడా జగన్ పనికిరా డన్నారు.

ప్రతి జన్మభూమిలోనూ అడుగుతున్నాం.. సమస్యలు తీర్చేదెవరు..?

గోరంట్ల, జనవరి 6 : మండలంలోని వడిగేపల్లి పంచాయతీ పరిధిలో రోడ్లు, విద్యుత్, తదితర సమస్యలపై ప్రతి జన్మభూమిలోనూ అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్ సుశీలాబాయి ఆవేదన వ్యక్తంచేశారు. వడిగేపల్లిలో శని వారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె ప్రసం గించారు. బీఎన్‌తాండా, బత్తలపల్లిలో ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేయకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడ్డాయన్నారు. బాలిరెడ్డి అనే వ్యక్తి పింఛన్ కోసం పోరాటంచేసి చివరకు ప్రాణం వదిలాడని అతని భార్యకైనా పింఛన్ ఇవ్వాలని కోరారు. రెడ్డిచెరువుపల్లి గ్రామసభలో సర్పంచ్ నిడిమామిడప్ప, ఎంపీటీసీ నర్సిం˘వా˘ప్పలు సంక్రాంతి కానుకలు జాబ్‌కార్డులు పంచిపెట్టారు. సర్పంచ్ సొంత ఖర్చుతో 10మంది గర్భిణులకు చీర, సారెలను అందించి ఆశీర్వదించారు. గ్రామసభలకు జెడ్పీటీసీ ఇందిరమ్మ, వైస్ ఎంపీపీ చింతాభాస్కర్‌రెడ్డి, కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, శంకర్‌నాయక్, చంద్ర, స్పెషల్‌ఆఫీసర్ రత్నం, తహసీల్దార్ మసూద్‌వలి, ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ అంజినప్ప, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్, : ప్రజా సమస్యలు పరిష్కరించడానికి తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టిందని జెడ్పీటీసీ నారాయణస్వామి, శనివారం మం డలంలోని మావటూరులో జన్మభూమి మా ఊ రు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం చేస్తున్న సం క్షేమ పథ కాల గురించి వివరించారు. జెడ్పీటీసీ మాట్లాడు తూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నో సంక్షేమ కా ర్యక్ర మాలు చేపట్టి రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్నా రన్నారు. రేషన్, ఇళ్ల స్థలాలు, పింఛన్లు తదితర వాటికోసం లబ్ధిదారులు అర్జీలు సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివశంకరప్ప, సీడీపీఓ రేవతిజ్యోత్స్న, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరయ్య, కేశవయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా తురకలాపట్నం, సాని పల్లి గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వ హించారు. ఎంపీడీఓ యాదవేంద్ర, తహసీల్దార్ రాంశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభల్లో నాయకులు మాట్లాడుతూ చెరువులకు నీరం దించి రైతులకు ఆదుకుంటామన్నారు. ప్రజా ప్రతినిధులు, అన్నిశాఖలఅధికారులు నాయకులు పాల్గొన్నారు.

జన్మభూమి ఆటల పోటీలు ప్రారంభం

గోరంట్ల, జనవరి 6 : జన్మభూమి సందర్భంగా మండల వ్యాప్తంగా ఆటల పోటీలను గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ప్రారంభించారు. తొలిరోజు పోటీల్లో బూదిలి, గోరంట్ల, మందలపల్లి, మల్లాపల్లి, వానవోలు గ్రామానికి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ బాలుర పోటీల్లో అండర్-25లో విన్నర్‌గా గోరంట్ల, మల్లాపల్లి జట్లు, రన్నర్‌గా బూదిలి, వానవోలు జట్లు గెలుపొందాయి. బాలికల విభాగంలో గోరంట్ల విన్నర్, మందలపల్లి రన్నర్‌గా నిలిచారు. హెచ్‌ఎం ఫణిరాజు ఆధ్వర్యంలో పీడీలు రామ్మోహన్, రాంప్ర సాద్, రేఖ, పీఈటీలు అలివేలమ్మ, రామచంద్ర నాయక్ పోటీలను నిర్వహిం చారు. 7న 5కే రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. 11న బాలుర ఉన్నత పాఠ శాలలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

కోడిపందేల నివారణకు కమిటీల ఏర్పాటు

గోరంట్ల, జనవరి 6 : సంక్రాంతి సందర్భంగా కోడిపందేల జూదాన్ని నివారించడం కోసం కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సుధాకర్‌యాదవ్ తెలిపారు. మండల కమిటీలో తహసీల్దార్ మసూద్‌వలి, ఎంపీడీఓ ఆజాద్, ఎస్ఐ, గ్రామకమిటీల్లో స్థానిక వీఆర్‌ఓ, గ్రామ కార్యదర్శి పనిచేస్తారు. వారి పరిధిలో కోడిపందేలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

గోరంట్ల, జనవరి 6 : పట్టణ శివారు ప్రాంతాల్లో పేకాట జూదం నిర్వహిస్తుండగా పోలీసులు దాడిజరిపి శనివారం ఆరు మంది జూదరులను అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 8300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల ఎంపిక

రొద్దం, జనవరి 6 : ఏపీపీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణులై ముగ్గురు పంచాయతీ కార్యదర్శులుగా ఎంపిక య్యారు. 2017సంవత్సరం గ్రూప్-3 ఏపీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో కంబాలపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుత వీఆర్‌ఏ, క్రిష్ణమూర్తి 151.02మార్కులు, క్రిష్ణమూర్తి భార్య సాహిత్య 147మార్కులు, రొద్దంకు చెందిన కురుబబాబు 162.2001మార్కులు సాధించి కార్యదర్శులుగా ఎంపికైనట్లు వీరు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

చట్టసవరణ బిల్లును ఉపసంహరించండి

పెనుకొండ, జనవరి 6 : కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయదలచిన వాహనాల సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరిం చుకోవాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయు పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ గోపాలకృష్ణకు వినతిని అందిస్తూ సవరణల బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది రాజ్యసభకు చర్చకు పెడుతున్నారన్నారు. కార్మికులు కడుపుకొట్టి కార్పొరేట్ సంస్థల కడుపునింపే ఈ బిల్లులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. వినతిని అందించిన వారిలో నాయకులు రమేష్, గంగాధర్, బాబావలి, రమణ, రవీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబయ్యస్వామి క్రీడా పోటీలు ప్రారంభం



షార్ట్‌పుట్ విసురుతున్న విద్యార్థిని

పెనుకొండ, జనవరి 6 : పెనుకొండ బాబయ్యస్వామి ఉరుసు ఉత్సవాలు పురస్కరిం చుకుని దర్గాపీ ఠాధిపతి తాజ్‌బాబా కుమా రుడు సలావుద్దీన్‌బాబా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సలావుద్దీన్ బాబా, క్రీడా పోటీలను ప్రారంభించారు. విజేతలకు ఫిబ్రవరిలో జరిగే ఉరుసు ఉత్సవాల్లో భాగంగా సర్వమత సమ్మేళనం కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నారు. మొదటి రోజు క్రీడా పోటీల్లో బాలికల షార్ట్‌పుట్ విభాగంలో మనీషా, వైష్ణవి, దుర్గా, లావణ్య, బాలుర విభాగంలో శ్రీనివాసులు, అస్లం, ద్వితీయ స్థానంలో అనీల్, లాంగ్‌జంప్‌లో నాగేశ్వరీ, మమత, సమీర, బాలుర విభాగంలోజిలాన్,జావిద్, ముజాహిద్ గెలుపొందారు.

శబరిమలలో ఉప్పరపల్లి వాసి మృతి



వెంకటేశ్‌రెడ్డి(ఫైల్)

రొద్దం, జనవరి 6 : ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి(55) అనే అయ్యప్ప స్వామి భక్తుడు శనివారం శబరిమలలో మృతి చెందాడు. కాలినడకన పెద్దపాదం నడుస్తుండగా కాలు జారి కిందపడ్డాడు. బాధితుని కొడుకు శ్రీనివాసరెడ్డి చేయి పట్టుకుని లేపేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని ఆదివారం స్వగ్రామానికి తీసు కొస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య నంజమ్మ, కొడుకు, కుమార్తె ఉన్నారు.

10న నారా లోకేష్ పెనుకొండ పర్యటన

- అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు
- విజయవంతం చేయండి : ఎమ్మెల్యే బీకే

పెనుకొండ, జనవరి 6 : పంచాయతీరాజ్, ఐటీశాఖమంత్రి నారా లోకేష్ ఈనెల 10న పెనుకొండలో పర్యటించనున్నారని, మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, భూమిపూజలో పాల్గొంటారని ఎమ్మెల్యే బీకే పార్థసారథి తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో లోకేష్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం నియోజక వర్గ నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 10వ తేదీ ఉదయం నారాలోకేష్ బెంగళూరు నుంచి పెనుకొండకు చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి గోనిపేట గ్రామం చేరుకుని 6.40కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభిస్తారన్నారు. అనంతరం పెనుకొండలో ఏర్పాటు చేసిన మంచినీటి పథకం, రూ.3కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తారన్నారు. పట్టణంలోని మారుతినగర్‌వద్ద కొత్తగా నిర్మించిన సీసీరోడ్డు ప్రారంభిస్తారన్నారు. పార్కుమైదానంలో నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మంత్రి చేతులమీదుగా ఇంటి పట్టాలు, పెన్షన్లు పంపిణీ చేయ నున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మంత్రిపర్యటన ఏర్పాట్లపై మండల స్థాయి నాయకులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారాయణస్వామి, కేశవయ్య, సర్పంచ్ అశ్వర్థనారాయణ, మాధవనాయుడు, కుమారస్వామి, సవితమ్మ, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు, కన్వీనర్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ సిద్దయ్య, జఫ్రుల్లాఖాన్, హుజురుల్లాఖాన్, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

నేడు చినగానపల్లికి చీఫ్‌విప్ పల్లె రాక

అమడగూరు , జనవరి 6 : అమడగూరు మండ లం చినగానపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచు శ్రీదేవీ అధ్యక్షతన జరిగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి హాజరవుతున్నట్లు మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు అభిమానులు, అధికా రులు, ఎం పీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని వారు పేర్కొన్నారు.

చెరువులు నింపిన ఘనత సీఎం చంద్రబాబుదే

కొత్తచెరువు,జనవరి6 :హంద్రీనీవా కాలువకు రూపకల్పన చేసిన స్వర్గీయ నంద మూరి రామారావు ఆశయాలను నేడు నెరవేర్చి కృష్ణాజలాలతో చెరువులు నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కు తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునా థరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తలమర్ల, మీర్జా పురం పంచాయతీల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి -మాఊరు కార్యక్రమా ల్లో పల్లె పాల్గొన్నారు. ఈ పంచాయతీల్లోని చెరువులకు నీరు పుష్కలంగా చేరింది. ఈనేపథ్యంలో పార్టీలకు అతీతంగా రైతులు, ప్రజలు పల్లెను ఘనంగా సన్మానిం చారు. సంక్రాంతి కానుక లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహాలక్ష్మి, సర్పంచ్‌లు కేశవ, శ్యామసుందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సాలక్కగారి శ్రీనివాసులు, స్థానిక నాయకులు ఓబిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎంపీడీఓ రఘునాథ గుప్తా, జేఈలు శ్రీనిఎవాసులు, మల్లికార్జున, సూపర్‌వైజర్ ప్రశాంతి, డాక్టర్ సునిల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తి, : ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరాలన్న లక్ష్యంతోనే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిని ప్రతి ఒక్కరు స ద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బెస్త చలపతి, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్ కోరారు. శనివారం నగర˘ఎంచాయతీ పరిధి లోని కర్ణాటకనాగేపల్లి, కోవెలగుట్టపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, ఈడీటీ చంద్రకళ, కౌన్సిలర్లు శివలక్ష్మి, కళావతి, లక్ష్మీదేవమ్మ, ఆదినారాయణమ్మ, నాయకులు చెన్నకేశవులు, చింతా దామోదర్, రాజప్ప, పాల్గొన్నారు.

బుక్కపట్నంలో:- మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో శనివారం జన్మభూమి -మా ఊరు కార్యక్రమం సర్పంచ్ శ్యామల అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఈశ్వరయ్య, ఏఓ నటరాజ్, ఏపీఓ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తచెరువులో సంక్రాంతి సరుకులను పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ పల్లె



మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్న ఎంపీపీ ఇస్మాయిల్, ఎమ్మార్వో ఎల్‌రెడ్డి

పుల్లప్ప, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీరాం నాయక్, జడ్పీటీసీ యశోదాబాయి తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు , జనవరి 6 : తల్లీ , బిడ్డల సంక్షేమమే ఐసీడీఎస్ ధ్యేయమని సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కసముద్రం గ్రామ పంచాయతీలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సర్పంచు లోకేశ్వ రరెడ్డి అధ్యక్షతన అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో సామూహిక సీమంత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మం లో ఎంపీపీ వెంకటరమణమ్మ, మండల ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మీ, మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, తహసీల్దార్ సబ్బలక్ష్మీ, ఎంపీడీఓ చంద్రారెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ ఓబుళ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని చింతమానుపల్లి పంచాయతీ కమ్మవారిపల్లిలో సర్పంచు బోయపాటి కవిత అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభలను నిర్వహిం చారు. పంచాయతీలో 104 మందికి ఒక్కొక్కరికి రూ. 1200 లు చొప్పున ఉపకార వేతనాలు , 13 సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ. 1.46 లక్షలను మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్ రాజు, ఏపీఎం నాగమణి, ఎంపీపీ , జడ్పీటీసీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ శంకర్‌నాయుడు, మాజీ మార్కె ట్‌యార్డు ఛైర్మెన్ బోయపాటి రామప్పనా యుడు, పార్టీ కార్యదర్శి జయచంద్ర, మండల కోఆప్షన్ సభ్యులు నిజాం, నాయకులు చక్రధర్ నాయుడు, శ్రీనివాసులనాయుడు, లక్ష్మీపతినా యుడు, రామానాయుడు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరత్నమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

ఎంఆర్‌సీకి సావిత్రీబాయి పూలే చిత్రపటం బహుకరణ

కమ్మవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఏపీటీఎఫ్‌హెచ్ రాష్ట్ర కౌన్సిలర్ గౌస్‌లాజం, సావిత్రీబాయిపూలే చిత్రపటాన్ని ఎంపీపీ ఇస్మాయిల్, ఎంపీడీఓ కావలి నాగరాజు, తహసీల్దార్ ఎల్‌రెడ్డి చేతుల మీదుగా ఎంఈఓ లలితమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లమాడ : మండలంలోని పులగంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని తహసీల్దార్ అబ్దుల్‌హమీద్, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, తహ సీల్దార్ అబ్దుల్‌హమీద్, హౌసింగ్ ఏఈ హరిప్ర కాశ్ రెడ్డి, ఏపీఓ రఘునాథరెడ్డి, ఏపీఎం వేమనా రాయణ, ఆర్‌ఐలు నాగరాజు, శ్రీధర్, వీఆర్‌ఓ ముబారక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మభూమిలో సీఐటీయూ నిరసన

పుట్టపర్తిరూరల్: మండలంలోని పెడబల్లిలో శనివారం జరుగుతున్న జన్మభూ మి- మా ఊరు కార్యక్రమంలో సీఐటీయూ నా యకులు నిరసన తెలిపారు. తమకు ఇళ్ల పట్టా లు ఇస్తామంటూ గత జన్మభూమి ప్రజాప్ర తినిధులు హామీ ఇచ్చారని, అయితే ఇంత వరకు ఆ హామీ నెరవేరలేదన్నారు. ఆ హామీలు నెరవేర్చకనే ఇప్పుడు మళ్లీ జన్మభూమి ఆర్భాటం చేస్తున్నారంటూ నాయకులు బాబావలి, గౌస్ లాజం, వన్నూరప్పలు అధికారులను నిలదీశారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని యథావిధిగా జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబహాన్, వైస్‌ఎంపీపీ బొమ్మయ్య, మండల కన్వీనర్ విజయ్ కుమార్, కోఆప్షన్ అత్తర్‌బాషా, రాచువారిపల్లి కేశవ,



పుట్టపర్తి జన్మభూమిలో స్కాలర్‌షిప్ మంజూరు పత్రాలు అందజేస్తున్న పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్



నల్లమాడ జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ అబ్దుల్‌హమీద్, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్

ఎయిర్‌పోర్టును పరిశీలించిన కలెక్టర్

పుట్టపర్తి,జనవరి6: ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఈనెల 11న జిల్లా పర్యటనకు వస్తుండటంతో కలెక్టర్ వీరపాండ్యన్ ఆ ఏర్పాట్లను సిద్ధం చేయడానికి పలు ప్రాంతాలను పరిశీలించారు. శనివారం కలెక్టంర్ సత్యసాయి ఎయిర్‌పోర్టు, ప్రశాంతి నిలయం, సత్యసాయి రీసర్చ్ సెంటర్‌ను పరిశీలించారు. సీఎం ఎయిర్ పోర్టులో దిగిన తరువాత సాయికుల్వంత్‌కు వెళ్లి సత్య సాయి మహాసమాధి ని దర్శించుకు న్నారు. అనంతరం సత్యసాయి ట్రస్టు నిర్మించిన రీసర్చ్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తారు. దీంతో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. అదేవిధం గా స్థానిక పెద్దకమ్మవారిపల్లి వద్ద నిలిచి పోయిన హంద్రీనీవా కాలువ పనులు పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సత్యనారాయణ, సీఐలు ఆంజనేయులు, రవికుమార్ తదితరులు ఉన్నారు.

సవాళ్లను ఎదుర్కొనేలా విద్య సాగాలి



అవార్డును అందజేస్తున్న డీన్ రచనకుమార్

పుట్టపర్తి,జనవరి6:విద్యార్థులు భవిష్యత్తులో ఏ సవాలునైనా ఎదుర్కొనేలా విద్యా విధానం సాగాలని క్యాలిఫోర్నియా యూనివర్సిటీ డీన్ రచనకుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సంస్కృతి బిజినెస్ కళాశాలలో మేనేజ్‌మెంట్ విద్య, సామాజిక ప్రయోజనం, నూతన ఆలోచనలు, సవాళ్లపై విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. డీన్ మాట్లాడు తూ నవీనయుగంలో సాంకేతికతరంగంలో పలు మార్పులు చోటుచేసుకుంటోందని, వాటికి అనుగుణంగా విద్యావిధానంలో మార్పు లు తీసుకురావాల్సినవసరం ఉందన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 5 కే రన్

ఓబుళదేవరచెరువు , జనవరి 6 : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తిప్పే పల్లి పంచాయతీలో ఆదివారం జరుగుతు గ్రామ సభకు మండల కేంద్రం నుండి జన్మభూమి అధికారులు 5 కే రన్ ద్వారా పాల్గొనాలని ఎంపీడీఓ కావలి నాగరాజు పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు అన్ని శాఖల అధికారు లు ఎంపీడీఓ కార్యాలయం నుండి తిప్పేపల్లికి 5 కే రన్ ద్వారా హాజరై గ్రామసభలు నిర్వహించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ 3 వ కేంద్రంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఇందిరమ్మ, శ్రీనివాసులు, జానకి, ఆశకార్యకర్త రాధ, అంగన్‌వాడీ కార్యకర్త ఆశీర్వాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు పాఠశాలలో ఉండాలి

బుక్కపట్నం,జనవరి 6: బడిఈడు పిల్లలందరూ (6-14సంవత్సరాలు) తప్పనిసరిగా పాఠశాలలో ఉండాలని ఎంఈఓ గోపాల్‌నాయక్ తెలిపారు. మండలంలో బడికి వెళ్లని గంగమ్మ, ఆదిలక్ష్మి, పల్లవి, దుర్గాలను శనివారం కేజీబీవీ పాఠశాలలో చేర్పించారు. పిల్లలు బడికి వెళ్లకపోతే వారిని పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేయాలని కోరారు.

క్రీడామైదాన సౌకర్యానికి ఆర్డీటీ నిధుల మంజూరు

కొత్తచెరువు,జనవరి6: మండల కేంద్రమైన కొత్తచెరువులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థుల క్రీడామైదానాన్ని చదును చేసేందుకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ రూ.3.74 లక్షలను మంజూరు చేసింది. శనివారం ఏటీఎల్ వరకుమార్, హెచ్‌ఎం చెన్నకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ బాలగురప్పలు పూజలు చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకి, జమేదార్ నాగేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాలు, పలకల పంపిణీ

ఓబుళదేవరచెరువు , జనవరి 6 : మండలంలోని జంబులవారిపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అమడగూరు మండలం, ఏ కొత్తపల్లికి చెందిన చెన్నై అండర్-19 క్యాప్టెన్ వేణుగోపాల్ ఉచితంగా పలకలు, నోటుపుస్తకాలు, నిఘంటవులు, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. స్పోర్ట్స్ కోటాలో చిక్‌బళ్ళాపూర్ ఎస్‌ఐగా ఫిబ్రవరీ 15 న విధులలోకి చేరతున్నట్లు తెలిపారు. ఇతనితో పాటు మిట్టపల్లి పాఠశాల క్లర్క్ సుదాకర్‌రెడ్డి వాటర్ బాటిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామక్రిష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీంద్రనాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలల నృత్యం



నృత్యం చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు

పుట్టపర్తి,జనవరి6: బాలవికాస్ జాతీయ సదస్సు శనివారం ప్రశాంతి నిల యంలోని సాయికుల్వంత్‌లో ప్రారంభమైంది. మొదటి రోజు బాలవికాస్ విద్యా విధానం, మానవతా విలువలు, సేవాకార్యక్రమాలపై చర్చ కొనసాగింది. బాల వికాస్ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎన్.రమణి సత్యసాయి విద్యావిధానం, గ్రామీణ ప్రాంతాల్లో బాలవికాస్ విద్యావిధానం గురించి వివరించారు. బాలవికాస్ విద్యావిధానంలో ఉత్తమ సేవలందించిన గురువులను ట్రస్టు సభ్యులు చక్రవర్తి, పీకేకే.భగవత్ సన్మానిం చారు. బాలవికాస్ విద్యార్థులు జయవిజయీా భవ నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. వి ద్యార్థులు తమ నృత్యంతో సందర్శకులను ఆక ట్టుకున్నా రు. సదస్సుకు 12 రాష్ట్రాల నుంచి బాలవికాస్, గురువులు, విద్యార్థులు హాజరయ్యారు.

మాజీ సర్ ఖాజీకి మంత్రి నివాళులు

రాయదుర్గంటౌన్, జనవరి 6 : ముస్లిం మతపెద్ద మాజీ సర్ ఖాజీ మహబూబ్ షరీఫ్‌కు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శనివారం ఉదయం నివాళులర్పించారు. అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమాచారం

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదివారం కర్నూలులో నిర్వహించే ముఖ్యమంత్రి సమావేశంలో పాల్గొంటారు.

సినిమా గైడ్

రాయదుర్గం
మధు : ఎంసీఏ
కేవీ ప్యాలెస్ : ఒక్క క్షణం
ఎస్‌వీసినిమాక్స్ : అంజనీపుత్ర (కన్నడ)
కణేకల్లు
శ్రీ చిక్కణ్ణేశ్వర : ఎంసీఏ
ఉద్దేహాళ్ : తాజ్ : ఎంసీఏ

నేటి జన్మభూమి-మాఊరు

రాయదుర్గం పట్టణం : 19, 20 వార్డులు
రాయదుర్గం మండలం : డీ కొండాపురం, ఆర్ బీ వంక
గుమ్మఘట్ట : 75 వీరాపురం
బొమ్మనహాళ్ : శ్రీధరఘట్ట, ఉప్పరహాళ్
కణేకల్లు : కళేకుర్తి, రచ్చుమర్రి
డీ హీరేహాళ్ : మడేనహళ్లి, కూడ్లూరు

ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి కృషి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవింద రెడ్డి

బొమ్మనహాళ్‌లో : బొమ్మనహాళ్-కణేకల్లు-హీరేహాళ్ మండలాలకు తాగునీరు, సాగునీరు ఇబ్బందులు లేకుండా ప్రతిపాదించిన ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి విశేష కృషి చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలో పర్యటించిన సందర్భంగా బొమ్మనహాళ్ రామప్ప గృహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధానంగా హంద్రీనీవా కాలువ ద్వారా 40 టీఎంసీల నీరు అనంత జిల్లాతో పాటు చిత్తూరు జిల్లా వరకు సరఫరా చేసే అవకాశం ఉందన్నారు. తుంగభద్ర జలాశయం నుంచి ఆంధ్ర కోటాగా వచ్చే నీటిని మొత్తం ఆయకట్టు సాగుకే కాకుండా నిల్వ ఉంచుకునేందుకు పది టీఎంసీల రిజర్వాయర్ నిర్మాణంతో మూడు మండలాల కరువు తీరుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మోహన్‌బాబు, నారాయణస్వామి, కేశవరెడ్డి, నాగరాజు, శరణప్ప, జగన్నాథరెడ్డి, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ. 145 కోట్ల పన్నుల వసూలు : ఆర్డీ

రాయదుర్గంటౌన్, జనవరి 6 : రీజనల్ పరిధిలో ఆస్తి పన్నులు రూ.255 కోట్లు లక్ష్యం ఉండగా ఇప్పటికి రూ.145 కోట్లు వసూలైనట్లు మున్సిపల్ ఆర్డీ రవీంద్రబాబు తెలిపారు. రీజనల్ పరిధిలో 57 శాతం పన్నులు వసూలయ్యాయన్నారు. గతేడాది జనవరితో పోల్చితే ప్రస్తుతం పన్నుల వసూలు ఐదు శాతం పెరిగాయన్నారు. రాయదుర్గం మున్సిపాల్టీలో 79 శాతం పన్నులు వసూలయ్యాయన్నారు.



మల్లనగుడి జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు



దర్గాహొన్నూరులో సంక్రాంతి సరుకులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి

35 ఏళ్లుగా జరగని అభివృద్ధి 3 ఏళ్లలో చేసి చూపించా : మంత్రి కాలవ

డీ హీరేహాళ్ జనవరి 6 : రాయదుర్గం నియోజకవర్గంలో 35 ఏళ్లుగా పాలించిన నాయకులు చేయలేని అభివృద్ధి టీడీపీ అధికారంలో తాను మూడేళ్లలోనే చేసి చూపించానని గృహ నిర్మాణశాఖ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. ఇందుకు ఏ ప్రతిపక్ష నాయకుడు చర్చకు వచ్చినా సిద్ధమన్నారు. శనివారం మల్లనగుడి, చెర్లోపల్లి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. మల్లనగుడిలో జరిగిన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఎన్నికల్లో రైతులకు చంద్రబాబు ఇచ్చిన ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ చేశామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ గ్రామం అభివృద్ధిలో వెనకబడిందన్నారు. నేను ఎమ్మెల్యే అయ్యాక రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి, ప్రత్యేకాధికారి పరంధామయ్య, ఎంపీడీవో శివయ్య, తహసీల్దార్ కుష్రూ, వన్నూరుస్వామి, ఎంపీపీ పాల్తూరి పుష్పావతి, హనుమంతరెడ్డి, నాగిళ్లరాజు, కాదలూరు మోహన్‌రెడ్డి, గంగాధర, సర్పంచ్ తిప్పేస్వామి, మారెన్న, వండ్రప్ప, శ్రీరాములు, మెండి మల్లికార్జున, అంగడిరాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే చెర్లోపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. మల్లనగుడిలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఇందులో లంబాడీ వేషధారణలో విద్యార్థులు చేసిన నృత్యం మంత్రిని విశేషంగా ఆకట్టుకుంది.

బొమ్మనహాళ్‌లో : ప్రతి పథకాన్ని పేదలకు అందించడమే లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం దర్గాహొన్నూరు, గోవిందవాడ గ్రామాల్లో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యకు దీటుగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని అన్నారు. ప్రతి కుటుంబానికి కావాల్సిన ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, మరుగుదొడ్లు, స్కాలర్‌షిప్‌లు అందిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, డ్వాక్రా రుణాల చెక్కులు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సనావుల్లా, తహసీల్దార్ శివయ్య, ఎంపీడీవో గంగన్న, ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు వాణి జగన్నాథరెడ్డి, సర్పంచ్ కేశప్ప, దేవేంద్రప్ప, ఎంపీటీసీ వేమన్న, నాయకులు కేశవరెడ్డి, బలరామి రెడ్డి, నారాయణ స్వామి, శరణప్ప, శివశంకర‌రెడ్డి, మోహన్, ఆనంద్, ముక్కన్న, మల్లికార్జున గౌడ పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : మండలంలోని మల్లాపురం, వేపరాల గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచ్‌లు సునీత, శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించి, సామూహిక సీమంతాలు చేశారు. రెండు గ్రామాలలో 30 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిమ్మక్క, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏడీఏ మద్దిలేటి, ఏవో విజయ్ జ్యోత్ కుమార్, ఐడబ్ల్యూఎంపీ పీవో శ్రీనివాసులు, పశువైద్యులు శిరీష, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నంద కిషోర్, గ్రామస్థులు సిద్ధప్ప, వన్నూరప్ప, జోగప్ప, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.



మల్లాపురంలో సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

కణేకల్లులో : జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని తుంబిగనూరు, గరుడచేడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గరుడచేడులో ఎంపీడీవో రెహనాబేగమ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభకు ఎంపీపీ షేక్ పాతిమాబీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజల నుంచి 52 అర్జీలు వచ్చాయి. తుంబిగనూరు గ్రామంలో తహసీల్దార్ వాణిశ్రీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభకు మండల కన్వీనర్ లాలెప్ప హాజరయ్యారు. 72 అర్జీలు ప్రజలు ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేపల్లి వెంకటేశులు, గరుడచేడు సర్పంచ్ ఆలేరి ప్రవీణ, వెలుగు ఏపీఎం సర్దానప్ప, ఏవో వినోద్, సీడీపీవో పార్వతి, విద్యుత్ ఏఈ భీమలింగ, హౌసింగ్ ఏఈ వాసంతి, ఉపాధి హామీ ఏపీవో దేవరాజు, ఎంఈవో బసవరాజుగౌడ్, ఎస్ఐ రామారావు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో : మండల పరిధిలోని పూలకుంట, రంగసముద్రం గ్రామాల్లో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలయ్య, కన్వీనర్ గిరిమల్లప్ప, ఆయా గ్రామ సర్పంచ్‌లు సావిత్రమ్మ, ముసలిరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఆవశ్యకతపై ర్యాలీ

కణేకల్లు, జనవరి 6 : మరుగుదొడ్ల ఆవశ్యకతపై మండలంలోని ఉడేగోళం గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. సాధనిక ప్రభుత్వ పాఠశాల నుంచి గ్రామ పురవీధుల్లో విద్యార్థులు బ్యానర్లు చేతపట్టి ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, సర్పంచ్ శివశంకర్, ఎంపీటీసీ లావణ్య, మారుతి, విద్యాకమిటీ ఛైర్మన్ రాజీవ్, మాజీ ఛైర్మన్ రామాంజనేయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయండి



ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతున్న ఆర్డీ

రాయదుర్గంటౌన్, జనవరి 6 : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ రవీంద్ర బాబు కోరారు. పురపాలక సంఘం కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో శనివారం ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పదికి పది పాయింట్లు సాధించే విధంగా కృషి చేయాలని కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, రవికుమార్, ఉమాపతి, ఆర్వో అమీర్ బాషా పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం పూజలు

రాయదుర్గంరూరల్, జనవరి 6 : మండలంలోని మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి, వడ్రవన్నూరులో అపులాపురం ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలయ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

బొమ్మనహాళ్‌లో : ప్రముఖ దేవర నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ స్వామి, సంతోష్‌కుమార్‌స్వామి, మురళి ఆధ్వర్యంలో స్వామివారికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేకాలంకరణ, ఆకుపూజలు చేశారు. వచ్చిన భక్తాదారులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.





ప్రత్యేక అలంకరణలో అపులాపురం, నేమకల్లు ఆంజనేయస్వాములు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చెన్నేకొత్తపల్లి, జనవరి 6 : మండలంలోని బసినేపల్లి క్రాస్ వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. ధర్మవరం పీఆర్‌టీ వీధికి చెందిన గంగాధర్ మిత్రులతో కలిసి ద్విచక్ర వాహనాల్లో పావగడకు వెళ్తున్నాడు. బసినేపల్లి వద్దకు రాగానే రోడ్డు పక్కన నిలిచివున్న ఎడ్లబండిని ప్రమాదవశాత్తు ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక వస్తున్న స్నేహితులు బాధితుడిని ధర్మవరం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి అనంతపురం, బెంగుళూరుకు తరలించినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి వేగవంతం

రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి పరిటాల సునీత

హంపాపురం(రాప్తాడు), జనవరి 6: టీడీపీ హయాంలోనే అభివృద్ధి వేగవంతమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి పరిటాల సునీత తెలిపారు. శనివారం హంపాపురం సర్పంచు గోపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 5వ విడుత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి మంత్రితో పాటు కలెక్టర్ వీరపాండ్యన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. గ్రామ శివార్ల నుంచి ఎద్దుల బండిపై సభా స్థలానికి వచ్చారు. ముందుగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. రూ.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.8 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనం, రూ.12 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయంను మంత్రి పరిటాల సునీత ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన గ్రామీణ పాలన అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. రైతులందరికీ రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీలు అందిస్తున్నారన్నారు. మహిళలకు నెలకు రూ.10 వేలు ఆదాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు రైతు రథం ట్రాక్టర్లు, సబ్సిడీ యంత్రాలు, డ్రిప్పు పరికరాలు అందించి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రజలకు అన్నిరకాల మౌళిక సదుపాయాలు కల్పించి గ్రామాలను అభివృద్ధిబాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం రైతులకు రైతు రథం ట్రాక్టర్లు, సబ్సిడీ యంత్రాలు పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జీలు పరిశీలించి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉత్తమ రైతులకు అవార్డులు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర పరిశీలకుడు రవికుమార్, జేడీఏ శ్రీరామమూర్తి, ఆర్డీఓ బాలానాయక్, మండల ఇన్‌చార్జి ధర్మవరపు మురళి, కన్వీనర్ నారాయణస్వామి, సీనియర్ నాయకులు నెట్టెం లక్ష్మినారాయణ, రామ్మూర్తినాయుడు, ప్రధాన కార్యదర్శి శీనయ్య, సర్పంచులు వెంకటరాముడు, శ్రీనివాసులు, వెంకటేష్, నాయకులు నాగరాజు, ప్రతాప్, గోపాల్, సోమభాస్కర్, శ్రీధర్, దనలక్ష్మి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


జన్మభూమి కార్యక్రమానికి ఎద్దుల బండిపై వెళ్తున్న మంత్రి సునీత


మాట్లాడుతున్న మంత్రి సునీత


హాజరైన ప్రజలు

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

కనగానపల్లి, జనవరి 6 : మండలంలోని తగరకుంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పరిటాల సునీత శ్రీకారం చుట్టారు. శనివారం జన్మభూమి-మాఊరులో పాల్గొన్న మంత్రికి గ్రామస్థుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. పలు శాఖలు ప్రదర్శించిన మందులు, డ్రిప్ పరికరాలపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తగరకుంట పాఠశాలలో వాలీబాల్ కోర్టు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ప్రహరీ నిర్మాణానికి హామీ ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.29 కోట్లతో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా రూ.7.50 లక్షలతో నిర్మించిన మూడు అంగన్‌వాడీ భవనాలు, రూ.5 లక్షల బీసీ కమ్యూనిటీహాల్‌తో పాటు రూ.32 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. పుల్లయ్యకుంటతండాకు రూ.86 లక్షలతో తారు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేయడంతో పాటు పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మగీత, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నెట్టెం వెంకటేశు, మాధవరాజు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.


తాటిచెర్లలో జరిగిన జన్మభూమి-మాఊరులో మాట్లాడుతున్న డ్వామా పీడీ జ్యోతిబసు

అనంతపురం రూరల్, జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డ్వామా పీడీ జ్యోతిబసు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కక్కలపల్లి, కురుగుంట, తాటిచెర్ల గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలను ఆయా గ్రామాల సర్పంచుల ఆద్వర్యంలో నిర్వహించారు. తాటిచెర్లలో జరిగిన కార్యక్రమానికి డ్వామా పీడీ జ్యోతిబసు, జెడ్పీటీసీ వేణుగోపాల్, ఎంపీపీ మాధవి, మాజీ మార్కెట్‌యాడ్ వైస్ చైర్మన్ పాముదాయి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులను, జాబ్‌కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, లక్ష్మినరసమ్మ, రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, శంకర్, మండల స్పెషల్ ఆఫీసర్ అరుణకుమారి, ఎంపీడీఓ ఓబులమ్మ, తహసీల్దార్ అన్వర్‌హుస్సేన్, ఏఓ వాసుప్రకాష్, ఎంఈఓ వెంకటస్వామి, హౌసింగ్ ఏఈ లోక్‌నాథ్ చౌదరి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు, జనవరి 6: మండల పరిధిలోని సనప, రంగంపేట గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మారెక్క ఆధ్వర్యంలో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనాథాచారి, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నారాయణ, హౌసింగ్ ఏఈ అహ్మద్, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, ఇరిగేషన్ జేఈ సుధాకర్, ఎంఈఓ నరసింహారెడ్డి, టీడీపీ కన్వీనర్ సూరి, డైరెక్టర్ కిష్టప్పచౌదరి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సంపూర్ణ గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎంఈఓ

అనంతపురం టౌన్, జనవరి 6 : 2022 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఈఓ వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం స్థానిక కృష్ణకళా మందిర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా జన్మభూమి కార్యక్రమంలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యతను గురించి ఆయన ఉపన్యసించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం కళా సంస్థ కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఇవి ఎంతగానో ఆకట్టుకున్నాయి. సమాచార శాఖ సూపర్‌వైజర్లు పుల్లయ్య, పీడీ నాగరాజు, నరసింహారెడ్డి, సాంస్కృతిక శాఖ కోఆర్డినేటర్ మురళి, పబ్లిసిటీ అసిస్టెంట్ ఫకృద్దీన్, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

'జన్మభూమి' అడ్డగింపు

అనంతపురం టౌన్, జనవరి 6 : నగరంలోని 49వ డివిజన్‌లో శనివారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. తమ డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సభావేదిక వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సభావేదిక అధ్యక్షురాలు, 49వ డివిజన్ కార్పొరేటర్ భూలక్ష్మి ఆందోళనకారులతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం నగర కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్లు అధికారులతో ఫోన్ ద్వారా నాయకులను మాట్లాడించారు. అధికారుల హామీతో సీపీఎం నాయకులు నిరసనను విరమించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్, సికిందర్, వలి, లక్ష్మిదేవి, నాగప్ప, జీవా, మున్ని, కసాపురం ఆంజనేయులు, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యం

చెన్నేకొత్తపల్లి, జనవరి 6: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ అంకే అమరేంద్ర, జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకటంపల్లి, ఓబుళంపల్లి గ్రామాల్లో అధికారులు, జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓబులంపల్లిలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యజ్జే శంకర్ గర్భిణులకు చీరలు, సారె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీడీఓ రామాంజనేయులు, తహసీల్దార్ నాగరాజు, ఏపీఎం నాగేంద్ర, పాల్గొన్నారు.

రామగిరి : మండలంలోని మాదాపురంలో సర్పంచ్ సురేంద్రనాయుడు అధ్యక్షతన శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తినాయుడు, ఎంపీటీసీ రామాంజనేయులు, ప్రత్యేకాధికారి వెంకటరావు, ఎంపీడీఓ పూలనరసింహులు, తహసీల్దార్ ఆదినారాయణ, ఎస్ఐ విజయ్‌కుమార్, ఏఓ ఉదయకుమార్, ఏపీఎం వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి

రాప్తాడు, జనవరి 6 : గ్రామాల్లో ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని హంపాపురం గ్రామంలో ఎస్‌వీఐటీ కళాశాల విద్యార్థులు గ్రామంలో పర్యటించి మరుగుదొడ్డిపై సర్వే చేపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మరుగుదొడ్లు తప్పనిసరిగా నిర్మించుకుని ఉపయోగించాలన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఐటీ కళాశాల ఏఓ పవన్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, పీడీ శ్రీనివాసనాయక్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీరు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాప్తాడు, జనవరి 6 : మండలంలోని గాండ్లపర్తి గ్రామానికి చెందిన గోళ్ళ సత్యమయ్య(50) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. గోళ్ళ సత్యయయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. శుక్రవారం సాయంత్రం చింత చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో వెన్నెముక విరిగింది. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శనివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందాడు. తహసీల్దార్ నాగభూషణం, స్థానిక టీడీపీ నాయకులు నివాళులర్పించారు.

నేడు మంత్రి సునీత రాక

అనంతపురం రూరల్, జనవరి 6: రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖా మంత్రి పరిటాల సునీత ఆదివారం అనంతపురం రూరల్ మండలంలో పర్యటిస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ చల్లా జయకృష్ణ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రామగిరిలో నేడు 5కే రన్

రామగిరి, జనవరి 6: రామగిరిలో ఆదివారం 5కే రన్‌ను సెర్ఫ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత ప్రారంభించనున్నారని టీడీపీ వర్గాలు తెలిపాయి. స్థానిక ఇండోర్ స్టేడియంలో ఉదయం 6 గంటలకు 5కే రన్ ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

శ్రీవారి సేవలో కలెక్టర్ సతీమణి


శ్రీవారిని దర్శించుకుంటున్న అండల్

కదిరిటౌన్, జనవరి 6 : పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి వారిని కలెక్టర్ వీరపాండ్యన్ సతీమణి అండల్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఈఓ వెంకటేశ్వరరెడ్డి, అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆలయంలో పూజలు నిర్వహించారు.

పంచాయతీ కార్యాలయంలో బొమ్మల ప్రదర్శన

నార్పల, జనవరి 6: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచు ఆకుల నాగలలిత ఆధ్వర్యంలో శనివారం బొమ్మల ప్రదర్శన నిర్వహించారు. పలు రకాల బొమ్మలను చిన్నారులకు చూపించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, లక్ష్మి, లలిత పాల్గొన్నారు.



సంక్షిప్తం

'పోరాటాలతో సీపీఐ బలోపేతం'

శింగనమల, జనవరి 6: గామాల్లో ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా పార్టీ బలోపేతం అవుతుందని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి నారాయణస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాటాడుతూ ఫిబ్రవరి 1, 2 తేదీల్లో అనంతపురంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోపాల్, చెన్నప్పయాదవ్, పోతన్న, వెంకటరెడ్డి, నూర్‌బాషా, రాజశేఖర్‌శెట్టి, పెద్దయ్య, గోవిందు, వెంకటరాముడు, రామాంజి మధు, సూరి పాల్గొన్నారు.

బస్టాండు పైపెచ్చులూడి బాలుడికి గాయాలు

శింగనమల, జనవరి 6: ఆర్టీసీ బస్టాండ్‌పైనున్న పెచ్చులూడి 1వ తరగతి విద్యార్థి మహబూబ్ బాషా గాయపడ్డాడు. మండల కేంద్రానికి చెందిన బీల్దారి సలీం కుమారుడు పాఠశాల వదలగానే బస్టాండ్‌కు రాగా పెచ్చులూడి పడటంతో గాపడ్డాడు. విద్యార్థిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

మండలస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

నార్పల, జనవరి 6: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజులో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో నార్పల జట్టు గెలుపొందింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పీఈటీ నాగేష్ పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

శింగనమల, జనవరి 6: అంగన్‌వాడీ సెంటర్లలో ఇస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు తప్పనిసరిగా తీసుకోవాలని సీడీపీఓ వనజ అక్కమ్మ కోరారు. శనివారం నారాయణవారిపల్లిలో అంగన్‌వాడీ సెంటర్‌లో సామూహిక సీమంతాలు, అన్నప్రాస కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, సర్పంచు నరసయ్య, ఆదినారాయణ, చితంబరదొర, గుర్రం లక్ష్మినారాయణ, ఏపీఎం నీలామణి, ఏఈఓ శైలజ, అంగన్‌వాడీ కార్యకర్తలు రేణుక, రమాదేవి పాల్గొన్నారు.

ప్రబలుతున్న జ్వరాలు

యల్లనూరు, జనవరి 6 : మండలకేంద్రంలో జ్వరాలు ప్రబలుతున్నాయి. పాతపేట, క్రిష్ణాపురం, బీసీ కాలనీల్లో జ్వరాలు ప్రబలుతున్నాయి. చలి, దగ్గుతో జ్వరాలు వస్తున్నాయి. స్థానిక ప్రభుత్వాసుపత్రి డాక్టర్ ఉన్నప్పటికీ జన్మభూమి కార్యక్రమానికి వెళుతుండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌ఎంపీల వద్దకు వెళ్లి వందలకు వందలు ఖర్చు చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి డాక్టర్‌ను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

పాడిపశువుల పెంపకంపై అవగాహన

యల్లనూరు, జనవరి 6 : మండలకేంద్రంలో శనివారం పాడిపశువుల పెంపకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన ఆధ్వర్యంలో మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు హాజరైన రైతులకు సర్టిఫికెట్‌తో పాటు నగదును అందిస్తామన్నారు.



జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న విప్, ఆలం, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు



పోలయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న రామలింగారెడ్డి

నిరుపేదల అభివృద్ధే సీఎం చంద్రన్న ధ్యేయం : విప్

నార్పల, జనవరి 6: రాష్ట్రంలోని నిరుపేదల అభివృద్ధే సీఎం చంద్రన్న ధ్యేయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యామినీబాల పేర్కొన్నారు. శనివారం మండలంలోని రంగాపురం, గూగూడు గ్రామాల్లో ఎంపీడీఓ సాల్మన్‌రాజ్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విప్‌తో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు హాజరయ్యారు. మొదట వారు గ్రామంలోకి రాగానే డప్పులువాయిస్తూ బాణసంచా కాలుస్తూ కిలోమీటర్‌మేర పూలవర్షం కురిపిస్తూ భారీగా స్వాగతంపలికారు. కార్యక్రమంలో విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందించిన ఘనత ఒక్క టీడీపీకే దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పథకాలను ప్రజల్లోకి తీసుకొస్తారన్నారు. అనంతరం వ్యవసాయాధికారి వెంకట్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన సబ్సిడీ ట్రాక్టర్లను, ఎన్టీఆర్ ఇళ్లను విప్, ఆలం పంపిణీ చేశారు. పలు ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.

టీడీపీలోకి చేరిన రంగాపురం పోలయ్య : కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్న రంగాపురం పోలయ్య విప్ యామినీబాల, ఆలం నరసానాయుడు సమక్షంలో 20మంది అనుచరులతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ చేస్తున్న అభివృద్ధిని చూసి తాను తాను పార్టీలో చేరానన్నారు. రంగాపురం, గూగూడు గ్రామాల్లో పలువురికి ఎన్టీఆర్ ఇళ్లు, స్థలాలు, రేషన్, పించన్లు తదితర వాటిపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీస్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ ఆలం శిరీషా, ఎంపీపీ అకుల అరుణ, స్పెషల్ ఆఫీసర్ డీఎంకే బాషా, తహసీల్దార్ శ్రీధర్‌బాబు, హౌసింగ్ ఏఈ జయచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోనాయక్, ఏపీఎం శ్రీనివాసులు, ఆలం వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, ప్రతాప్, తిప్పన్న, జాఫర్‌వలి, రాజన్న, సుభాష్, ఎర్నాగప్ప, బండి చంద్రమోహన్, సంజీవులు, సత్తి, సుధాకర్, వెంకటేష్, చంద్రబాబు, పూజారి, నరసింహులు, వెంకట నారాయణరెడ్డి, రంగాపురం శ్రీరాములు, రాఘవనాయుడు, దిగుమర్రి చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, బడప్రసాద్ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో : సంక్షేమ పథకాలను పేదవాడి ఇంటి ముందుకు టీడీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని జడ్పీటీసీ సభ్యుడు రామలింగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దయ్యాలకుంటపల్లి, రెడ్డిపల్లి గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీతో పాటు టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతినేని శ్రీదర్ బాబు, మండల కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు పలువురు వినతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రదీప్, తహసీల్దార్ రామక్రిష్ణయ్య, సర్పంచ్ రామానాయుడు, పెద్దప్ప లక్ష్మీనారాయణ, జొన్నారామయ్య, మల్లిఖార్జునరెడ్డి, గోవిందరెడ్డి, బోదనపాటి నాయుడు, సురేష్, మాజీ ఎంపీటీసీ పెద్దప్ప పాల్గొన్నారు

యల్లనూరులో : మండలంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చింతకాయ మంద, గొడ్డుమర్రి గ్రామాల్లో నిర్వహించారు. చింతకాయమందలో జరిగిన కార్యక్రమానికి నోడల్ అధికారి సోమశేఖర్ హాజరయ్యారు. చింతకాయమంద పంచాయతీలోని తిమ్మంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక, నాటక ప్రదర్శనలను మండల స్పెషలాఫీసర్ రాధాక్రిష్ణతో కలిసి తిలకించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

పుట్లూరులో : మండలంలోని గాండ్లపాడు, సూరేపల్లి, చాలవేముల గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. తహసీల్దార్ పుల్లన్న మాట్లాడుతూ జన్మభూమిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, ఏపీఓ గంగరాజు పాల్గొన్నారు.

గార్లదిన్నెలో : అర్హులైన పేదలకు టీడీపీతోనే న్యాయం జరుగుతుందని ఎంపీపీ జెన్నె నాగరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని కనుంపల్లి, శిరివరం గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి హీరానాయక్, తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి తారాచంద్రానాయక్, వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి, కన్వీనర్ జయరాం, సర్పంచులు నలపరెడ్డి, రామాంజనేయులు, సురేంద్రనాథ్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

శింగనమలలో : టీడీపీ పాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ అమృత అన్నారు. శనివారం మండలంలోని నాయనవారిపల్లి, నిదనవాడ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. మొదట ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై అధికారులు వివరించారు. నాయనవారిపల్లి రోడ్డు మంజూరుచేయాలని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సభలో అధికారుల రక్షకతడులు, పైపులు, మోటర్లు ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్‌ఆఫీసర్ ఆదినారాయణ, ఏఓ సత్యనారాయణ, ఏఈఓ శైలజ, భాస్కర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, గుర్రం లక్ష్మీనారాయణ, సూర్యప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బారే ఆదినారాయణ, ఆదెప్ప, సుధీర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సీడీపీఓ వనజ అక్కమ్మ, ఏపీఎంలు నీలామణి, హేమావతి,సర్పంచులు నరసయ్య, ఉమామహేశ్వరి, జెఈలు లత, ప్రసాద్, శ్రీనివాసులు, గంగాధర్, ఏపీఓ ఓబన్న, లక్ష్మిదేవి, డాక్టర్లు రమణనాయక్, వినోద్, క్రిష్ణవేణి, ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.



యల్లనూరు గ్రామసభలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నాయీ బ్రాహ్మణ మహాసభ పోస్టర్లు విడుదల

శింగనమల, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర మొదటి మహాసభ పోస్టర్లను సంఘం అడహక్ అధ్యక్షుడు ఎం ఆదినారాయణ పోస్టర్లు విడుదల చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యతతోపాటు సంక్షేమ పథకాల్లో కోటా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మునికుమార్, రాజు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని రాస్తారాకో

బుక్కరాయసముద్రం : ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు రాస్తారాకో చేపట్టారు. మండల కేంద్రంలోని అనంతపురం-తాడిపత్రి రహదారిపై గంటపాటు నిరసన తెలిపారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 24 సంవత్సరాలుగా అనేక ఆందోళనలు, పోరాటాలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. అనంతరం అందోళనచేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో నాగలింగం, ఓబిశేషు, రాజశేఖర్, సూరి, ఓబులపతి, దొడ్డెప్ప, వెంకటేశు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

షార్ట్‌సర్క్యూట్‌తో అరటి పంట దగ్ధం



కాలిపోయిన పంటను పరిశీలిస్తున్న అధికారులు

పుట్లూరు, జనవరి 6 : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో శనివారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అరటిపంట దగ్ధమైంది. రైతు చిన్న ఓబులరెడ్డి 2.5 ఎకరాల్లో అరటి పంటను పంటను సాగుచేశాడు. తోట నుంచి ఇంటికి వచ్చాక షార్ట్‌సర్క్యూట్ జరిగి పంట మొత్తం కాలిపోయిందని రైతు వాపోయాడు. పంటను ఎంపీఈఓ రామలక్ష్మి పరిశీలించారు.

తాడిపత్రి

రద్దుచేసిన బస్సు సర్వీసులను పునరుద్ధరించండి

తాడిపత్రిటౌన్, జనవరి 6 : తాడిపత్రి నుంచి వివిధ ప్రాంతాలకు రద్దుచేసిన 50 బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగిరెడ్డి శనివారం ఆర్టీసీ డీఎం నరేంద్రరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలకు వెళ్లే నాలుగు బస్సులు, కోవెలకుంట్ల మీదుగా విజయవాడకు వెళ్లే బస్సు, హైద్రాబాద్‌కు 8 గంటలకు వెళ్లే బస్సు, తిరుపతికి రాత్రిపూట రెండు బస్సులు రద్దుచేశారన్నారు. దీనివల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో రామిరెడ్డి, క్రిష్ణరంగయ్య, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, గోపాల్‌నాయుడు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.




నిట్టూరులో భారీ వర్షాలకు నీటమునిగిన పత్తి పంట, పుట్లూరులో దెబ్బతిన్న కళింగర పంట (ఫైల్ ఫొటో)

పరిహారం కోసం ఎదురుచూపు!

- రూ.కోటిన్నర నష్టపోయిన రైతులు
- నివేదికలకే పరిమితమైన అధికారులు
- నష్టాలు మిగిల్చిన వర్షాలు

తాడిపత్రి, జనవరి 6 : వర్షాలకు పంటలు నష్టపోయిన రెతుఉలు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. 2017 సంవత్సరం అక్టోబరు నెలలో కురిసిన వర్షాల దెబ్బకు వేరుశనగ, పత్తి, వరి, కొర్ర, కంది, అరటి తదితర పంటలు దెబ్బతిన్నాయి. 1000 హెక్టార్లకు పైగా పంటలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం సుమారు కోటిన్నర పైమాటే. రోజుల తరబడి పంటపొలాల్లో నీరు నిలవడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంటల సాగుకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందలేదు. జరిగిన నష్టంపై అధికారులు నివేదికలు తయారుచేసి పంపారు గానీ ఇంతవరకు పరిహారం మాట లేదు. ఉన్నదంతా ఊడ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు చేతిలో డబ్బుల్లేక ప్రభుత్వమిచ్చే పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు.

తాడిపత్రిరూరల్ : మండలంలో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు 235 హెక్టార్లలో వేరుశనగ, వరి, కొర్ర, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. సుమారు రూ.35లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపారు. కానీ ఇంతవరకు పరిహారం మాట లేదు

పెద్దపప్పూరు : అక్టోబరు నెలలో కురిసిన భారీ వర్షాలకు పలురకాల పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు 160 హెక్టార్లలో వేరుశనగ, కంది, వరి, కొర్ర, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం సుమారు రూ.30లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. వీటిపై నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపామన్నారు.

యాడికి : ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు మండలంలో 210 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. వీటిలో ముఖ్యంగా వేరుశనగ, పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది పంటలు భారీగా దెబ్బతిన్నాయి. అప్పట్లో అధికారులు దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి సుమారు రూ.25లక్షలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి నష్టపరిహారం అందకపోవడం గమనార్హం.

పెద్దవడుగూరు : వర్షాకాలంలో రైతులు సాగుచేసిన పత్తి, వేరుశనగ, జొన్న తదితర పంటలు నీట మునిగాయి. దాదాపు 772మంది రైతులకు చెందిన 372 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. రూ.13లక్షలకు పైగా పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. నెలక్రితం కేంద్ర బృందం సభ్యులు ముప్పాలగుత్తి గ్రామంలో ముంపునకు గురైన రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశంలో వర్షపునీరు రోజుల తరబడి పంటపొలాల్లో నిల్వ ఉండడంతో ఆర్థికంగా నష్టపోయామని, ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకొన్నారు.

పుట్లూరు : మండలంలో అక్టోబరు నెలలో కురిసిన భారీ వర్షాలకు పలు పంటలు నీటిపాలయ్యాయి. హార్టికల్చర్‌కు సంబంధించి అరటి, కళింగర, కూరగాయలు, పూలతోటలు పూర్తిగా నీళ్లలో కొట్టుకుపోయాయి. మొత్తం 110మంది రైతులకు చెందిన 70 హెక్టార్లలో నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. వ్యవసాయశాఖకు సంబంధించి 20మంది రైతులకు చెందిన 24 హెక్టార్లలో పంటనష్టం జరిగినట్లు అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు.

యల్లనూరు : మండలంలో గత అక్టోబరు నెలలో కురిసిన భారీవర్షాలకు వివిధ పంటలకు సంబంధించి 80 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. అధికంగా దెబ్బతిన్న వాటిలో మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, పెసర, మినుము వంటి పంటలు ఉన్నాయి. మొక్కజొన్న పంట వర్షానికి కిందపడిపోవడంతో కంకులన్నీ నేలరాలి పూర్తిగా దెబ్బతిన్నాయి. హార్టికల్చర్‌తో పాటు కలిసి సుమారు రూ.12-15 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు అధికారులు నివేదికలు పంపామన్నారు.

దిగుబడులు ఆశజనంగా రాలేదు
లక్ష్మీనారాయణ, బుర్నాకుంట



తాను 12 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశా. అధిక వర్షాల వల్ల పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో దిగుబడులు ఆశాజనకంగా రాలేదు. దీంతో ఆర్థికంగా నష్టపోయాను. పంట సాగు కోసం రూ.లక్షలు వెచ్చించాను. కేవలం ఎకరాకు 3 క్వింటాళ్ల మేర దిగుబడి వచ్చింది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

ఎమ్మెల్యే సమాచారం

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

తాడిపత్రి

బీహెచ్ మహల్ : మాతంగి (సెల్ ఫోన్ :08558 222772)
లక్ష్మీనారాయణ : ఎంసీఏ (సెల్‌ఫోన్: 984895 7005)
విజయలక్ష్మి: సప్తగిరి ఒక్క క్షణం (సెల్‌ఫోన్: 08558- 223078)
వరలక్షి: రాజా ది గ్రేట్ (సెల్‌ఫోన్:08558- 223078),
జయలక్ష్మి: టూ కంట్రీస్ (సెల్‌ఫోన్: 08558- 223078)
సాయి తేజ: హలో (సెల్‌ఫోన్: 08558 -221100),
దాదా: ఆక్సిజన్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	30
పచ్చిమిర్చి	15	బీన్స్	30
వంకాయలు	15	కాకర	34
లావుమిర్చి	30	మొట్టికాయలు	36
ఎర్రగడ్డలు	40	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	15	బీట్‌రూట్	30
బెండ	30	క్యారెట్	50

చికెన్ ధరలు

మటన్	440
చికెన్	170
నాటుకోడి	300
చేపలు	120
కోడిగుడ్లు (100)	445

గ్యాస్ సమాచారం

ఇండెన్	340
హెచ్‌పీ గ్యాస్	330

వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రిటౌన్, జనవరి 6 : పట్టణంలోని శ్రీకృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం వృద్ధులకు అన్నదానం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని శ్రీనివాసపురానికి చెందిన హరివరణ్‌చరణ్‌రెడ్డి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు వరప్రసాద్‌రెడ్డి, రమాదేవిలు వృద్ధులకు అన్నదానం చేశారన్నారు.

పాఠశాలలో స్వచ్ఛభారత్

తాడిపత్రిరూరల్, జనవరి 6 : మండలంలోని పెద్దపొలమడ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణలో చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ హరినారాయణరెడ్డి, ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృపావతి, హబీబ్, విద్యార్థులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న రమేష్బబు

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

యాడికి, జనవరి 6 : మండలకేంద్రంలోని పలు రేషన్ దుకాణాల్లో టీడీపీ నాయకుడు బాలారమేష్‌బాబు శనివారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తోందని, లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శంకర, నరసింహ, శ్రీరంగ, సందీప్, చలపతి, రహంతుల్లా పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయానికి ఎమ్మెల్యే విరాళం

తాడిపత్రి, జనవరి 6 : పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి శనివారం సాయంత్రం ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి రూ.2,41,100 విరాళంగా అందచేశారు. ఆయన మాట్లాడుతూ 2018 జనవరి 1 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తనను కలిసే అధికారులు, అనధికారులు పూలు, పండ్లు, బొకేలకు చేసే వ్యయం మొత్తాన్ని అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళంగా ఇవ్వాలని కోరానన్నారు. తన సూచనకు స్పందించి పెద్దమొత్తంలో డబ్బును విరాళంగా అందచేశారన్నారు. మూడు సంవత్సరాలుగా జనవరి 1వ తేదీన వచ్చే మొత్తాన్ని విరాళంగా అందచేస్తున్నానన్నారు. ఇందుకు సంబంధించి హుండీని ఏర్పాటుచేశామన్నారు. గతంలో అయ్యప్ప దేవాలయం నిర్మాణం కోసం రూ.40లక్షలను అందచేసినట్లు తెలిపారు. 11 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న దేవాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



కమిటీ సభ్యులకు విరాళం అందచేస్తున్న ఎమ్మెల్యే జేసీ

దేవర కార్యక్రమాలపై సమావేశం



రచ్చకట్టపై చర్చిస్తున్న గ్రామ పెద్దలు

యాడికి, జనవరి 6 : మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవర 9, 10 తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా కార్యక్రమాలపై శనివారం రచ్చకట్టపై గ్రామపెద్దలు సమావేశమయ్యారు. ఏయే కార్యక్రమం ఎప్పుడు ఎలా నిర్వహించాలనేది గ్రామస్థులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో గ్రామపెద్దలు బాలారమేష్‌బాబు, బాలాజీ చంద్రశేఖర్‌చౌదరి, జానపాటి రాజు, మద్దాల సుబ్రమణ్యం, కలమడి రామ్మూర్తి, తాంద్ర శ్రీనివాసులు, మౌలాలి పాల్గొన్నారు.

కిశోర వికాసంపై బాలికలకు అవగాహన

తాడిపత్రిటౌన్, జనవరి 6 : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి అధ్యక్షతన కౌమార దశలో ఉన్న బాలికలకు కిశోర వికాసంపై అవగాహన కల్పించారు. లైజన్ ఆఫీసర్ బృంద మాట్లాడుతూ మహిళలకు లైంగిక వేధింపులకు గురైనపుడు డయల్ 100, 181, 1098 సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీజీటీలు హాజరున్, రాజేశ్వరి, దీప్తి, కళ్యాణి, పుష్పలత, వసతి గృహాల వార్డెన్లు శ్రీలక్ష్మి, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రూ.1000కే గ్యాస్ కనెక్షన్

పెద్దవడుగూరు, జనవరి 6 : రేషన్‌కార్డు కలిగినవారికి దీపం కనెక్షన్ కింద రూ.1000కే రెగ్యులేటర్, గ్యాస్ సిలిండర్‌ను ఇస్తున్నట్లు శివప్రసాద్ ఇండియన్ గ్యాస్ యాజమాని సూర్యప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో పొగలేని గ్రామాలను తయారుచేసేందుకు అతి తక్కువ ధరకే అందిస్తున్నామన్నారు.

నేడు 5కే రన్

తాడిపత్రిటౌన్, జనవరి 6 : పట్టణంలో ఆదివారం 5కే రన్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. నందలపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు 5కే రన్ ఉంటుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇద్దరు మట్కాబీటర్ల అరెస్టు

తాడిపత్రిటౌన్, జనవరి 6 : పట్టణంలోని క్రిష్ణాపురం జీరో రోడ్డులో మట్కా నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్టుచేసి వారినుంచి రూ.45,590 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడిచేసి మట్కా రాస్తున్న పుట్లూరుకు చెందిన చెన్నప్పనాయక్, జీరోరోడ్డుకు చెందిన సాయిప్రసాద్‌రెడ్డిలను అరెస్టు చేశామన్నారు.

గేట్ రుసుం తగ్గించాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తాడిపత్రిటౌన్, జనవరి 6 : పట్టణంలో చిరువ్యాపారుల నుంచి వసూలు చేసే గేట్ రుసుం తగ్గించాలని శనివారం సీపీఐ నాయకులు మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణకు వినతిపత్రం ఇచ్చారు. కొన్నిరోజుల క్రితం గేట్ రుసుం తగ్గించి, తిరిగి మళ్లీ ఎక్కువ వసూలు చేస్తున్నారన్నారు. దీనివల్ల చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవి, సహాయ కార్యదర్శి రామ్మోహన్, ఉమాగౌడ్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

యల్లనూరు, జనవరి 6 : మండలంలోని గొడ్డుమర్రిలో శనివారం వాహనాలు తనిఖీ చేసినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. హెల్మెట్లు, రికార్డులు, లైసెన్సులేని 15 వాహనాలకు రూ.2,200 జరిమానా విధించామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి



చిట్టూరులో ఇరుసు ఎత్తుతున్న యువకుడు

మీకోసం ప్రభుత్వం ఎంత ఖర్చుపెడుతోందో తెలుసా!

ప్రజలను ప్రశ్నించిన ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం మీకోసం ఎంత ఖర్చుపెడుతోందో తెలుసా. సభకు హాజరైన ఏ ఒక్కరైనా సమాధానం చెప్పండి చూద్దాం... అంటూ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రజలను సూటిగా ప్రశ్నించారు. పట్టణంలోని 21, 22వ వార్డుల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వమించారు. ఎమ్మెల్యే సంధించిన ఈ ప్రశ్నతో పాటు పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రజలు మౌనంగా ఉండిపోయారు. మీకు తెలియకపోవడం వల్లే ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నిధులను వృథా చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కిలో రూ.26.30 ఖర్చుచేసి ప్రజలకు కిలో రూపాయికి బియ్యాన్ని అందచేస్తోందన్నారు. ఈ బియ్యాన్ని అనేకమంది సద్వినియోగం చేసుకోకుండా వ్యాపారులు, దళారులకు కిలో రూ.14-15లకు విక్రయించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అనేక సబ్సిడీలు కూడా దుర్వినియోగమవుతున్నాయని తెలిపారు. పలురకాల ధరలు పెరగడానికి కూడా సబ్సిడీలేనన్నారు. పేదప్రజలకు సబ్సిడీలతో కూడిన పథకాలను అమలు చేసి వారిని అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మరోవైపు పించన్ల రూపంలో వేలకోట్ల రూపాయలు వ్యయం చేస్తోందన్నారు. కానీ తమకు వచ్చిన సబ్సిడీలను సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే పేదరికం నుంచి ప్రజలు బయటపడడం లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిఒక్కరికీ ఇల్లు ఉండాలన్న ఉద్దేశంతో లక్షలాది రూపాయల సబ్సిడీతో ఇళ్లు నిర్మించే ప్రయత్నం చేస్తోందన్నారు. గతంలో ప్రభుత్వం నిర్మించిన అనేక ఇళ్లలో లబ్ధిదారులు కాకుండా ఇతరులు ఉంటున్నారన్నారు. అప్పట్లో లబ్ధిపొందిన వారు వాటిని ఇతరులకు విక్రయించి తిరిగి ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటుండడం దురదృష్టకరమన్నారు. పట్టణంలోని టైలర్స్‌కాలనీ, చేనేతకాలనీలతో పాటు పలు కాలనీలు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాలనీలేనన్నారు. అక్కడ ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారని ప్రశ్నించారు. వీరందరూ ఏదో ఒక రూపంలో తిరిగి ఇళ్లు పొందే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా, కమిషనర్ శివరామక్రిష్ణ, సీడీపీఓ శశికళ, మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ భోగతి నారాయణరెడ్డి, గన్నెవారిపల్లి సర్పంచ్ చింబిలి వెంకటరమణ, సూపర్‌వైజర్ సరోజ, టీడీపీ నాయకులు డీవీకుమార్, ఎస్వీ రవీంద్రారెడ్డి, కౌన్సిలర్లు పద్మావతి, నూర్జహాన్ పాల్గొన్నారు.

యాడికిలో : అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ వేలూరు రంగయ్య తెలిపారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నిట్టూరు, చిక్కేపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించారు. సభల్లో ఎంపీపీ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని, ప్రజాసంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యోగానందరెడ్డి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఏపీఓ మద్దిలేటి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రవీణ్‌కుమార్, ఏఓ లీనావసుంధర, డాక్టర్ నాగేంద్ర, సర్పంచులు తిరుపాలమ్మ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

నేడు లక్షుంపల్లిలో : మండలంలోని లక్షుంపల్లి గ్రామంలో ఆదివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి తెలిపారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం వద్ద నుంచి జన్మభూమి-మాఊరు సందర్భంగా 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

పెద్దవడుగూరులో : మండలంలోని ఏ తిమ్మాపురం, చిట్టూరు, చిన్నవడుగూరు గ్రామాల్లో శనివారం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటాచలపతి, డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ దేవమ్మ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక : మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని నార్త్‌కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ జడ్వీ రమణారెడ్డి, ఎంపీపీ దేవమ్మ తెలిపారు.

తాడిపత్రిటౌన్‌లో : పట్టణంలోని హరిజనవాడ, క్రిష్ణాపురం జీరో రోడ్డులో శనివారం అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అధికారులు వివరించారు.



స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న ఎస్ఐ



ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

అనంతపురం కార్పొరేషన్, జనవరి 6 : ప్రజల భాగస్వామ్యంతోనే ఆహ్లాద అనంతగా రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని పీస్ మెమోరియల్ హాల్ ఎదుట జరుగుతున్న ఉద్యానవనం, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ ఇతర నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జరిగిన శ్రమదానంలో ఆయన మేయర్ స్వరూప, కమిషనర్ మూర్తి, కార్పొరేటర్లు, విద్యార్థులతో కలసి పాల్గొన్నారు. పార్కులో మొక్కలు నాటి పిచ్చి మొక్కలు తొలగించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు ఆదినారాయణ, కార్పొరేటర్లు రహమత్‌బీ, సరళ, కో ఆప్షన్ సభ్యులు కృష్ణకుమార్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప

IN THE COURT OF THE HON'BLE Ist. ADDL. DISTRICT JUDGE : CUM : MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL :: KURNOOL

M.V.O.P. No. 313/2015

1. B. Obula Reddy & an Other ....Petitioners.

V/s.

1. Kurupati Ranganayakulu And 2 Others ....Respondents.

NOTICE TO RESPONDENT NO.3

K. Venkatesh, S/o. K.Obuleshu, Major, Driver of Crime Vehicle, R/o. 3/117-A, Gannevaripalli Village, Tadipatri Mandal, Anantapur Dist.

Where as the petitioner has filed said case against you for compensation under M.V. Act. If you have any objections for the same may appear either in person or through advocate on 19-01-2018 at 10-30 A.M. before the said court, failing which the matter will be decided in your absence.

Sri. M.L. Srinivasa Reddy,
Advocate, Cell: 94402 90266
Kurnool Dist., A.P.
Advocate for petitioner.

అనంతపురం

విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

అనంతపురం రూరల్, జనవరి6 : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఓసీ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సప్తగిరిసర్కిల్ వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యకు కారణమైన వారిపై ఇప్పటి వరకూ ఎలాంటి కేసులు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్రాజయవర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు మురారి రాము, నాయకులు సమరసింహారెడ్డి, కార్తీక్, బసిరెడ్డి, వివేక్‌రెడ్డి, చెన్నారెడ్డి, గోపీకృష్ణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న పద్మానాభరెడ్డి

అనంతపురం వైద్యం, జనవరి 6 : రాఘవేంద్ర బీ ఫార్మసీ కళాశాల చైర్మన్ పద్మనాభరెడ్డి జన్మదిన వేడుకలను రాప్తాడు మండల పరిధిలోని మరూరు గ్రామం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు, తమ కుటుంబ సభ్యుల సమక్షంలో రైపర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన సతీమణి మాధవి, ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, కో ఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, రైపర్ హెల్పింగ్ హ్యాండ్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నవభారత్‌లో 'వెజిటబుల్ డే'



కూరగాయల మాస్క్‌లు ధరించి వివరిస్తున్న చిన్నారులు

అనంతపురం టౌన్, జనవరి 6 : కళ్యాణదుర్గం రోడ్డులోని నవభారత్ పాఠశాలలో శనివారం వెజిటబుల్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రకాల కూరగాయల మాస్క్‌లను ధరించగా, మరికొందరు చిన్నారులు పలు రకాల కూరగాయలను సేకరించి, వాటిని ప్రదర్శించడతోపాటు వాటి ఆవశ్యకతను గురించి వివరించారు. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అనిత విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శశిభూషణ్, హైస్కూల్ హెచ్ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలో నేడు విద్యుత్ అంతరాయం

అనంతపురం రూరల్, జనవరి6 : విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ టీ-1,2 ఏడీఈలు శ్రీనివాసులు, అనంతయ్య తెలిపారు. టౌన్-1 పరిధిలోని పాతవూరు, సంగమేష్ సర్కిల్, కలెక్టర్ ఆఫీస్, అనంతసాగర్ కాలనీ, పెన్నార్‌భవన్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఉండదన్నారు. అలాగే టౌన్-2 పరిధిలోని రామ్‌నగర్ ఎక్స్‌టెన్షన్, కొవ్వూరునగర్, తెలుగుదేశం పార్టీ కార్యాలయం, రామ్‌నగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

అనంతపురం రూరల్, జనవరి6 : పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నగరంలోని 19, 30, 31 డివిజన్‌లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నగరంలో 50 డివిజన్లలో మౌళిక వసతులు అర్హులైన పేద ప్రజలకు రేషన్‌కార్డులు, ఇంటిపట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏ నియోజకవర్గంలో ఇవ్వని విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 13,500 రేషన్‌కార్డులు ఇచ్చామన్నారు. డ్వాక్రా మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాళ్లు నిర్మించామన్నారు. అనంతరం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

పలువురికి చంద్రన్న బీమా బాండ్లను, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. చిన్నపిల్లలకు బాలామృతాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మూర్తి, నోడల్ అధికారి దుశ్యంత్, అదనపు కమిషనర్ కృష్ణమూర్తి, డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు రహమత్‌బీ, బల్లా పల్లవి, ఆదినారాయణ, లక్ష్మిరెడ్డి, హేమలత, సరిపూటి రమణ, సీసాల శీన, పద్మావతి, బంగిసుదర్శన్, రాధాదేవి, విజయశ్రీ, సరళ, కో-ఆప్షన్ సభ్యులు చంద్రశేఖరయ్య, కృష్ణకుమార్, మున్వర్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

అనంతపురం కార్పొరేషన్, జనవరి 6 : ప్రజల భాగస్వామ్యంతోనే ఆహ్లాద అనంతగా రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని పీస్ మెమోరియల్ హాల్ ఎదుట జరుగుతున్న ఉద్యానవనం, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ ఇతర నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జరిగిన శ్రమదానంలో ఆయన మేయర్ స్వరూప, కమిషనర్ మూర్తి, కార్పొరేటర్లు, విద్యార్థులతో కలసి పాల్గొన్నారు. పార్కులో మొక్కలు నాటి పిచ్చి మొక్కలు తొలగించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పార్కును త్వరలోనే అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు ఆదినారాయణ, కార్పొరేటర్లు రహమత్‌బీ, సరళ, కో ఆప్షన్ సభ్యులు కృష్ణకుమార్, మున్వర్, టీడీపీ నాయకులు తాజుద్దీన్, నిట్‌కాన్ చంద్ర, వెంకట్రామిరెడ్డి, స్వామిదాస్, రాయల్‌కొండయ్య, ఐటీఐ కళాశాల, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప

హెచ్‌వీడీఎస్ పథకాన్ని త్వరితగతిన చేపట్టండి

అనంతపురం రూరల్, జనవరి6 : రాష్ట్ర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న హెచ్‌వీడీఎస్ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా త్వరితగతిన చేపట్టాలని జిల్లా పండ్ల తోటల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం విద్యుత్‌శాఖ ఎస్ఈ వరకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అనంతరాముడు, గౌరవాధ్యక్షులు కొండమనాయుడు, వైస్ ప్రెసిడెంట్ నారప రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

మదరసాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి: పీఓ

అనంతపురం అర్బన్, జనవరి6 : మైనార్టీ విద్యార్థులకు మంచి చదువు అందించి వారి జీవితాలను బాగుపరచడానికి ఏర్పాటు చేసిన మదరసాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మదరసాలలో పనిచేస్తున్న వాలంటీర్లకు బోధనా మెలకువలపై అవగాహన కల్పించడానికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రశాంతి జిల్లా సమాఖ్యలో శనివారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు పీఓ పాల్గొని మాట్లాడుతూ ఇతర పాఠశాలల మాదిరిగానే మదరసాలలో కూడా విద్యా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. పేద మైనార్టీ విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలని ప్రభుత్వం ఆశిస్తున్నాదన్నారు. ఇందుకోసం మదరసాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో అలెస్కో బాలమురళీ, ఏఎంఓ జయచంద్రనాయుడు, అసిస్టెంట్ ఏఎంఓలు ఆరీఫ్, శ్రీరామిరెడ్డి, అసిస్టెంట్ అలెస్కో ఆనంద్‌భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

అనంతపురం అర్బన్, జనవరి 6 : నగరంలోని రుద్రంపేటలోని చైతన్య పాఠశాలలో శనివారం దంత వైద్యశిబిరం నిర్వహించారు. దంత వైద్యుడు ఆంజనేయులు పాల్గొని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. అలాగే దంత పరిరక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై పిల్లలకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్‌నాయుడు, వీరేష్, డీన్స్ రాధాకృష్ణ, ఇర్షాద్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను పటిష్టపరచాలి

అనంతపురం సప్తగిరి సర్కిల్, జనవరి 6: ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టి ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టపరచాలనే డిమాండ్‌తో ఆందోళనలు చేపట్టనున్నట్లు రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక సాయినగర్‌లోని ఆర్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరువు జిల్లాను ప్రత్యేక దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50శాతం ఫీజులు రాయితీ ఇవ్వాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. విద్యాహక్కు చట్టం పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 1



మాట్లాడుతున్న నాగరాజు

ప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడామైదానం, విద్యుత్ సదుపాయాలు కల్పించడంతో పాటు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న ప్రైవేటు, కార్పొరేట్, ప్రభుత్వ, ఎయిడెడ్ అన్ని విద్యాసంస్థల బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌యాదవ్, జాతీయ ఉపాధ్యాయులు రామతీర్థ, కిరణ్‌కుమార్, చక్రధర్‌యాదవ్, నాయకులు వసికెర రమేష్, బాలరాజు, రామాంజనేయులు, ముత్యాలప్ప, కుంచెం రమేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మార్పు బాలకృష్ణమ్మ సంస్మరణ సభ నేడు

అనంతపురం అర్బన్, జనవరి6 : ఉపాధ్యాయ ఉద్యమ యోధుడు మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాష్ట్ర స్థాయి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్(హెచ్) జిల్లా అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ సమావేశపు మందిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రుల దినోత్సవంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు

అనంతపురం సెంట్రల్, జనవరి6 : తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలో శనివారం జరిగిన అంతర్జాతీయ దళిత, ఆఫ్రికన్, గిరిజనుల పట్టభద్రుల దినోత్సవంలో జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పాల్గొననున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు రోశన్న, అధికారి లక్ష్మానాయక్ తెలిపారు. తుడి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగిందన్నారు. సంస్థ సభ్యులు, ప్రధాన కార్యదర్శి భారతీ ప్రభు, పోషకులు క్రీస్తుదాస్ పట్టభద్రులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ధృవీకరణ పత్రం, పట్టభద్రుల వస్త్రాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్లు రాధిక, రామాంజులురెడ్డి, శ్రీకర్ పాల్గొన్నారు.

21న గిరిజన మహా గర్జన

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 6: బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 21వ తేదీన భారీ గిరిజన మహా గర్జన నిర్వహించనున్నట్లు గిరిజన జేఏసీ నగర అధ్యక్షుడు గుజ్జల బెల్లం సూరి తెలిపారు. శనివారం స్థానిక అశోక్‌నగర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై ఈ నెల 21న ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించే గిరిజన మహా గర్జన విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గిరిజన జేఏసీ నాయకులు రవీంద్రనాయక్, కాలేనాయక్, సాకే సుబ్బారాయుడు, నారాయణస్వామినాయక్, మణికంఠ, రాజశేఖర్, పోతులయ్య, లక్ష్మన్ పాల్గొన్నారు.

ఇర్షాద్ అహ్మద్‌కు అభినందనలు



ప్రిన్సిపాల్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఇర్షాద్

అనంతపురం అర్బన్, జనవరి6 : జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వక్తృత్వపు పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఇర్షాద్ అహ్మద్ ప్రథమ బహుమతి సాధించారు. రూ.10 వేలు, ప్రశంసాపత్రం ప్రభుత్వం తరుపున అందుకున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం కళాశాలలో విద్యార్థి ఇర్షాద్ అహ్మద్‌ను ప్రిన్సిపాల్ రంగస్వామి, వైస్‌ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అధ్యాపకులు జనార్ధనరెడ్డి, శ్రీరామ్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు అభినందించారు.

ఫార్మా డీ విద్యార్థులకు న్యాయం చేస్తాం

అనంతపురం వైద్యం, జనవరి6 : ఫార్మా డీ విద్యార్థులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శనివారం ఫార్మా డీ అభ్యర్థులు తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి వారికి మద్దతు తెలిపి ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాస్‌తో ఫార్మా డీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 22వ తేదీన డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్‌తో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థలో ఫ్లెక్సీల రగడ

- టీపీఎస్ అనుచితంగా మాట్లాడడంటూ కార్పొరేటర్లు ఆగ్రహం
- నిబంధనల మేరకే ఫ్లెక్సీల తొలగించామంటున్న అధికారులు
- కమిషనర్ ఛాంబర్‌కు పంచాయతీ
- కమిషనర్ చొరవతో సమసిన వివాదం



అనంతపురం కార్పొరేషన్, జనవరి 6 : నగరపాలక సంస్థలో ఫ్లెక్సీల తొలగింపు వివాదానికి తెర లేపింది. ఈ వ్యవహారం కాస్తా టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్పొరేటర్ల మధ్య తీవ్ర స్థాయి వాగ్వాదానికి దారితీసింది. చివరికి కమిషనర్ మూర్తి చొరవ తీసుకోవడంతో సమస్య సర్దుమణిగింది. ఈ ఘటన నగరపాలక సంస్థలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని 5వ రోడ్డులో శుభాకాంక్షలు చెబుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. అయితే ఫ్లెక్సీలను ఇష్టారాజ్యంగా చింపడమేకాకుండా, ఓ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ మహిళా కార్పొరేటర్‌తో ఫోన్‌లో అనుచితంగా మాట్లాడాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కార్పొరేటర్లు విజయశ్రీ, రాధాదేవి, హేమలత, లక్ష్మిరెడ్డి, సరిపూటి రమణ, మరి కొందరు ఫ్లెక్సీల తొలగింపుతోపాటు, అనుచితంగా మాట్లాడటంపై ఏసీపీ ఇషాక్‌ను, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ వినయ్‌ను నిలదీశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. నిబంధనల మేరకే ఫ్లెక్సీల తొలగింపు జరుగుతోందని పేర్కొన్నారు. విషయం కమిషనర్ మూర్తి వరకు చేరింది. వేడుకలు ముగిసిన తర్వాత ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశించామని ఇరువర్గాల వారికి సర్దిచెప్పి పంపడంతో సమస్య సర్దుమణిగింది.

అడవులకు నిప్పుపెడితే ఆరేళ్ల జైలు : డీఎఫ్ఓ

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి6 : అడవులకు నిప్పుపెడితే ఆరేళ్ల జైలు శిక్ష తప్పదని డీఎఫ్ఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయిలో పచ్చతోరణం పథకం నిర్వహించాలని డీఎఫ్ఓ తెలిపారు. శనివారం స్థానిక డీఎఫ్ఓ కార్యాలయంలో అటవీశాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పచ్చతోరణం పథకం భాగంగా వనసురక్ష, వనవికాసం, వనసేవ, వనసంపద, అటవీ అగ్ని నివారణ చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటవీ చట్టం ప్రకారం అడవికి నిప్పు పెట్టినా... చెట్లు నరికినా నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి ఆరేళ్ల జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రతి నర్సరీలలో మొక్కలను పెంచి అందుబాటులో ఉంచాలన్నారు. నీరు-చెట్టు, వనం-మనంలో చేపట్టిన కార్యక్రమాలను మార్చిలోపు పూర్తి చేయాలన్నారు. అడవి జంతువుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిన బాధితుల వివరాలను అందజేస్తే నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. ఈ సమావేశంలో సోషియల్ డీఎఫ్ఓ వెంకటరమణ, సబ్ డీఎఫ్ఓ శ్యామూల్, ఎఫ్ఆర్ఓలు సూర్యచంద్రరాజు, రామ్‌సింగ్, మురళీధర్, వేణుగోపాల్, సుబ్బారెడ్డి, ఎఫ్ఎస్ఓలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్ఓ చంద్రశేఖర్

కులాల మధ్య రాజకీయ పార్టీల చిచ్చు

- విశాఖపట్నం శారదా మఠం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి

అనంతపురం టౌన్, జనవరి 6 : రాజకీయ పార్టీలు తమ స్వలాభంకోసం కులాల మధ్య చిచ్చు పెడుతున్నాయని విశాఖపట్నం శారదా మఠం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. ధర్మపరిరక్షణ కోసం ప్రారంభించిన పర్యటనలో భాగంగా అనంతకు వచ్చేసిన ఆయన శనివారం అంబేద్కర్ నగర్ హరిజనవాడలోని రామాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హిందూతత్వం అభివృద్ధి చెందాలంటే దళితవాడల్లో ఆలయాల స్థాపన జరగాలన్నారు. కేవలం బ్రాహ్మణులు మాత్రమే అర్చకులుగా కాకుండా అన్ని మతాలవారూ అర్చకులుగా మారి పూజలు నిర్వహించగల సాంప్రదాయం రావాలన్నారు. భగవంతుని సేవకు అందరూ అర్హులేనన్నారు. ఈసందర్భంగా హరిజనవాడలోకి మఠాధిదిపతి రావడం పట్ల స్థానిక హరిజనులంతా హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం మారుతీనగర్‌లోని రామాలయానికి చేరుకుని స్వామి వారు పీఠ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు శ్రీకాంత్, స్వామివారి వ్యక్తిగత అర్చక బృందం, భక్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్వరూపానందేంద్ర సరస్వతి



రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న స్వామీజీ

సంక్షిప్తం

వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు



ఆలపిస్తున్న బెంగుళూరు సిస్టర్స్

అనంతపురం టౌన్, జనవరి 6 : నగరంలోని మొదటి రోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో విజయవాణి సంగీత కళానిలయం ఆధ్వర్యంలో శనివారం త్యాగరాజ ఆరాధనోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం త్యాగరాజస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పంచరత్న గాన సేవలు నిర్వహించారు. సాయంత్రం బెంగుళూరు సిస్టర్స్‌చే కర్ణాటక శాస్త్రీయ సంగీత కచేరీ నిర్వహించారు. హంసనాదరాగంలో బంటురీతికొలువు, రీతిగౌళరాగంలో నన్ను విడచి కదలకురా, శంకరాభరణ రాగంలో ఎందుకు పెద్దలవలె అనే త్యాగరాజ కృతులు అందరిని అలరించాయి. కార్యక్రమంలో భవానీశంకర్, మొదలి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మార్చి నెలాఖరు వరకూ నీరివ్వాలి

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి6 : మార్చి నెలాఖరు వరకూ పీఏబీఆర్ కుడికాలువ ఆయకట్టు రైతుల పంటలకు నీరివ్వాలని జిల్లా పండ్లతోటల రైతు సంఘం నాయకులు కోరారు. శనివారం హెచ్ఎల్‌సీ ఎస్ఈ సురేంద్రరెడ్డిని కలిసిన రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ మార్చి నెలాఖరు వరకూ పీఏబీఆర్ కుడికాలువకు నీరివ్వాలని కోరారు. సాగు చేసిన పంటలు ఎండిపోకుండా కాపాడాలన్నారు. ఎస్ఈ స్పందిస్తూ మార్చి నెలాఖరు వరకూ నీరివ్వడం కుదరదని ఫిబ్రవరి వరకూ ఇస్తామన్నారు. ఆ సంఘం నాయకులు కొండమనాయుడు, ముళ్లగూరు అనంతరాముడు, నారప్పరెడ్డి, ఆనంద్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు టీడీపీలోకి వైసీపీ నేత ధనుంజయయాదవ్

అనంతపురం అర్బన్, జనవరి 6: వైసీపీ యువజన రాష్ట్ర విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయయాదవ్ ఆదివారం టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీకి చెందిన ధనుంజయయాదవ్ ఆప్రాంతంలో మంచి పట్టుకలిగిన నేతగా ఎదిగారు. ఇటీవల వైఎస్సార్ పార్టీకి రాజీనామ లేఖను ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు పంపారు. ఈ నేపథ్యంలో మంత్రి పరిటాల సునీత సమక్షంలో ఆదివారం టీడీపీలో చేరనున్నారు.

లేపాక్షి హస్తకళ వస్త్ర ప్రదర్శనను ఆదరించండి

- జేసీ రమామణి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జేసీ రమామణి

అనంతపురం వైద్యం, జనవరి 6 : నగరలోని లలిత కళాపరిషత్ నందు ఏర్పాటు చేసిన లేపాక్షి హస్తకళా ప్రదర్శనను ప్రజలు ఆదరించాలని శనివారం జేసీ రమామణి పేర్కొన్నారు. లలిత కళాపరిషత్ నందు ఏర్పాటు చేసిన లేపాక్షి హస్తకళా ప్రదర్శనను ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ లేపాక్షి హస్తకళ వస్త్ర ప్రదర్శన, కళాత్మక వస్త్ర ప్రదర్శనను నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ హస్తకళలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింభించేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నాబార్డ్ ఏజీఎం రవీంద్రప్రసాద్, లేపాక్షి ఎంపోరియం మేనేజర్ సుధీంద్రకుమార్, ఎంపోరియం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నేడు తోలు బొమ్మలాట ప్రదర్శన

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి6 : స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ఆవరణంలో శ్రీకృష్ణదేవరాయ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆదివారం సాయంత్రం 6 గంటలకు తోలుబొమ్మలాట ప్రదర్శన, కూచిపూడి ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నరసింహులు యాదవ్ తెలిపారు. నగర ప్రజలు, కళాకారులు హాజరై ప్రదర్శన తిలకించి విజయవంతం చేయాలని కోరారు.

డీఎస్‌టీ ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌కు ఎస్కేయూ విద్యార్థి



విద్యార్థినికి పత్రం అందిస్తున్న ఆచార్యులు

ఎస్కేయూ, జనవరి6 : ఎస్కేయూ భౌతిక శాస్త్ర పరిశోధక విద్యార్థి సుప్రియకు డీఎస్‌టీ ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌కు ఎంపికైంది. భౌతికశాస్త్ర విభాగంలో ఆచార్య రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సుప్రియ పరిశోధనలు చేస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(డీఎస్‌టీ)ఢిల్లీ ప్రతిభ గల విద్యార్థులకు ఇన్‌స్పైర్ ఫెలోషిప్ అందిస్తుంది. ఈ ఫెలోషిప్ భారతదేశ విశ్వవిద్యాలయాల్లో కొన్నింటికి మాత్రమే లభిస్తుంది. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ రాజగోపాల్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు భౌతికశాస్త్ర విభాగాధిపతి డా.లక్ష్మయ్య సుప్రియను అభినందించారు.

ధర్మవరం

ఉపకార వేతన నిధులను వెంటనే విడుదల చేయాలని వినతి

ధర్మవరంఅర్బన్, జనవరి 6: ప్రభుత్వం అందించే ఉపకారవేతనం, బోధణ రుసుంపై విద్యార్థులు ఆధారపడి జీవిస్తున్నారని, వాటిని వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్డీఓ కార్యాలయ ఏఓసరస్వతిని కలిసి ఉపకారవేతనం, బోధనరుసుంను విడుదలపై వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జాకీర్‌హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు పోతలయ్య, నాయకులు పాల్గొన్నారు.

మీరడిగినవన్నీ చేస్తున్నాం...మమ్మల్ని గుర్తుంచుకోండి..

» జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

తాడిమర్రి, జనవరి 6: మీ గ్రామాల్లో గతంలో ఎవరూ చేయనివిధంగా అభివృద్ధి చేస్తున్నాం, ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో, గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో నీటి కోసం, రోడ్డు కోసం మీరు అర్జీలిచ్చారు. వాటిని ఇప్పుడు పరిష్కరిస్తున్నాం, మీరు మమ్మల్ని గుర్తుంచుకోవాలని ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మండలంలోని చిల్లవారిపల్లి గ్రామస్థులను కోరా రు. శనివారం చిల్లవారిపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరులో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చిల్లవారిపల్లి-నడింపల్లి వరకు రూ.1.50 కోటితో బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. ఆ తరువాత గ్రా మంలో పర్యటించి ఇటీవల ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకులను ప్రారంభించారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమని, మీరు ఎవరికీ భయపడాల్సినవసరం లేదని ప్రజలకు భరోసా ఇచ్చారు. మీ గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన గాలిమరల ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారమే కాకుండా తమ సొంతడబ్బును కూడా రైతులకు అందించడం జరిగిందన్నారు. పేద రైతుల కష్టాలు తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని పకడ్బందీగా చేపడుతోందని తెలిపారు. ఆ తరువాత చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేసి ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాల్లో గర్భిణులకు చీరసారె అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీఓ దివాకర్, వైస్‌ఎంపీపీ రాజశేఖర్, కన్వీనర్ సాయి, స్థానిక నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కాటమయ్య, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లప్పగారి కేశవరెడ్డి, రామానాయుడు, పాపానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంరూరల్, జనవరి 6: ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని నియోజకవర్గ జన్మభూమి మా ఊరు కార్యక్రమ పరిశీలకుడు ఐపీఎస్ పీటీసీ ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలపరిధిలోని పోతులనాగేపల్లి, సీసీ కొత్తకోట గ్రామాల్లో జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీటీసీ మేకలరామాంజనేయులు, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి సంక్షేమఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అం దించడం కోసం ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీలు ఆయా గ్రామా ల్లో రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను, సం ఘాల్లో ఉన్న మహిళలకు వారి పిల్లల చదువునిమిత్తం చంద్రన్న స్కాలర్‌షిప్ బాండ్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేకాధికారి విశ్వనాథ్, ఎంపీడీఓ వెంకటరాము, ఇరిగేషన్ జేఈ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో, హౌసింగ్ ఏఈలు, హనుమప్ప, ఏఓ యల్లప్ప, ఎంఈఓ నూర్‌అహ్మద్, వెలుగు ఏపీ ఎం శ్రీరాములు, పంచాయతీ రాజ్ జేఈ, ఏఈ భాస్కర్‌రెడ్డి, శివరామకృష్ణశర్మ, ఉపాధిహామీ ఏపీఓ శ్రీదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ , ప్రాథమిక ఆరోగ్య వైద్యుడు చెన్నారెడ్డి, వెటర్నిటీ డాక్టర్, గ్రామ వీఆర్ఓ జన్మభూమికమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరంఅర్బన్: పేదలకు పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గోనుగుంట్లసూర్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలో 21, 22, 23, 24 వార్డులలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ...సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారన్నారు. నియోజకవర్గానికి రాష్ట్రంలోని ఎక్కడాలేని విధంగా 25వేల గృహాలు మంజూరుకావడం హర్షదాయకమన్నారు. రైతు, చేనేత, డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో పట్టణవాసులకు హౌసింగ్ కింద రూ.75వేలు ఇచ్చి కేవలం రూ.5వేలు రాయితీ కల్పించడంతోపాటు డ్యాక్యుమెంట్లు తీసుకునేవారన్నారు. ప్రస్తుతంహౌసింగ్‌కింద రూ.2.50లక్షలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఉగాదిలోగా దరఖాస్తు చేసుకున్న ప్రతి పింఛన్‌దారునికి పింఛన్ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమృత్‌కింద రూ.18కోట్లు వచ్చాయని, వీటితో తాగునీటిసమస్య పరిష్కారమవుతుందన్నారు. బాల్యవివాహాలు చేయవద్దని ఆయన సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఉడుములరాము, డిష్‌రాజు, మున్సిపల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్‌లు బీరే గోపాలక్రిష్ణ, కమతంకాటమయ్య, వైస్‌చైర్మన్ లడ్డుబాబు, పట్టణ అధ్యక్షుడు చిప్పలమల్లికార్జున, సాగునీటిసంఘం అధ్యక్షుడు శ్యామరావు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ యుగంధర్, మున్సిపల్ కమిషనర్ గుర్రంరవి, ఈఈ నాగమోహన్, సీడీపీఓ పద్మావతి, నాయకులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండలంలోని సీసీ.రేవు ఉప్పలపాడు గ్రామాలలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాసంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. రైతురథం పథకం కింద మంజూరైన సబ్సిడీ ట్రాక్టర్లను గాండ్లవారిపల్లి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకటరమణ, తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్డీ బోయేజ్‌బాబు, ఏఓ మల్లేశ్‌కుమార్, ఏఈఓ సుధాకర్‌నాయక్, పశువైద్యాధికారి రాజశేఖర్, మండల కన్వీనర్ దేవేంద్రరెడ్డి, జాక్టో పోతలయ్య, వైవీఆర్ ప్రాజెక్టు చైర్మన్ నారాయణస్వామి, ల్యాబ్ నారాయణస్వామి, సీసీ.రేవు రాముడు, వైస్‌ఎంపీపీ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని సంగాల గ్రామంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సం క్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పిం ఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎంపీడీఓ ప్రభాకర్‌గౌడ్, సర్పంచ్ కమలమ్మ, టీడీపీ నాయకులు వీరనారప్ప, సుబ్బరాయుడు, చింతలరాయుడు, హరి, వెంకటరాముడు, కొత్తకట్ట రమణ పాల్గొన్నారు.


చంద్రన్న స్కాలర్‌షిప్ బాండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల


ముదిగుబ్బలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఎమ్మెల్యే సమాచారం

-ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదివారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.

-ఉదయం ధర్మవరంలో జరిగే 5కే రన్‌లో పాల్గొంటారు. అనంతరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జరిగే ము గ్గల పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారు. సీఎం పర్యటన సందర్భంగా బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో పార్టీ శ్రేణులతో సమీక్షిస్తారు.

సినిమా గైడ్



- **సిద్ధార్థ:** 2 కంట్రీస్
- **లక్ష్మీనారాయణ:** ఆక్సిజన్
- **లక్ష్మీచక్రవర్తి:** ఉన్నది ఒక్కటే జిందగీ
- **విజయలక్ష్మి:** జ్యూమంజి వెల్‌కమ్ టూ జంగిల్
- **వరలక్ష్మి:** ఒక్క క్షణం
- **రంగా సినీ సెంట్రల్:** ఎంసీఏ, అడ్వెంచర్, ప్రాజెక్టు, హలో

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/	రూ.ల్లో)	
పచ్చిమిర్చి	20	బంగాళదుంప	15
వంకాయ	15	ముల్లంగి	30
కాకర	30	క్యాబేజి	30
టమోట	05	చౌలేకాయలు	30
క్యారెట్	50	బీరకాయలు	20
బీన్స్	50	బీట్‌రూట్	40
ఎర్రగడ్డలు	40	బెండ	20

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

ఆర్టీసీ సమాచారం

ధర్మవరం-హైదరాబాద్
ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 2.30, 3.30, రాత్రి 8.30, 9.30
ధర్మవరం-చెన్నై
రాత్రి 8 గంటలకు
ధర్మవరం-విజయవాడ
సాయంత్రం 4.30, 7.00 గంటలకు
ధర్మవరం-ఒంగోలు
మధ్యాహ్నం3.30, సాయంత్రం 6.15 గంటలకు
ధర్మవరం-తిరుపతి
ఉదయం 4.30 గంటలకు

రుణమాఫీ కాని రైతులకు మరో అవకాశం

తాడిమర్రి, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో లబ్ధి పొందని రైతులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని వ్యవసాయశాఖ అధికారిణి కాత్యాయని తెలిపారు. ఈనెల 8న ధర్మవరం మార్కెట్‌యార్డ్‌లో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో కౌంటర్ ఏర్పాటవుతుందన్నారు. రుణమాఫీ కాని రైతులు వారి కుటుంబసభ్యులందరి ఆధార్‌కార్డుతో పాటు పట్టాదారు పాసుపుస్తకం, రేషన్, ఓటరుకార్డులు రుణం పొందిన బ్యాంకు నుంచి లేఖలను అందజేయాలన్నారు. ఉదయం 9 గంటలకే కౌంటర్ ప్రారంభమవుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం పర్యటనపై నేడు ఎమ్మెల్యే సమీక్ష

ముదిగుబ్బ,జనవరి6:ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదివారం సమీక్షాసమావేశం నిర్వహించనున్నారు. బత్తలపల్లిలోని టీడీపీ కార్యాలయంలో సమీక్ష జరుగుతుందని మండల కన్వీనర్ వీరనారప్ప, ప్రధానకార్యదర్శి సుబ్బరాయుడులు తెలిపారు. అలాగే ముదిగుబ్బలోని వాసవీ కల్యాణమంటపంలో సమీక్ష ఉంటుందని మండల కన్వీనర్లు నారాయణస్వామి, దేవేంద్రరెడ్డి, జయకృష్ణలు శనివారం తెలిపారు. ఈ సమీక్షలకు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కమిటీల సభ్యులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు.

కాంగ్రెస్ ఉనికి కోసమే పోలవరం పాదయాత్ర: బీజేపీ

ముదిగుబ్బ, జనవరి 6 : కాంగ్రెస్‌పార్టీ ఏపీలో తన ఉనికిని కాపాడుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తోందని, అందులో భాగంగానే పోలవరం మహాపాదయాత్రను చేపడుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాలపాటి రామకృష్ణ విమర్శించారు. శనివారం ముదిగుబ్బలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్, వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న వంతెన సైడ్‌వాల్స్

ధర్మవరంరూరల్, జనవరి 6: మండలపరిధిలోని ధర్మపురి గ్రామానికి అంచున ఉన్న వంతెన సైడ్‌వాల్స్ దెబ్బతినడంతో ప్రమాదకరంగా మారింది. ఎన్నో ఏళ్లనాటి బ్రిడ్జి కావడంతో సైడ్‌వాల్స్ పూర్తిగా పెచ్చులు ఉడిపోవడంతో అవి శిథిలావస్థితికి చేరుకున్నా యి. ధర్మపురి, రావులచెరువు, వెంకటతిమ్మాపురం, పలుగ్రామాలకు రాకపోకలు సా గిస్తుంటారు. సంబంధిత అధికారులు సైడ్‌వాల్స్‌ను బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



గ్రామీణ మౌలిక సదుపాయాలపై
అవగాహన

ముదిగుబ్బ(బత్తలపల్లి), జనవరి 6: మండల పరిధిలోని మాళ్యవంతం గ్రామంలో శనివారం శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ రాజనీతిశాస్త్రం, ప్రభుత్వ పాలనాశాస్త్రం విభాగానికి చెందిన ఆచార్యులు గ్రామీణ మౌలికసదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సర్వే చేసి ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఆచార్యులు చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ముగ్గురు జూదరుల అరెస్టు



జూదరులను చూపుతున్న ఎస్‌ఐ

తాడిమర్రి, జనవరి 6: మండలంలోని నార్శింపల్లి గ్రామం వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి రూ.2,700 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ వేణుగోపాల్ తెలిపారు. తనిఖీల్లో భాగంగా నార్శింపల్లివైపు వెళ్తుండగా అందిన సమాచారం మేరకు దాడులు చేసి జూదరులను అరెస్టు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

అన్నిచెరువులకూ నీరందిస్తాం

» నీటిపారుదలశాఖ ఈఈ



పీఏబీఆర్ నీటిని పరిశీలిస్తున్న ఈఈ

తాడిమర్రి, జనవరి 6: పీఏబీఆర్ కుడికాలువ కింద ఉన్న చెరువులకు ఈ ఏడాది తప్పకుండా 50 శాతం నీరందిస్తామని నీటిపారుదలశాఖ ఈఈ శుభకుమార్ అన్నారు. పీఏబీఆర్ కుడి కాలువ టెయిలెండ్ వద్ద నుంచి అగ్రహారం చెరువుకు వెళ్తున్న నీటిని ఆయన పరిశీలించారు. ఈ రోజు చెరువుకు నీరు చేరిందని, అన్ని చెరువులకు 50 శాతం నీరందిస్తామన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ డ్యాంలో 4 టీఎంసీలు నిల్వ ఉంది, జీడిపల్లి, హంద్రీనీవా నుంచి నీరు ఇంకా వస్తోంది, మార్చి ఆఖరి వరకు కూడా చెరువులకు నీరందించడానికి సన్నాహాలు చేస్తున్నాం, రైతులు కుడికాలువ ద్వారా వస్తున్న నీటిని మళ్లించకుండా సహకరించాలని కోరారు. ఎక్కడైనా కాలువను తెంచుకోవడం, అక్రమంగా నీటిని వాడుకోవడం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదలశాఖ అధికారులు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు మేడిమాకులపల్లి ఆదినారాయణ, ఎర్రగంగుల రామానాయుడు, ఎస్‌ఐ వేణుగోపాల్ పాల్గొన్నారు.

నేడు ధర్మవరంలో ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీలు

» ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరం, జనవరి 6: రాష్ట్ర వ్యాప్తంగా టెస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సమర్పణలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలను ఆదివారం ధర్మవరం పట్టణంలో నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోనుగుంట్ల సూర్యనారాయణ సహకారంతో ఈ ముత్యాలముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సలేషన్ బహుమతి కూడా ఇవ్వనున్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు బహుమతులకు సంబంధించి గృహోపకరణాలు ఎమ్మెల్యే గోనుగుంట్ల అందజేయనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ ముగ్గుల పోటీల కోసం పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో ఏర్పాట్లను పూర్తి చేశారు.

తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పడానికి ఏబీఎన్-ఆంధ్రజ్యోతి దినపత్రిక ఇటుంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈసందర్భంగా పాఠశాల మైదానంలో కౌన్సిలర్లు ఉడుముల రాము, అన్నం శ్రీనివాసులు, అంబటి బద్రి, ఉడుముల కిరణ్ తదితరులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు చేశారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే గోనుగుంట్ల స్వయంగా మైదానాన్ని పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. పోటీల్లో పాల్గొనే మహిళలతో పాటు తిలకించడానికి వచ్చే అందరికీ ఎమ్మెల్యే భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ కాటమయ్య, టీడీపీ పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

ధర్మవరంఅర్బన్, జనవరి 6: పట్టణంలోని సిద్దయ్యగుట్ట, మారుతీనగర్, ఇందిరమ్మ కాలనీలలో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి అమృత పథకం కింద మంజూరైన రూ.18 కోట్లు నిధులు మంజురైందని, ఇందులో భాగంగా ఇందిరమ్మకాలనీలోని నిర్మించబోయే ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేను 29వ వార్డు కౌన్సిలర్ బోయలపల్లి సుజాత, టీడీపీ నాయకులు వీరన్న, ఆకులేటి నరసింహులు, ఆకులేటి ముత్యాలమ్మ, మహేశ్, కాశీంశెట్టిగిరి, పావురేవుల శీన, సాకే రామచంద్ర, పఠాన్‌బాబూఖాన్, రాంనాథ్, బొట్టుకిష్ట గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం పూర్తి అయితే నాలుగు కాలనీ వాసులకు తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్‌చైర్మన్ కమతంకాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పలమల్లికార్జున, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు పరిశేసుధాకర్, నాయకులు గవ్వలనారాయణస్వామి, ముల్లాషెక్షావలి, బోడగల గిరిధర్, తిప్పానాయుడు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఏ నిమిషానికి ఏమి జరుగునో..?

ధర్మవరంరూరల్, జనవరి 6: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ముప్పు పొంచి ఉంది. ధర్మవరం మండలంలోని తోటల్లో, రహదారులకు, గ్రామాల్లో ట్రాన్స్‌పార్మర్లకు రక్షణ గోడలు లేకపోవడంతో ఏరోజు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ప్రజలు, రైతులు భయాందోళన చెందుతున్నారు. గ్రామాల్లో చాలా చోట్ల ప్రాంతాల్లో ట్రాన్స్‌పార్మర్లు కింద ఉండటంతో ప్రమాదానికి నిలయంగా మారాయి. అంతేకాకుండా ట్రాన్స్‌పార్మర్ల దిమ్మెలు తగ్గులో ఉండటంతో మరింత ప్రమాదం పొంచి ఉంది. పొరపాటున వాహనాలు అదుపుతప్పి ఢీకొంటే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ట్రాన్స్‌పార్మర్ల వద్ద రక్షణగోడలు లేకపోవడంతో ఇప్పటికే పాడిపశువులు ట్రాన్స్‌పార్మర్లకు తగిలి మృత్యువాత పడే అవకాశం ఉంది. ధర్మవరం నుంచి అనంతపురం వెళ్లే రహదారిలో గొల్లపల్లి క్రాస్ వద్ద ట్రాన్స్‌పార్మర్ రోడ్డుకు అంచునా ఉండటంతో రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్ దర్శినమిస్తోంది. అయితే ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతోందని వాహనదారులు భయం భయంగా ప్రయాణిస్తున్నారు. ధర్మపురి వద్ద కరెంట్ స్తంభం ప్రమాదకరంగా వాలి ఉంది.



గొల్లపల్లి వద్ద రోడ్డులో కంచెలేని ట్రాన్స్‌పార్మర్



పంటపొలాల్లో ..



చేతికందే ఎత్తులో ట్రాన్స్‌పార్మర్



ధర్మపురి రోడ్డులో కూలేందుకు సిద్ధంగా కరెంటు స్తంభం

సంక్షిప్తం

నేడు శాఖహార ర్యాలీ

ధర్మవరంరూరల్, జనవరి 6 : ధర్మవరం దివ్యధర్మ పిరమిడ్ ధ్యానకేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9గంటలకు శాఖహార, దివ్యజ్ఞాన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ధర్మవరం పిరమిడ్ ధ్యానకేంద్రం నిర్వహకులు వెంకటస్వామి, ఓబయ్య, సత్రసాల ప్రసన్నకుమార్ సంయుక్తంగా తెలిపారు. ఈ ర్యాలీ పీఆర్‌టీ సర్కిల్ నుంచి కళాజ్యోతి, కాలేజ్‌సర్కిల్, గాంధీసర్కిల్ మీదుగా బిఎస్ఆర్ స్కూల్ వరకు సాగుతుందని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆరోగ్యానికి శాఖహారమే మేలన్న ఉద్దేశ్యంతో ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు తెలపడమే ప్రధానోద్దేశ్యమన్నారు.

రేపు రుణమాఫీ ప్రత్యేక పరిష్కార వేదిక

ధర్మవరంరూరల్, జనవరి 6: నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలోని రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ కాని వారు రుణమాఫీ సమస్యలపై ఈ నెల 8న ప్రత్యేక రుణమాఫీ పరిష్కార వేదిక ఏర్పాటు చేయనున్నట్లు వ్యవసాయ ఏడిఏ విశ్వనాథ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ సమస్యలను, ఇప్పటివరకు రుణమాఫీ వర్తించిన రైతులకు, రుణమాఫీ తక్కువ వచ్చిన వారు ధర్మవరం మార్కెట్‌యార్డులో పరిష్కారవేదికలో తమ సమస్యలను పరిష్కారించుకోవాలన్నారు. అయితే ఇటీవల రుణమాఫీ సమస్యలపై అనంతపురం వెళ్లినవారు, మూడవవిడత రుణమాఫీ పడని రైతులు రావాల్సిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్రీడలతోనే భవిష్యత్తుకు పునాది

ధర్మవరంఅర్బన్, జనవరి 6: క్రీడలతోనే భవిష్యత్తుకు పూనాదిలాంటిదని ఎంఈఓ నూర్‌అహమ్మద్, ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో శ నివారం జన్మభూమి-మా ఊరు మండల స్థా యి కబడ్డీ పోటీలను నిర్వహించారు. గ్రామస్థాయిలో విజేతలుగా నిలిచిన ధర్మవరం జిల్లా ఉన్నతపాఠశాలతో పాటు గొట్లూరు, దర్శినమల, బీఎస్‌ఆర్ బాలుర, సుందరయ్యనగర్ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలను ఎం ఈఓ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...క్రీడలవల్ల మానసిక ఉల్లాసంతోపాటు శారీరకంగా, మానసికంగా ఉత్తేజాన్ని కల్గిస్తాయన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా గొట్లూరు జ ట్టు విన్నర్స్‌గా, ధర్మవరం బాలుర ఉన్నతపాఠశాల జట్టు రన్నర్స్‌గా నిలిచాయని పీడీ నాగరాజు పేర్కొన్నారు. వీరికి ఈనెల 11వతేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. నేడు వాలీబాల్ పోటీలు నిర్వహించ డం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హె చ్‌ఎం పార్వతమ్మ, పీడీ రఘునాథ్, పీఈటీ లు చిత్తప్ప, నాగదీప, జనార్థన్‌రెడ్డి పాల్గొన్నారు.

హిందూపురం

రోడ్డు నిర్మించాలంటూ నిరసన

పరిగి, జనవరి 6 : హొస్కూరుపల్లి నుంచి పావగడ వైపు వెళ్లే ప్రధాన రహదారిని నిర్మించాలంటూ... గ్రామస్థులంతా శనివారం ఉదయం 7గంటల నుంచి 10 వరకు రహదారికి ముళ్లకంపలు అడ్డంగా వేసి నిరసన తెలిపారు. జన్మభూమి కార్యక్రమం జరుగుతుండటంతో నిరసనకు దిగారు. అధికారులు వెళ్లి గ్రామస్థులతో మాట్లాడారు. రహదారి ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్‌కు సంబంధించిది కాకపోవడంతో నిర్మాణ పనులు చేపట్టలేకపోతున్నారని, ఉన్నతా ధికారులతో చర్చించి రోడ్డును ఆర్‌అండ్‌బీ కింద చేర్చేందుకు ప్రతిపాదిస్తామని ప్రత్యేకాధికారి నాగరంగయ్య హామీ ఇచ్చారు. దీంతో నిరసన విరమించి ముళ్లకంపలు తొలగించారు.

పట్టగూళ్ల ధరలు

కనిష్ఠం (సీబీ) రూ. 302.00, (బైవోల్టీన్) 311. 00, గరిష్ఠం(సీబీ) 485. 00, (బైవోల్టీన్) 650.00, సగటు (సీబీ) 447.00, (బైవోల్టీన్)548.00

సినిమా గైడ్

శ్రీనివాస - జవాన్, **విష్ణు** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **గురునాథ్**- హలో, **అమృత్** - టైగర్ జిందా హై, **లక్ష్మి** - సప్తగిరి ఎల్ఎల్‌బీ, **బాలాజీ** - రాజా ది గ్రేట్

మార్కెట్‌లో కూరగాయల ధరలు


ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	5	అనపకాయ	40
ఉల్లి	50	సీమవంకాయ	30
మిరప	40	నెమలికోసు	40
బీరకాయ	40	తొండకాయ	60
ఉర్లగడ్డ	30	బీట్‌రూట్	40
వంకాయ	20	క్యాబేజీ	20
బెండకాయ	40	తెల్లగడ్డలు	60
క్యారెట్	80	కాకరకాయ	30
బీన్స్	80	సొరకాయ	30
కోసు	40	గోరి చిక్కుడు	40
మునగ	160	చిక్కుడు	60
ముల్లంగి	40	క్యాప్సికమ్	40
బఠాణి	80		

పురాన్ని జిల్లా కేంద్రం చేయాలంటూ ర్యాలీ


పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జనవరి 6 : హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలంటూ విద్యార్థి, యువజేఏసీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యువజేఏసీ నాయకులు ఇందాద్, శివశంకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా హిందూపురం చేయడానికి అన్ని మౌలిక వసతులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోనే వాణిజ్య కేంద్రంగా పురం పేరుగాంచిందన్నారు. వెంటనే హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లా చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయానికి కావాల్సిన భూమికూడా ప్రభుత్వందే ఉందన్నారు. సమైక్యాంధ్ర ఉద్యమం కూడా హిందూపురంలో భారీ ఎత్తున చేపట్టామని, అందుకు రెండింతల రీతిలో జిల్లా కేంద్రం చేసేవరకు పోరాడతామన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. విద్యార్థి యువజేఏసీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కదిరీష్, రామకృష్ణారెడ్డి, లోకేష్, నాగభూషణం, సంపత్, రవి, బెన్నీ, యుజేఏసీ ఉపాధ్యక్షుడు బండ్లపల్లిజబి, వెంకటేష్, చిరంజీవి, యూసుఫ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో దుర్గాదేవి

లేపాక్షి, జనవరి 6 : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గా వీరభద్రస్వామి ఆలయంలో శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారిని, వీరభద్రస్వామిని జలంతో శుద్ధిచేసి వివిధ పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాలీబాల్ కోర్టు పనులు ప్రారంభం


వాలీబాల్ కోర్ట్ నిర్మిస్తున్న ఉపాధి కూలీలు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పరిగి, జనవరి 6: ఉపాధిహామీ పథకం కింద 2016-17కుగాను పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ కోర్ట్ నిర్మించేందుకు శనివారం పనులు ప్రారంభించారు. మండలంలోని సేవామందిరం జడ్పీ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కోర్ట్ నిర్మించేందుకు ఎన్ఆర్ఈజీఎస్ కింద విడుదలైన రూ.1.10లక్షలు మంజూరైంది. ఆరు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంతో ఆంధ్రజ్యోతిలో ఈనెల 4న 'నిధులున్నా పనులు సున్నా' అనే శీర్షికపై ప్రచురితమైన కథనానికి ఎన్ఆర్ఈఈ జీఎస్ అధికారులు స్పందించారు. దీంతో శనివారం నుంచి కోర్ట్ నిర్మాణపనులు ప్రారంభించారు.

నేడు పురంలో ముత్యాల ముగ్గుల పోటీలకు ఏర్పాట్లు

హిందూపురం టౌన్, జనవరి 6 : రాష్ట్రవ్యాప్తంగా టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ప్యావర్ పార్టనర్, డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్, అమృతబింధు సమర్పణలో ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం హిందూపురం పట్టణంలో జరిగే పోటీలలో విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ రావిళ్ల లక్ష్మీ నాగరాజు బహుమతులు ఇవ్వనున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతిగా రూ.3వేలు, మూడో బహుమతి రూ.2వేలు స్పాన్సర్ అందజేయనున్నారు. ఉదయం 9గంటలకు ఎంజీఎం క్రీడా మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు.

తెలుగువారి సాంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించడానికి నిర్వహిస్తున్న ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలంటూ మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మీ నాగరాజు పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన డీఎం


పనులు పరిశీలిస్తున్న అధికారులు

లేపాక్షి, జనవరి 6 : మండలకంపేంద్రలో ఫిబ్రవరి 24, 25న నిర్వహించే లేపాక్షి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ ఆర్టీసీవారు రూ.20లక్షలతో బస్టాండు వద్ద సీసీరోడ్డను మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. శనివారం ఏపీఎస్ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ గోపీనాథ్, ఇంజనీర్ రాంబాబు, పనులు పరిశీలించారు. ఉత్సవాలకు విచ్చేసే ప్రజల సౌకర్యార్థం సీసీరోడ్డు, మరుగుదొడ్లు, వాటికి అవసరమైన సంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

హిందూపురం టౌన్, జనవరి 6 : మిద్దెపై నుంచి జారిపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందినట్లు వన్‌టౌన్ సీఐ చిన్నగో విందు తెలిపారు. ముద్దిరెడ్డిపల్లిలోని వెంకటేశ్వరనగర్‌లో నివాసమున్న తలారి రామాంజనేయులు (45)అనే వ్యక్తి గురువారం రాత్రి మిద్దెపై నుంచి జారిపడ్డాడు. అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుండగా శుక్రవారం సాయంత్రం మృతిచెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి భార్య గంగరత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

జాతీయ రహదారి సర్వేను అడ్డుకున్న రైతులు

చిలమత్తూరు, జనవరి 6 : కొడికొండ చెక్ పోస్టు నుంచి అగళి వరకు జాతీయ రహదారి ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు చేపట్టిన సర్వే పనులను మండలంలోని దేమకేతేపల్లివద్ద శనివారం రైతులు అడ్డుకున్నారు. ఏపీ రైతు సంఘం నాయకులు వినోద్, ప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, వెంకటేష్ ఆధ్వర్యంలో అడ్డు తగిలారు. తమ భూములను రహదారికి అప్పగించేది లేదంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా అధికారులు ఇష్టారాజ్యంగా భూసేకరణకు ఉపక్రమించడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి ఏర్పాటు కు సాగుభూములను రైతుల నుంచి బలవంతంగా లాక్కోవడం తగదన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ జోక్యం చేసుకుని బైపాస్‌రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలను అధికారులు ఉపసంహరించుకునేలా కృషి చేయాలన్నారు. ఈ తరుణంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు నచ్చజెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్, జనవరి 6 : పట్టణంలోని పాండురంగనగర్, డీఎల్‌రోడ్డు, రైల్వేరోడ్డు, అంబేద్కర్‌నగర్, రహమత్‌పురం, కోట ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏడీఈ చంద్రశేఖర్, ఏఈఈలు మహబూబ్‌బాషా, రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

హిందూపురం అర్బన్, జనవరి 6: పట్టణ పరిధిలోని సత్యసాయి నగర్ అంగన్‌వాడీ కేంద్రానికి పట్టణానికి చెందిన కట్టెల వ్యాపారి రాజు 20 కుర్చీలను వితరణగా అందించారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. చైర్‌పర్సన్ లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దాత రాజు, నంబూరి సతీష్ 20 కుర్చీలను వితరణగా అందించారు. చైర్‌పర్సన్ వారిని అభినందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీవల్లి, సల్మా తదితరులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దోమతెరల పంపిణీ

పరిగి, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు శనివారం పరిగి లోని ఎస్సీ హాస్టల్‌లోని 84 మంది విద్యార్థులకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హిందూపురం మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివన్న, డాక్టర్లు ఆదిశేష, శ్రీకాంతి, రమణ, పీహెచ్ఎన్ గిరిజమ్మ, సూపర్‌వైజర్ వాసుదేవమధ్యస్థ, కిష్టప్ప, సుబ్బమ్మ, హాస్టల్‌వార్డన్ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అందరూ సహకరిస్తే కాయకల్ప అవార్డు మనకే

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్


ఆసుపత్రిలో కాయకల్ప పరిశీలనకు వచ్చిన వైద్య బృందం

హిందూపురం అర్బన్, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం అందించే కాయకల్ప అవార్డు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికే దక్కాలంటే అందరి సహకారం కావాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కేశవులు పేర్కొన్నారు. ఈ అవార్డు కింద గతయేడాది పురం ప్రభుత్వ ఆసుపత్రికి ద్వితీయ స్థానం దక్కింది. అయితే ఈ యేడాది మొదటి స్థానం రావాలంటే అందరి సహకారం కావాలన్నారు. ఈ విషయంపై కర్నూలు జిల్లా నంద్యాల నుంచి వైద్యురాలు లలిత, క్వాలిటీ మేనేజర్ రూప్‌కుమార్ శనివారం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రిలో శానిటేషన్, వైద్యసేవలు తదితర విషయాలు పరిశీలించారు. వీటిపై ప్రభుత్వానికి నివేదికలు పంపుతామన్నారు. అయితే మరో మారు కేంద్ర బృందం వచ్చి పరిశీలన చేసి ఇచ్చే నివేదికలే కీలకమన్నారు. సంక్రాంతి తరువాత కేంద్రబృందం వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్ఎంఓ రుక్మిణమ్మ, వైద్యులు వెంకటరమణనాయక్, శివ ప్రసాద్, ఎక్స్‌రే విభాగం జమ్మన్న, నర్సులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీపీ వీరయ్య

చిలమత్తూరు, జనవరి 6 : మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేయాలని ఎమ్మెల్యే పీపీ వీరయ్య అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులతో సమావేశమై మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. గతంలో మంజూరైన పనులు పూర్తిచేయకపోతే తాజాగా నియోజకవర్గానికి మంజూరైన రూ.4కోట్ల ఎస్‌జీఎఫ్ నిధులు వినియోగించడానికి వీలుకాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌజియా, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచులు శ్రీకర్, బాలాజీ, డీఆర్‌డీఈ ప్రభాకర్ చౌదరి, జేఈ శివప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏటీఎంల ద్వారా రూ.2కే మినరల్ వాటర్

వాటర్ ఏటీఎంల ద్వారా మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.2కే 20లీటర్ల మినరల్ వాటర్ పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే పీపీ వీరయ్య పేర్కొన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఎన్టీఆర్ సుజల పథకం కింద రాష్ట్రంలోని 103మండలాల్లో వాటర్ ఏటీఎంలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. హిందూపురం నియోజకవర్గంలో చిలమత్తూరు మండలం ఇందుకోసం ఎంపికైందన్నారు. త్వరలో ఇందుకు అవసరమైన పనులు ప్రారంభిస్తామన్నారు.